నల్లగొండ వార్త
నల్లగొండ, సూర్యాపేట, యాదాద్రి భువనగిరి
శుక్రవారం 26, డిసెంబర్ 2025 | 16 పేజీలు




## గ్రామీణ స్థాయిలో ప్రథమ చికిత్స అందించడంలో ఆర్ఎంపీల పాత్ర కీలకం

**రాష్ట్ర, రోడ్లు భవనాలు, సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి**

నల్గొండ రూరల్ డిసెంబర్ 25, ప్రభాతవార్త
నల్గొండ జిల్లా కేంద్రంలోనిబైపాస్ రోడ్డులో

2వ పేజీలో..







## క్రీస్తు బోధనలు ఆచరణీయం

- ఏసుక్రీస్తును ఆరాధించిన క్రైస్తవులు
- చర్చిలలో ప్రత్యేక ప్రార్థనలు
- క్రిస్మస్ వేడుకల్లో పాల్గొని శుభాకాంక్షలు తెలిపిన మంత్రులు ఉత్తమ్, కోమటిరెడ్డి
- అతి సామాన్యుడిగా భూమిపై అరుదెంచిన ఏసుక్రీస్తు
- దివిని భువిని ఏకం చేసిన క్రీస్తు జననం

**ప్రభాతవార్త, నడిగూడెం, (సూర్యాపేట) :** అతి సామాన్యుడిగా భూమిపై అరుదెంచిన ఏసుక్రీస్తు సర్వ మానవాళికి శుభసందేశం ఇచ్చారు. ఏసు బోధనలు సదా ఆచరణీయం. క్రిస్మస్ అంటే దేవుని నిండు మనసుతో ఆరాధించటం. ప్రజల కోసం పరలోక భాగ్యాన్ని వదులుకొని పవిత్రులుగా పరిశుద్ధులుగా ఎలా జీవించాలో ఆచరణాత్మకంగా చూపించిన ఏసుప్రభువును వేనోళ్ల స్తుతించడమే నిజమైన క్రిస్మస్ గా పేర్కొంటూ క్రైస్తవులు చర్చిలలో క్రిస్మస్ వేడుకలను అత్యంత ఘనంగా భక్తిశ్రద్ధల తో జరుపుకున్నారు. ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. ఉదయాన్నే కొత్త దుస్తులను ధరించి చర్చిలకు వెళ్లి ప్రత్యేక ప్రార్థనలు చేశారు. ఉమ్మ డి నల్లగొండ జిల్లా వ్యాప్తంగా క్రిస్మస్ వేడు కలు అంబరాన్ని అంటాయి. క్రైస్తవులకు ప్రధాన, అతి పెద్ద పండుగ కావడంతో ఆనందోత్సాహాలతో వేడుకలను జరుపుకున్నారు. క్రిస్మస్ శుభాకాంక్షలు తెలుపుకున్నారు. పాస్టర్లు చర్చిలలో ఏసుక్రీస్తు జనన వృత్తాంతాన్ని వివరించారు.

ముందుగా పొలంలో గొర్రెలు కాస్తున్న గొర్రెల కాపరుల వద్దకు ప్రభువు దూత శుభ వర్తమానం వెళ్ళింది. దావీదు పట్టణమందు లోక రక్షకుడు జన్మించాడని ఆయనే ప్రభువైన క్రీస్తు అని ప్రకటించారని పాస్టర్లు తెలిపారు. ఏసు జననం సందర్భంగా ఆకాశంలో ఒక అరుదైన నక్షత్రం వెలసింది. అది చూసిన తూర్పు దేశపు జ్ఞానులు ముగ్గురు తారను వెంబడించి ముందుగా యేరుష లేము చేరుకొని ఏరోదు రాజును కలిసి యూదుల రాజుగా పుట్టినవాడు ఎక్కడ అని అడిగి తెలుసుకుని బెత్లహం చేరుకొని బాల యేసును చూసి ఆనందపడి సాగిలపడి పూజించి తాము తెచ్చిన బంగారము సాంబ్రాణి బోలము ప్రభువునకు కానుకగా సమర్పించినట్లు తెలిపారు.

2 లో..



## ముక్కిపోయి.. పురుగులు పట్టి

2 లో..

- రేషన్ డీలర్లకు తలనొప్పిగా మారిన దొడ్డు బియ్యం నిల్వలు
- రేషన్ షాపుల్లో మూలుగుతున్న లక్షల రూపాయల దొడ్డు బియ్యం
- యాదాద్రి జిల్లాలో 773.536 మెట్రిక్ టన్నుల నిల్వలు

**యాదాద్రి భువనగిరి బ్యూరో ప్రభాతవార్త:**
రాష్ట్ర వ్యాప్తంగా ప్రభుత్వ రేషన్ షాపుల్లో సరఫరా చేసిన దొడ్డు బియ్యం నిల్వలు తీవ్రమైన సమస్యగా మారాయి. సరైన నాణ్యత లేకపోవడం, దీర్ఘకాలం నిల్వ ఉండటం వల్ల బియ్యం ముక్కిపోయి, పురుగులు పట్టి పూర్తిగా పాడవుతున్నాయి. అయినా వాటిని తొలగించకుండా రేషన్ షాపుల్లోనే నిల్వ ఉంచాల్సి రావడంతో రేషన్ డీలర్లు తీవ్ర ఒత్తిడిని ఎదుర్కొంటున్నారు.ప్రతి నెలా సరఫరా అవుతున్న దొడ్డు బియ్యం ప్రజలకు నచ్చకపోవడంతో చాలా మంది లబ్ధిదారులు వాటిని తీసుకోవడం మానేస్తున్నారు. కొందరు తీసుకున్నా ఇంట్లో వండుకోలేక తిరిగి షాపుల వద్దే వదిలిపెడుతున్న పరిస్థితి నెలకొంది. దీంతో రేషన్ షాపుల్లో లక్షల రూపాయల విలువైన బియ్యం



2 లో..

## ఏది రైతు భరోసా

- మొదలైన యాసంగి సీజన్
- పొలంపనుల్లోనిమగ్నమైన కర్షకులు
- అదును దాటుతున్న సీజన్
- గడుస్తున్నా.. రైతుల దరిచేరని భరోసా నిధులు

**యాదాద్రి భువనగిరి బ్యూరో ప్రభాతవార్త:**
యాసంగి సీజన్ ప్రారంభమై వారాలు గడుస్తున్నా రైతు భరోసా నిధులు ఇప్పటికీ రైతుల ఖాతాల్లోకి చేరకపోవడం తీవ్ర ఆందోళనకు దారి తీస్తోంది. వానాకాలం ముగిసిన వెంటనే ఆశతో యాసంగి సాగుకు సిద్ధమైన రైతులు ప్రస్తుతం పొలంపనుల్లో నిమగ్నమై ఉన్నప్పటికీ, ప్రభుత్వ భరోసా మాత్రం అందని ద్రాక్షగానే మారింది. ఇదిలా ఉంటే రైతు నేస్తం కార్యక్రమంలో భాగంగా రాష్ట్ర ముఖ్యమంత్రి జూన్ 16 నుంచి 24 వరకు రైతు భరోసానిధులను జమ చేసే కార్యక్రమాన్ని చేపట్టారు .సాంకేతిక కారణాలను కుంటి

# క్రీస్తు బోధనలు సదా ఆచరణీయం

(మొదటి పేజీ తరువాయి..)

ఈ విధంగా క్రీస్తు జననము దివిని భువిని ఏకం చేసిందని దేవుడితో మరల మానవుడు పోగొట్టుకున్న సమాధానం కల్పించిందని అందుకే క్రిస్మస్ సర్వలోక వేడుకగా మారిపోయిందని పాస్టర్లు ఈ సందర్భంగా వివరించారు. సామాన్యులకు జ్ఞానులకు ఒకే పీట వేసిందని నాటినుండి ప్రపంచ చరిత్ర రెండుగా విభజించి క్రీస్తుపూర్వం క్రీస్తుశకంగా పిలువబడిందని అన్నారు. లోకాన్ని జయించడానికి కావలసిన ప్రేమ కరుణ జాలి దయ శాంతం సహనం తగ్గింపు వినయం ఓర్పు ఎలా కలిగి ఉండాలో తన జీవితం ద్వారా నేర్పించాలని అన్నిటికీ మించి చీకటి బతుకుల్లో గొప్ప వెలుగు నింపేందుకు యేసు ఈ లోకానికి వచ్చాడని అన్నారు. సర్వ మానవాళికి గొప్ప శుభదినమని మానవులతో దేవుడు మమేకమైన రోజు అని చర్చిలలో పాస్టర్లు తమ సందేశాల ద్వారా వివరించారు. సూర్యాపేట, నల్లగొండ, యాదాద్రి భువనగిరి జిల్లాలలోని అన్ని గ్రామాలలో క్రిస్మస్ వేడుకలు అంబరాన్ని అంటాయి. చర్చిలలో ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించి ఏసుప్రభు కృపకు పాత్రులయ్యారు. ఏసుప్రభు ఎందరో వ్యాధిగ్రస్తులను స్వస్థపరిచాడని నీళ్లను ద్రాక్షరసంగా మార్చాడని, ఐదు రొట్టెలు రెండు చేపలతో వేలాదిమందికి విందు సిద్ధం చేశాడని తన ప్రబోధాత్మక మాటలతో ఎందరిందరిలో మానసిక పరివర్తన తెచ్చి సజ్జనులుగా మార్చాడని లోకుల పాపాలను యేసు ప్రక్షాళన చేసిన ఉదంతాలు ఎన్నో ఉన్నాయని ఈ సందర్భంగా గుర్తు చేసుకున్నారు. ప్రతి ఒక్కరి హృదయంలో ఏసుప్రభు స్త్రీ నివాసం ఏర్పరచుకున్నారని అన్నారు. అనంత ప్రేమ అపారదయ కరుణామయుడైన ఏసుక్రీస్తును హృదయపూర్వకంగా ఆరాధించాలని అన్నారు. పాస్టర్ల సందేశాలతో చర్చిలు మారుమోగాయి. ప్రత్యేక ప్రార్థనలతో పాటు ఆలపించిన పాటలు ఆకట్టుకున్నాయి. పేదలకు వస్త్ర దానాలు, నిత్యవసర వస్తువుల దానాలు చేశారు. పలువురు ప్రజా ప్రతినిధులు, నూతనంగా ఎన్నికైన సర్పంచులు, ఉప సర్పంచ్లు, వార్డు సభ్యులు క్రైస్తవులకు క్రిస్మస్ శుభాకాంక్షలు తెలిపారు. రాష్ట్ర నీటిపారుదల, పౌర సరఫరాల శాఖ మంత్రి నలమాద ఉత్తమ్ కుమార్ రెడ్డి రాష్ట్రంలో రెండవ అతిపెద్ద చర్చి అయిన మఠంపల్లి శుభవార్త చర్చిలో నిర్వహించిన క్రిస్మస్ వేడుకల్లో పాల్గొన్నారు. కేక్ కట్ చేశారు. క్రైస్తవులకు క్రిస్మస్ శుభాకాంక్షలు తెలిపారు. క్రీస్తు బోధనలు సదా ఆచరణీయమని సర్వాధికారి అయిన దేవాది దేవుని జననము ఎంతో ఆనందకరమన్నారు. 2000 సంవత్సరాల క్రితం దివి నుంచి భూమిపైకి వచ్చి లోక రక్షకుడిగా పేరుగాంచాడని అన్నారు. ఏసుక్రీస్తును లోకానికి తీసుకువచ్చిన శుభదినమే క్రిస్మస్ అని ఉత్తమ్ అన్నారు. అదేవిధంగా హుజూర్నగర్ పట్టణంలోని పలు చర్చిలలో నిర్వహించిన క్రిస్మస్ వేడుకల్లో మంత్రి ఉత్తంకుమార్ రెడ్డి పాల్గొన్నారు. కేక్ కట్ చేసి క్రైస్తవులకు క్రిస్మస్ శుభాకాంక్షలు తెలిపారు. కోదాడలో సీసీ రెడ్డి కాన్వెంట్ చర్చిలో జరిగిన క్రిస్మస్ వేడుకల్లో కూడా ఆయన పాల్గొని సందేశాన్ని ఇచ్చారు. అదేవిధంగా నల్లగొండ జిల్లా కేంద్రంలోని క్యా ఎస్ ఎస్ తెలుగు బాప్టిస్ట్ చర్చిలో నిర్వహించిన క్రిస్మస్ వేడుకల్లో రాష్ట్ర రోడ్లు భవనాలు, సినిమాటోగ్రఫీ శాఖల మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి పాల్గొన్నారు. కేక్ కట్ చేశారు. క్రైస్తవులకు క్రిస్మస్ శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ క్రిస్మస్ రాష్ట్ర ప్రజలందరికీ సుఖ సంతోషాలు నింపాలని ప్రజలంతా సుభిక్షంగా ఉండాలని ఆకాంక్షించారు. ఏసుక్రీస్తు బోధనలన్నీ మానవ సేవను గుర్తుచేస్తాయని, క్రిస్టియన్ మిషనరీలు హాస్పిటల్స్ సేవా భావంతో పనిచేస్తున్నాయని కోమటిరెడ్డి అన్నారు. దీని ద్వారా సేవలందించే క్రైస్తవులు అందరికంటే ముందుంటారని పేర్కొన్నారు. ఏసుక్రీస్తు బోధనలు క్షమా గుణము, దయ, శత్రువును సైతం క్షమించే లక్షణాలు కలిగి ఉంటాయని ఇవన్నీ ప్రపంచ మానవాళికి ఆచరణీయమని మంత్రి కోమటిరెడ్డి తెలిపారు. రాష్ట్ర ఆర్థిక పరిస్థితి ఇబ్బందిగా ఉన్నప్పటికీ రాష్ట్రం అభివృద్ధి పథంలో ముందుకు సాగాలని ఆకాంక్షించారు. ఉమ్మడి నల్గొండ జిల్లాలోని పలువురు ఎమ్మెల్యేలు క్రిస్మస్ వేడుకల్లో పాల్గొని క్రైస్తవులకు క్రిస్మస్ శుభాకాంక్షలు తెలిపారు. ప్రపంచవ్యాప్తంగా జరుపుకునే పండుగ అని పేర్కొన్నారు. ఉమ్మడి నల్లగొండ జిల్లాలో ని పలు ప్రధాన పట్టణాలలో చర్చిలలో ప్రత్యేక ప్రార్థనలు సందర్భంగా పాస్టర్లు క్రిస్మస్ కు సంబంధించి పలు అంశాలను వివరించారు. ఏసు పుట్టిన సమయంలోనే అప్పటి పరిపాలకుడైనా సీజర్ చక్రవర్తి జనాభా లెక్కలు సేకరించమని ఆజ్ఞాపించాడు. ఈ నేపథ్యంలో ప్రతి ఒక్కరు తమ తమ స్వస్థలాలకు వెళ్లిపోయారు. యోసేపు భార్య మరియను తీసుకొని బెత్లహం వెళ్ళాడు. పట్టణమంతా జనంతో కిక్కిరిసింది. ఒక సత్రంలో యోసేపు స్థలం కోసం ప్రయత్నించగా యజమాని స్థలం లేదన్నాడు. సర్వలోకాన్ని సృష్టించిన దేవునికి కొంత స్థలం కూడా లేకుండా పోయింది. మరియ ప్రసవించింది. యోసేపు బిడ్డను వస్త్రంలో చుట్టి పశువుల శాలలో తొట్టెలో పడుకోపెట్టాడు. బాల యేసు జన్మించినప్పుడు దేవదూతలు స్తోత్రం చేశారు. దేవదూతలు పేర్కొన్నట్లు పుట్టిన బిడ్డకు యేసు అని పేరు పెట్టారు. యేసు జననం భూలోకంలో అందరికీ శుభం చేకూరుస్తుందని బైబిల్లో పేర్కొన్నారు. ఈ అంశాలన్నీ పాస్టర్లు ప్రార్థనల సందర్భంగా క్రిస్మస్ను పురస్కరించుకొని తెలియజేశారు. నేడు బాక్సింగ్ డే జరుపుకొనున్నారు.

# ముక్కిపోయి.. పురుగులు పట్టి

(మొదటి పేజీ తరువాయి..)

నిల్వలు అమ్ముడుపోకుండా పేరుకుపోతున్నాయి. నిల్వలు పెరిగిపోవడంతో గోదాములు, రేషన్ షాపుల్లో స్థలాభావం ఏర్పడుతోంది. వర్షాకాలం కావడంతో తేమ ఎక్కువై బియ్యం మరింత వేగంగా పాడవుతున్నాయి. దుర్వాసనతో పాటు పురుగులు విపరీతంగా పెరిగి పరిశుభ్రత సమస్యలు కూడా తలెత్తుతున్నాయని డీలర్లు చెబుతున్నారు.

ఇక మరోవైపు ఈ బియ్యం స్టాక్ తగ్గకపోతే భవిష్యత్తులో తనిఖీల సమయంలో డీలర్లపై నష్ట భారం మోపే అవకాశం ఉందన్న భయం వారిని వెంటాడు తోంది.

నాణ్యతలేని బియ్యం కారణంగా లబ్ధిదారుల ఆగ్రహాన్ని ఎదుర్కోవాల్సి వస్తుందగా, అధికారుల నుంచి మాత్రం స్పష్టమైన ఆదేశాలు లేకపోవడం పరిస్థితిని మరింత సంక్లిష్టంగా మారుస్తోంది. చాలా చోట్ల డీలర్లు అధికారులకు ఫిర్యాదులు చేసినా ఇప్పటివరకు శాశ్వత పరిష్కారం కనిపించడం లేదు. పాడైన బియ్యాన్ని తిరిగి గోదాములకు తీసుకోవాలా, లేక పూర్తిగా రద్దు చేయాలా అనే విషయంలో స్పష్టత లేకపోవడంతో డీలర్లు అయోమయంలో ఉన్నారు.

ఈ నేపథ్యంలో ప్రభుత్వం వెంటనే స్పందించి నాణ్యతలేని దొడ్డు బియ్యం నిల్వలపై సమీక్ష చేయాలని, లబ్ధిదారులకు ఉపయోగపడే విధంగా నాణ్యమైన బియ్యం సరఫరా చేయాలని డీలర్లు, ప్రజలు డిమాండ్ చేస్తున్నారు. ఆలస్యం చేస్తే ప్రభుత్వానికి భారీ ఆర్థిక నష్టం వాటిల్లే అవకాశముందని నిపుణులు హెచ్చరిస్తున్నారు.

# ఏది రైతు భరోసా

(మొదటి పేజీ తరువాయి..)

సాకులు చూపుతూ అనేక మంది రైతులకు రైతు భరోసా నిధులు జమ చేయకపోవడంతో పలువురు రైతుల నుంచి తీవ్ర అసంతృప్తి వ్యక్తం అయింది. 2024 యాసింగ్ సీజన్ లో రైతు భరోసా నిధులను 4ఎకరాల కు పైబడిన అనేకమంది రైతుల కు రైతు భరోసా నిధులను జమ చేయలేదు. బడి జిల్లా వ్యాప్తంగా సుమారుగా 3 లక్షల మంది ఇటువంటి బాధితులు ఉన్నారు.ఈ సీజన్లో విత్తనాలు, ఎరువులు, పురుగుమందులు, ట్రాక్టర్ అద్దె, కూలీల ఖర్చులు విపరీతంగా పెరిగాయి. ఒక్క ఎకరాకు సాగు ఖర్చు గతేడాదితో పోలిస్తే 20 నుంచి 30 శాతం వరకు పెరిగిందని రైతులు చెబుతున్నారు. ఇటువంటి పరిస్థితుల్లో ప్రతి సీజన్ ఆరంభంలో అందాల్సిన రైతు భరోసా నిధులు ఆలస్యమవడంతో సాగు ఖర్చులు భరించలేని పరిస్థితి నెలకొంది.ప్రభుత్వం ప్రకటించిన షెడ్యూల్ ప్రకారం యాసంగి ప్రారంభానికి ముందే రైతు భరోసా అందాల్సి ఉండగా, క్షేత్రస్థాయిలో మాత్రం ఆ నిధుల జాడ కనిపించడం లేదు. పలుచోట్ల రైతుల ఖాతాల్లో సాంకేతిక సమస్యలు, భూమి నమోదు లోపాలు, డేటా అప్డేట్ ఆలస్యం వంటి కారణాలు చూపుతూ అధికారులు సమాధానాలు దాటవేస్తున్నారని రైతులు ఆరోపిస్తున్నారు. ముఖ్యంగా చిన్న, సన్నకారు రైతులు తీవ్రంగా నష్టపోతున్నారు. ఒకటి నుంచి రెండు ఎకరాల భూమిపై ఆధారపడి జీవనం సాగించే కుటుంబాలకు రైతు భరోసా నిధులే కీలక ఆధారం.

అవి అందకపోవడంతో బ్యాంకు రుణాలు లభించక, ప్రైవేటు వడ్డీ వ్యాపారులను ఆశ్రయించాల్సిన దుస్థితి ఏర్పడింది. అధిక వడ్డీలకు అప్పులు తీసుకోవడం వల్ల భవిష్యత్తులో మరింత ఆర్థిక భారం పడుతుందని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.గత సీజన్లలోనూ రైతు భరోసా నిధుల విడుదల ఆలస్యమవడం వల్ల సాగు ప్రణాళికలు దెబ్బతిన్నాయని రైతు సంఘాలు గుర్తు చేస్తున్నాయి. ఈసారి కూడా అదే పరిస్థితి కొనసాగుతుండటంతో ప్రభుత్వం రైతుల పట్ల నిర్లక్ష్య ధోరణి అవలంబిస్తోందన్న విమర్శలు వెల్లువెత్తుతున్నాయి.

పథకాలు ప్రకటించడమే తప్పు, అమలు మాత్రం ఎప్పటికీ ఆలస్యమే" అన్న భావన రైతుల్లో బలపడుతోంది.రైతు సంఘాల నేతలు ప్రభుత్వం వెంటనే స్పష్టమైన తేదీలతో నిధుల విడుదల షెడ్యూల్ ప్రకటించాలని డిమాండ్ చేస్తున్నారు. యాసంగి సీజన్ అదును దాటితే దిగుబడులపై తీవ్ర ప్రభావం పడుతుందని, దానికి పూర్తి బాధ్యత ప్రభుత్వానిదేనని హెచ్చరిస్తున్నారు. అవసరమైతే రాష్ట్రవ్యాప్తంగా ఆందోళన కార్యక్రమాలకు సిద్ధమని రైతు సంఘాలు స్పష్టం చేస్తున్నాయి.యాసంగి సీజన్ వ్యవసాయానికి కీలకమైన ఈ సమయంలో రైతులకు భరోసా కల్పించాల్సిన ప్రభుత్వం ఇంకా నిర్ణయం తీసుకోకపోవడం అనేక అనుమానాలకు తావిస్తోంది. ఇప్పటికైనా రైతు భరోసా నిధులు విడుదల చేసి రైతుల నమ్మకాన్ని నిలబెట్టుకుంటుందా? లేక మరోసారి రైతుల ఆశలు అడియాసలేనా? అన్న ప్రశ్నలు కర్షక వర్గాల్లో ప్రతిధ్వనిస్తున్నాయి.




# గ్రామీణ స్థాయిలో ప్రథమ చికిత్స అందించడంలో ఆర్ఎంపీల పాత్ర కీలకం

(మొదటి పేజీ తరువాయి..)



గురువారం శుశ్రుత గ్రామీణ వైద్య సంఘం భవవద్ద రాష్ట్ర, జిల్లా అధ్యక్షుడు పోనుగంటి హనుమంతరావు అధ్యక్షతన నిర్వహించిన 19వా ర్షికోత్సవ సభకు ఆర్ అండ్ బి మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఆయన మాట్లాడుతూ.. గ్రామీణ స్థాయిలో ఆర్ఎంపీలు చాలా సమస్యలు ఎదుర్కొంటున్నారని వారికి ప్రభుత్వపరంగా ఆదుకుంటామన్నారు.ప్రథమ చికిత్సే యడంలో ఆర్ఎంపి వైద్యుల సేవలు చాలా అభినందనీయమని తెలిపారు. గ్రామస్థాయిలో రోగులకు ప్రథమ చికిత్స చేయడంతో పాటు ప్రభుత్వం అందిస్తున్న వైద్య సేవల గురించి వారికి అవగాహన కల్పించి వైద్య సేవలు వినియోగించుకునే విధంగా వారికి అవగాహన కల్పించాలన్నారు. కోమటిరెడ్డి ప్రతీక్ రెడ్డి ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలు నిర్వహిస్తూ విద్యార్థుల ఉన్నత చదువుకోసం పేద విద్యార్థులకు ఆర్థిక సాయం అందిస్తూ ప్రోత్సహిస్తున్నానని తెలిపారు. మిర్యాలగూడ మాజీ ఎమ్మెల్యే జూలకంటి రంగారెడ్డి మాట్లాడుతూ.. గ్రామీణ స్థాయిలో ఆర్ఎంపీలు చాలా సమస్యలు ఎదుర్కొంటున్నారని ప్రభుత్వం వారిని గుర్తించాల న్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పట్టణ పార్టీ అధ్యక్షులు గుమ్ముల మోహన్ రెడ్డి, మాజీ మున్సిపల్ చైర్మన్ బుర్రి శ్రీనివాస్ రెడ్డి, సుశ్రుత గ్రామీణ వైద్యుల సంఘం జిల్లా అధ్యక్షులు, వ్యవస్థాపకులు బొల్లెపల్లి శ్రీనివాసరాజు, రాష్ట్ర అధ్యక్షులు నేతి రాజేశ్వరరావు, విజ్ఞాన దర్శిని వ్యవస్థాపకులు రమేష్, సిపిఎం రైతు సంగం నాయకులు భాస్కర్ రెడ్డి, స్టేట్ ఫార్మసీ కౌన్సిల్ మెంబర్ కెమిస్ట్రీ, డ్రగ్గిస్ట్ అసోసియేషన్ నల్గొండ జిల్లా అధ్యక్షులు పరమాత్మ, గోవర్ధన్, అశోక్, సత్యనారాయణ చారి, కందికట్ల లక్ష్మయ్య గౌడ్, వివిధ ప్రాంతాల ఆర్ఎంపీలు తదితరులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా మంత్రితో పాటు పలువురిని సాల్వలతో సన్మానించారు.

# యేసుక్రీస్తు బోధనలు సర్వమానవాళికి ఆచరణీయం

**కొత్తగూడెం ఎమ్మెల్యే, సిపిఐ రాష్ట్ర కార్యదర్శి కూనంనేని**

కొత్తగూడెం, డిసెంబర్ 25 ప్రభాతవార్త:

అహింసా, నీతి, సత్యం, ధర్మ గుణాలతో జీవించాలనే యేసుక్రీస్తు బోధనలు సర్వమానవాళికి ఆచరణీయమని కొత్తగూడెం ఎమ్మెల్యే, సీపీఐ రాష్ట్ర కార్యదర్శి కూనంనేని సాంబశివరావు, అన్నారు. యేసుక్రీస్తు జన్మదినం క్రిస్మస్ పండుగను పురస్కరించుకొని గురువారం కొత్తగూడెం పట్టణం, పరిసర గ్రామాల్లోని పలు చర్చీల్లో జరిగిన క్రిస్మస్ వేడుకల్లో పాల్గొన్నారు. క్రిస్మస్ కేకును కట్ చేసి క్రైస్తవ సోదరులకు పండుగ శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా కూనంనేని క్రైస్తవ కుటుంబాలనుద్దేశించి మాట్లాడారు. సర్వమతాలు మంచినే బోధిస్తాయని, అన్ని మతాల గమ్యం సమాజంలో శాంతిని నెలకొల్పడం, మానవ సంబంధాలను మెరుగుపర్చడమేనన్నారు. పండుగ సందర్భంగా క్రైస్తవ కుటుంబాలు పేదలకు తమవంతు సహకారం అందించి పండుగ ఉత్సవాల్లో భాగస్వామ్యం చేయడం, కులమతాలకతీతంగా అందరికి చర్చీలకు ఆహ్వానించి మతసామరస్యాన్ని చాటడం అభినందనీయమని ఇలాంటి ఆచారాన్ని భవిష్యత్తులో కొనసాగించాలని కోరారు.

# గ్రామ అభివృద్దే ప్రధాన లక్ష్యం

## పంబలి మాలతి వెంకటయ్య

**చింతపల్లి డిశంబరు 25ప్రభాత వార్త :** నసర్లపల్లి గ్రామ అభివృద్దే ప్రధాన లక్ష్యంగా గ్రామ పంచాయతీ పాలకవర్గం పనిచేస్తుందని సర్పంచ్ పంబలి మాలతి వెంకటయ్య పేర్కొన్నార.గురువారం గ్రామ పంచాయతీలో మొదటి గ్రామ అభివృద్ధి కార్యక్రమం లో భాగంగా కంపచెట్ల తొలగింపునకు జేసీబికు కొబ్బరికాయ కొట్టి ప్రారంభించారు..ఈ సందర్భంగా సర్పంచ్ పంబలి మాలతి వెంకటయ్య మాట్లాడుతూ... నసర్లపల్లి గ్రామ అభివృద్దే ప్రధాన లక్ష్యంగా నసర్లపల్లి గ్రామ పంచాయతీ పాలకవర్గం పనిచేస్తుందని పేర్కొన్నారు. గ్రామాల్లో సీసీ రోడ్లు, డ్రైనేజీలు, డంపింగ్ యార్డులు, శ్మశాన వాటికలు, వీధి దీపాలు, తాగునీటి సౌకర్యం, 24 గంటల విద్యుత్తు తదితర కార్యక్రమాలపై దృష్టి సారించనున్నామని తెలిపారు. ఏమైనా గ్రామంలో సమస్యలు ఉంటే తమ దృష్టికి తీసుకువచ్చి పరిష్కరించుకోవాలన్నారు. ఎమ్మెల్యే బాలునాయక్ సహకారం తో అన్ని రంగాలలో గ్రామాన్ని ముందుకు వెళ్లి గ్రామాభివృద్ధికి మా పాలకవర్గం అంతా కలిసికట్టుగా కృషి చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్



వడ్లకొండ నర్సింహ్మా, ఆకుల శ్రీనివాస్, వలబోతు కాశయ్యా, నక్క సంపూర్ణ శివ, కర్నాటి నాగార్జున, బొడ్డుపల్లి వెంకటమ్మ,నల్ల అనూష యాదగిరి, మాజీ సర్పంచ్ పల్ల వెంకటయ్య, సీనియర్ కాంగ్రెస్ నాయుకులు దాసరి మల్లయ్య, నల్ల లక్ష్మయ్య,నల్ల చంద్రి మల్లయ్య, పల్లె సైదులు,షేక్ ఖాసీం,బొడ్డుపల్లి పరమేష్,మేకల వెంకటయ్య,నల్ల రాజు,యువకులు వలబోతు ఆదినారాయణ, నక్క నరేందర్,షేక్ అబ్బాస్,గౌస్, నజీర్, మహేష్,జంగిటి సాయి,మల్లేష్,ఏజాస్, తదితరులు పాల్గొన్నారు.

# నల్గొండలో నాగం వర్సెస్....
# పిల్లి రామరాజు యాదవ్ మధ్య రగడ

## పార్టీ కార్యాలయంలోనే ముష్టి యుద్ధం





**నల్గొండ టౌన్ డిసెంబర్ 25 ప్రభాతవార్త:** మాజీ ప్రధాని వాజ్ పాయ్ జయంతి సందర్భంగా నల్గొండ జిల్లా బిజెపి పార్టీ కార్యాలయంలో నేతలు ముష్టి యుద్ధం చేశారు. నల్గొండ నియోజకవర్గ నాయకులు పిల్లి రామరాజు యాదవ్, జిల్లా అధ్యక్షులు నాగం వర్షిత్ రెడ్డి ల మధ్య అంతర్గత పోరు బహిర్గతమైంది. ఇటీవల పంచాయతీ ఎన్నికల్లో పార్టీ తరఫున గెలిచిన సర్పంచ్, ఉప సర్పంచ్, వార్డు సభ్యుల సన్మాన విషయంలో రెండు వర్గాల మధ్య వివాదం నెలకొన్నట్లు తెలుస్తుంది. ఈ క్రమంలోనే వాజ్ పాయ్ జయంతి సందర్భంగా పార్టీ కార్యాలయంలో జిల్లా అధ్యక్షుడు నాగం వర్షిత్ రెడ్డి సర్పంచులకు, ఉప సర్పంచులకు, వార్డ్ మెంబర్లకు సన్మానం చేద్దామని అనడంతో అందరికి సమాచారం ఇవ్వకుండా సన్మాన కార్యక్రమం వద్దని పిల్లి రామరాజు యాదవ్ అభ్యంతరం చెప్పారు. దీంతో నాగం వర్షిత్ రెడ్డి వర్గీయులు పిల్లి రామరాజు యాదవ్ పై దాడి పాల్పడగా రామరాజు యాదవ్ కు గాయాలయ్యాయి. నాగం వర్షిత్ రెడ్డి అనుచరులు మోహన్ రెడ్డి దాడికి పాల్పడినట్లు సమాచారం. నాగం వర్షిత్ రెడ్డి సైతం బూతులు తిడుతూ దాడి చేశారని ఆరోపించారు. ఈ సమయంలో ఘర్షణ జరుగుతుండగా వీడియో తీసిన మీడియా జర్నలిస్టులు కెమెరా లాక్కొని వర్షిత్ రెడ్డి డిలీట్ చేశారని దీంతో మీడియాపై దౌర్జన్యం చేయడానికి నిరసిస్తూ జర్నలిస్టులు బిజెపి కార్యాలయం ఎదుటకు ధర్నాకు దిగారు. వారి ఆందోళనతో దిగివచ్చిన జిల్లా అధ్యక్షులు నాగం వర్షిత్ రెడ్డి జర్నలిస్టులకు బహిరంగంగా క్షమాపణ చెప్పడంతో జర్నలిస్టులు శాంతించారు.

# ఘనంగా క్రిస్మస్ వేడుకలు

**కట్టంగూర్, డిసెంబర్ 25, ప్రభాతవార్త,**

మండల వ్యాప్తంగా క్రిస్మస్ పర్వదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయా చర్చిలలో ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించి కేకులు కట్ చేసి ఒకరినొకరు శుభాకాంక్షలు తెలియజేసుకున్నారు. మండల కేంద్రమైన కట్టంగూర్ తోపాటు చిన్నపురి, ముత్యాలమ్మగూడెం, ఈదులూరు, అయిటి పాముల గ్రామాల్లోని చర్చిలలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన గ్రామాల ప్రజాప్రతినిధులు క్రిస్మస్ పర్వదిన సందర్భంగా వారికి ప్రత్యేక శుభాకాంక్షలు తెలియజేశారు. ఆయా కార్యక్రమాల్లో చిన్న పూరీలు జరిగిన కార్యక్రమంలో శాంసన్, అలెగ్జాండర్, మరయ్యా, కొంక ప్రవీణ్, రాయప్ప, ప్రణయ్, సుధాకర్, కిషోర్ పాల్గొన్నారు. అదేవిధంగా కట్టంగూర్ చర్చిలో జరిగిన కార్యక్రమంలో కలి మేర సర్పంచ్ తోటకూర జలజ



యాదయ్యా, కట్టంగూర్ గ్రామ సర్పంచ్ ముక్కముల శ్యామల శేఖర్, వార్డు సభ్యులు ఏనుగు సైదులు ఏకుల సైదులుసుజాత, పులకరం శ్రీను, శ్రీ రామ్ సంధ్య, మాజీ ఉప సర్పంచ్ అంతటి శ్రీను, పాస్టర్ మర్రి రాజరత్నం, మోహన్ మోజెస్, తోటకూరి మోష, యెహోవా దాస్ పాల్గొన్నారు.

# దళిత సామాజిక వర్గ అభివృద్ధికి కృషి చేస్తా

**భరత్ నార్కెట్పల్లి ప్రభాతవార్త డిసెంబర్ 25**

దళిత సామాజిక వర్గ అభివృద్ధికి తన వంతు కృషి తప్పకుండా చేస్తానని నార్కట్పల్లి మేజర్ గ్రామపంచాయతీ నూతన సర్పంచ్ భరత్ కుమార్ గౌడ్ హామీ ఇచ్చారు.గురువారం నార్కట్పల్లి మండలం కేంద్రంలో నూతనంగా సర్పంచిగా ఎన్నికైన భరత్ గౌడ్ కు, వార్డు సభ్యులకు దళిత మాదిగ బిడ్డల కుల పెద్దమనిషి లింగాల వేణుగోపాల్ ఘనంగా సన్మానించారు.నూతనంగా సర్పంచి బాధ్యతలు తీసుకున్నటువంటి నార్కట్పల్లి మేజర్ గ్రామపంచాయతీ భరత్ గౌడకు, నాలుగో వార్డు సభ్యులు ఆమనగంటి ఐలయ్య,ఆరో వార్డు సభ్యులు బకరం జనార్ధన్ మాదిగలను కుల పెద్దమనిషి,యువ నాయకులు ఘనంగా సన్మానించారు.మాదిగకుల పెద్దమనిషి లింగాల వేణు గోపాల్ మాట్లాడుతూ తమకు అన్ని విధాలుగా అండగా ఉండాలని కోరగా సర్పంచ్ భరత్ గౌడ్ మాట్లాడుతూ దళిత మాదిగ సామాజిక వర్గానికి తన వంతు కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ సీనియర్ పార్టీ నాయకులు లింగాల నాగరాజు, బిఆర్ఎస్ 5వ వార్డు అభ్యర్థి బండారు చందు, పాల పరశురాములు , లింగాల దేవేందర్, రాధారపు దశరథ, తదితర కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.






# రోడ్డు ప్రమాదంలో వ్యక్తి మృతి

## గ్రామ కార్యదర్శికి పితృవియోగం

**నార్కెట్పల్లి ప్రభాతవార్త డిసెంబర్ 25** లారీ డ్రైవర్ అతివేగం జాగ్రత్త కారణంగా వ్యక్తి దుర్మరణం చెందిన సంఘటన గురువారం నార్కట్పల్లి శివారులో చోటుచేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం చిట్యాల గ్రామానికి చెందిన ఏశబోయిన గంగులు తండ్రి లింగయ్య వయసు 55 సంవత్సరాలు, నార్కట్పల్లి గ్రామ శివారులోని గోపాలపల్లి ఆర్చి వద్ద టమాటా నారు కొనుక్కుని తన యొక్క టీవీఎస్ ఎక్సెల్ పై చిట్యాలకు వెళ్తుండగా మార్గ మధ్యలో ఓల్డ్ వివేరా హోటల్ సమీపంలో నార్కట్పల్లి నుండి హైదరాబాద్ వైపు వెళ్తున్న టి ఎస్ 05 యూఫ్ 7803 నంబర్ గల లారీ డ్రైవర్ అతివేగంగా అజాగ్రత్తగా నడుపుతూ టీవీఎస్ కు వెనుక నుండి ఢీ కొట్టగా గంగులు టీవీఎస్ నుండి రోడ్డుపై పడిపోయాడు. లారీ అతని పై నుండి వెళ్ళగా అక్కడికక్కడే చనిపోయినాడు. మృతుడు గంగులు నార్కట్పల్లి మండలంలోని ఎడవల్లి గ్రామపంచాయతీ కార్యదర్శి యేష బోయిన నరేష్ తండ్రి అని తెలుసుకుని మండలానికి చెందిన పలువురు అధికారులు, నాయకులు ఆయనకు సంతాపం తెలిపారు. మృతుని కుమారుడు ఏషబోయిన సత్యనారాయణ ఫిర్యాదు మేరకు నార్కట్పల్లి ఎస్సై గారు డి.క్రాంతి కుమార్ కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.



# ప్రమాదవశాత్తు కరెంటు షాక్‌తో వ్యక్తి మృతి

**పెద్దవూర డిసెంబర్ 25 ప్రభాత వార్త**

ప్రమాదవశాత్తు కరెంటు షాక్ తో వ్యక్తి మృతి చెందిన సంఘటన మండల పరిధిలోని జయరాం తండాలో చోటుచేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం 24న బుధవారం పెద్దవూర మండలం జయరాం తండాకు చెందిన రామావత్ దీప్లా(42) సంవత్సరాలు, వృత్తి: ఎలక్ట్రిషన్ అను అతను అదే గ్రామానికి చెందిన రమావత్ మంగ్త అను అతనికి జయరాం తండా శివారులో గల వ్యవసాయ బావి వద్ద గల మోటారు పనిచేయడం లేదని రిపేర్ చేయుటకు వెళ్ళినాడు. అక్కడ సాయంత్రం 04.40 గంటల సమయంలో దీప్లా బావిలోకి దిగి మోటర్ ను రిపేర్ చేసే క్రమంలో అతనికి ప్రమాదవశాత్తు కరెంటు షాక్ తగిలి బావి నీటిలో పడిపోయినాడు తిరిగి బయటికి రాలేదు. అనంతరం అట్టి విషయాన్ని మంగ్త గ్రామస్తులకు తెలియపరచగా, గ్రామస్తులు బావి దగ్గరకు వెళ్లి వెతికినారు. 25వ తేదీ గురువారం ఉదయం గ్రామస్తులు సదరు దీప్లా శవంని బయటకు తీసి పోస్టుమార్టం నిమిత్తం నాగార్జునసాగర్ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించడం జరిగినది. దీప్లా భార్య రామావత్ సైది ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేయనైనది. మృతుడికి ఒక కుమారుడు మరియు కుమార్తె సంతానం కలరు.



# రైల్వే ట్రాక్ పై గుర్తు తెలియని వ్యక్తి మృతి

**భువనగిరి రూరల్ డిసెంబర్ 25 ప్రభాతవార్త :**

ప్రమాదవశాత్తు ట్రైన్ లో నుండి పడి వ్యక్తి మృతి చెందిన సంఘటన భువనగిరి మండలం నాగిరెడ్డిపల్లి రైల్వే స్టేషన్ సమీపంలోని 26 /34 కిమీ వద్దచోటు చేసుకుంది. రైల్వే పోలీసులు తెలిపిన సమాచారం మేరకు గుర్తుతెలియని రైలు బండి నుండి ప్రమాదవశాత్తు జారిపడి గుర్తుతెలియని వ్యక్తి మృతి చెందినట్లు నిర్ధారించారు. మృతుడు సుమారు 38 సంవత్సరాలు ఉండి కాఫీ కలర్ టీ షర్టు త్రిబుల్ ఆర్ బిర్యాని హౌస్ పేరు కలిగిన టీ షర్టు,నలుపు రంగు ప్యాంటు ధరించాడని సికింద్రాబాద్ నుండి భువనేశ్వర్ టిక్కెట్ జేబులో గుర్తించినట్లు తెలిపారు. మృతదేహాన్ని భువనగిరి ప్రభుత్వ ఆసుపత్రి మార్చురి నందు భద్రపరిచ్చినట్లు ఆచూకీ తెలిసినవారు ప్రభుత్వ రైల్వే పోలీస్జై కృష్ణారావు 9848 22169 కు సంప్రదించాలని తెలిపారు.



## ఏసు ప్రవచనాలతో ప్రపంచశాంతి: మంత్రి ఉత్తమ్.



**కోదాడ, డిసెంబర్ 25, ప్రభాతవార్త :**

ఏసుక్రీస్తు ప్రవచనాలతో ప్రపంచ శాంతి వర్ధిల్లుతుందని, ఆయన గొప్ప సంఘసంస్కర్త అని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి అన్నారు. యేసుక్రీస్తు జన్మదినాన్ని పురస్కరించుకొని స్థానిక సెయింట్ జోసెఫ్ సిసిఆర్ విద్యా నిలయంలో గురువారం నిర్వహించిన క్రిస్మస్ వేడుకల్లో పాల్గొని విద్యార్థులతో కలిసి కేక్ కట్ శుభాకాంక్షలు తెలిపారు. క్రిస్మస్ పర్వదినం కేవలం పండుగ మాత్రమే కాదు, ఇది ప్రేమ, శాంతి ఐకమత్యాన్ని మనకు గుర్తుచేసే రోజన్నారు. ప్రేమతో జీవిస్తూ ఇతరులకు సహాయం చేస్తూముందుకు సాగాలని ఏసు బోధించారన్నారు. దయ, వినయం, సేవా భావం మన జీవితాల్లో కనిపించాలని సూచించారు. ద్వేషాన్ని విడిచిపెట్టి శాంతిని పంచాలని అవసరంలో ఉన్నవారిని ఆదుకోవడం, బాధలో ఉన్నవారిని ఓదార్చడం నిజమైన క్రిస్మస్ సందేశమని, ఈ క్రిస్మస్ పండుగ మన హృదయాల్లో కొత్త వెలుగును నింపాలన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే వేనేపల్లి చందర్ రావు, పీసీసీ డెలిగేట్ చింతకుంట్ల లక్ష్మీనారాయణ రెడ్డి, జిల్లా గ్రంథాలయ చైర్మన్ వంగవీటి రామారావు, మాజీ డీసీసీబీ చైర్మన్ ముత్తవరపు పాండురంగారావు, మాజీ సర్పంచ్ ఎర్నేని వెంకటరత్నంబాబు, సుపీరియర్ సిస్టర్ నక్షత్రం, ప్రధానోపాధ్యాయులు ఆన్ జ్యోతి, తదితరులు పాల్గొన్నారు.

## దళితులపై దాడులు తగదు



**మునగాల, డిసెంబర్ 25, ప్రభాతవార్త :**

అగ్రవర్ణ కులాల వాళ్ళు దళితులపై దాడి చేయడం తగదని అని మాల మహానాడు జాతీయ అధ్యక్షులు చెన్నయ్య అన్నారు. మునగాల మండలం నారాయణ గూడెం లో మాల కాలనీ గురువారం సందర్శించారు . రాష్ట్రంలో దళితులపై దాడులు పెరుగుతున్నాయని అధికారులు అగ్రవర్ణ కులాలకే మొగ్గు చూపుతున్నారన్నారు. గ్రామంలో మాల కులస్తులపై జరిగిన దాడి తీవ్రంగా ఖండిస్తున్నామని దీనిపై సత్వరమే న్యాయం జరగకుంటే ఉద్యమాన్ని రాష్ట్ర స్థాయిలో ఉధృతం చేస్తామన్నారు. మాల మాదిగలు ఐక్యతతో ఉండి న్యాయం జరిగే వరకు పోరాడాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర అధ్యక్షులు బూరుగుల వెంకటేశ్వర్లు, జిల్లా అధ్యక్షులు బొలెదు వినయ్

## ఘనంగా క్రిస్మస్ వేడుకలు



**మునగాల, డిసెంబర్ 25, ప్రభాతవార్త :**

క్రిస్మస్ పర్వదినాన్ని గురువారం క్రైస్తవులు మండల వ్యాప్తంగా క్రిస్మస్ వేడుకలు ఘనంగా నిర్వహించారు. క్రీస్తు పుట్టిన రోజు సందర్భంగా గ్రామాల్లో చర్చిల్లో తెల్లవారుఝామున, మధ్యాహ్నం ప్రత్యేక ప్రార్థనలు చేశారు. యేసుక్రీస్తు పుట్టుకతో లోకానికి వెలుగు వచ్చిందని కొవ్వొత్తులు చేతపట్టి పాటలు పాడుతు వీధుల్లో తిరిగారు. అనంతరం చర్చిల్లో పాస్టర్లు క్రీస్తు సందేశాలను వినిపించారు. మండల కేంద్ర పరిధిలోని పెనుయేలు వర్షిప్ సెంటర్ లలో బిషప్ డా జె సుదర్శనం, పాస్టర్ జె.జె.సామ్యూల్ సన్, యం రాజేష్, జె సమూయేలు దైవ సందేశాలు తెలిపారు. తాను వలే పొరుగు వారిని ప్రేమించాలని, శాంతి ప్రేమ సమానత్వంతో మెలగాలన్నారు. క్రైస్తవ మతం జీవన మార్గమని అని అన్నారు. పలు చర్చిల్లో భక్తులకు సహపంక్తి భోజనాలు ఏర్పాటు చేశారు. తొలుత క్రిస్మస్ కేకులను కట్ చేసి వేడుకలు నిర్వహించారు. మండల వ్యాప్తంగా ఆయా చర్చల్లో పాస్టర్లు క్రీస్తు సందేశాలు తెలుపుతూ ప్రత్యేక ప్రార్థనలు చేశారు. ఈ కార్యక్రమంలో క్రైస్తవులు కె. రాజు, సువార్తరాజు, జాన్ అలెన్, గుణశేఖర్, నతానియెలు, తబితమ్మ, సంతోషమ్మ, వాణి, తిరపమ్మ పాల్గొన్నారు.

## అభివృద్ధి పనులకు శ్రీకారం



**నడిగూడెం, డిసెంబర్ 25, ప్రభాతవార్త :**

మండలంలోని కరివిరాల గ్రామంలో నూతన సర్పంచ్ మారోజు పార్వతమ్మ అభివృద్ధి పనులకు శ్రీకారం చుట్టారు. సర్పంచిగా గెలిపిస్తే గ్రామంలో కోతుల బెడద నివారిస్తామని ప్రజలకు ఇచ్చిన హామీని నెరవేర్చారు. కోతుల బెడద నివారణ చర్యలు తీసుకున్నారు. అదేవిధంగా గ్రామంలోని స్మశాన వాటికలో కంపచెట్లను తొలగించారు. గుబురుగా కంపచెట్లు పెరిగి అధ్వానంగా ఉండడంతో తొలగించి శుభ్రం చేయించారు. అభివృద్ధి కార్యక్రమాలపై దృష్టి సాధించామని సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామని పార్వతమ్మ అన్నారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ రణబోతు కృష్ణారెడ్డి, నాయకులు రామిరెడ్డి, సురేందర్ రెడ్డి, రవి, ఉపేందర్, కమల్ రెడ్డి, నాగేశ్వరరావు, శ్రీనివాస్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## మండలంలో ఘనంగా క్రిస్మస్ వేడుకలు

**చిలుకూరు, డిసెంబర్ 25, ప్రభాతవా**

చ్తిలుకూరు మండల కేంద్రంతోపాటు వివిధ గ్రామాలలో క్రిస్మస్



పర్వదిన వేడుకలను క్రైస్తవ సోదరులు అత్యంత భక్తిశ్రద్ధలతో గురువారం జరుపుకున్నారు. మండలంలోని వివిధ చర్చిలలో క్రైస్తవులు ప్రత్యేక ప్రార్థనలు చేశారు. పాస్టర్లు క్రిస్మస్ ప్రాధాన్యతను తెలిపారు. ఏసు ప్రభువు జన్మతను, పశువుల పాకలో ఆయన జననం తదితర వాక్యాలను వివరించారు. వేకువ జాము నుండే క్రైస్తవులు కొత్త దుస్తులు ధరించి కుటుంబ సభ్యులతో చర్చిలకు వెళ్లి ప్రత్యేక ప్రార్థనలు చేశారు. బంధువులు స్నేహితులతో క్రిస్మస్ వేడుకలను ఆనందోత్స వాలతో జరుపుకున్నారు. చిలుకూరు జై జై నగర్ లోని బి సి ఎం చర్చిలో సర్పంచ్ కొల్లు పుల్లమ్మ నాగయ్య లు పాల్గొన్నారు. అదేవిధంగా మండలంలోని నూతన సర్పంచులు ఉపసర్పంచులు క్రైస్తవ సోదరులకు క్రిస్మస్ శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో డీసీఎం పాస్టర్ సుందర్ రావు, ముదిగొండ వెంకట్, కాంగ్రెస్ గ్రామ శాఖ అధ్యక్షులు ఎస్. కె సొందోమియా వార్డు సభ్యులు నూక పొంగు సతీష్ తదితరులు పాల్గొన్నారు.

## లక్కవరంలో ఘనంగా క్రిస్మస్ వేడుకలు

**అనంతగిరి డిసెంబర్ 25 ప్రభాత వార్త:**

మండల పరిధిలోని లక్కవరం గ్రామంలో క్రిస్మస్ వేడుకలను ఘనంగా



నిర్వహించారు. ఈ వేడుకలకు ముఖ్యఅతిథిలుగా మాజీ వ్యవసాయ మార్కెట్ చైర్మన్ బుర్ర సుధారాణి పుల్లారెడ్డి, గొండ్రియల సొసైటీ చైర్మన్ బుర్ర నరసింహారెడ్డి గ్రామ సర్పంచ్ ఆళ్ళ నవ్య సురేందర్ రెడ్డి హాజరై క్రిస్మస్ వేడుకలు జరుపుకున్నారు. ఈ సందర్భంగా ముందుగా కేకును కట్ చేసి వేడుకలను ప్రారంభించారు. అక్కడ ఏర్పాటు చేసిన సమావేశంలో వారు మాట్లాడుతూ జీసస్ క్రీస్తు బోధనలు సమాజంలో ప్రేమ, శాంతి, ఐక్యత భావాలను ఇలాంటి వేడుకలు విద్యార్థులు, అధ్యాపకులు, బోధనేతర సిబ్బంది మధ్య స్నేహభావాన్ని మరింత బలపరుస్తాయన్నారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ దేవరపల్లి లక్ష్మారెడ్డి, మాజీ సర్పంచ్ భూపతి, మాజీ ఉపసర్పంచ్ ఖబీర్ తదితరులు పాల్గొన్నారు.




## మండలంలో ఘనంగా క్రిస్మస్ వేడుకలు



**నడిగూడెం, డిసెంబర్ 25, ప్రభాతవార్త:**

మండల కేంద్రమైన నడిగూడెం, చుట్టుపక్కల గ్రామాల్లో క్రిస్మస్ పర్వదిన వేడుకలను క్రైస్తవులు అత్యంత ఘనంగా భక్తిశ్రద్ధలతో జరుపుకున్నారు. చర్చిలలో క్రైస్తవులు ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. కేకులు కట్ చేశారు. స్వీట్లు పంపిణీ చేశారు. పాస్టర్లు ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించిన అనంతరం క్రిస్మస్ ప్రాధాన్యతను తెలియజేశారు. లోక రక్షకుడిగా ఏసుప్రభు జన్మించిన వృత్తాంతాన్ని తెలిపారు. పశువుల పాకలో ఆయన జననం తదితర విషయాలను వివరించారు. నడిగూడెం, బృందావనపురం, వేణుగోపాలపురం, సిరిపురం, రామచంద్రపురం, నారాయణపురం, రత్నవరం, చాకిరాల, శ్రీరంగాపురం, రామాపురం, వల్లాపురం తదితర గ్రామాలలో క్రైస్తవులు కొత్త దుస్తులు ధరించి చర్చిలకు వెళ్లి ప్రత్యేక ప్రార్థనలు చేపట్టారు. క్రిస్మస్ శుభాకాంక్షలు తెలుపుకున్నారు. సుదూర ప్రాంతాల్లో ఉంటున్న వారంతా తమ స్వగ్రామాలకు చేరుకుని కుటుంబ సభ్యులు, బంధువులు , స్నేహితుల నడుమ ఆనందోత్సా హాలతో క్రిస్మస్ పండుగ వేడుకలను జరుపుకున్నారు. ఈ సందర్భంగా పేదలకు దుస్తులను పంపిణీ చేశారు. చర్చిలను ఆకర్షణీయంగా అలంకరించారు. మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు, రామాపురం సర్పంచ్ భూతుక్కూరి వెంకట్ రెడ్డి, నడిగూడెం సర్పంచ్ దున్న శ్రీనివాస్, పలువురు నాయకులు, సర్పంచులు, ఉప సర్పంచులు క్రైస్తవులకు క్రిస్మస్ శుభాకాంక్షలు తెలిపారు.

## నిత్యవసర వస్తువుల పంపిణీ



**నడిగూడెం, డిసెంబర్ 25, ప్రభాతవార్త :**

క్రిస్మస్ పర్వదినం సందర్భంగా చాకిరాల గ్రామంలో సర్పంచ్ మొగలగాని రమ్య నాగేంద్రబాబు నిత్యవసర వస్తువులను పంపిణీ చేశారు. క్రైస్తవులకు క్రిస్మస్ శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ యాతాకుల నాగజ్యోతి ప్రమోద్, వార్డు సభ్యులు చేకూరి శివ, యాతాకుల చామంతి, కందిమల్ల విజయలక్ష్మి, మాజీ ఎంపీపీ యాతాకుల జ్యోతి మధుబాబు, గ్రామపంచాయతీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ఆలయాల్లో ధనుర్మాస వేడుకలు

**నడిగూడెం, డిసెంబర్ 25, ప్రభాతవార్త :**

మండలంలోని శ్రీ కోదండ రామస్వామి, ఆంజనేయ స్వామి దేవాలయాల్లో ధనుర్మాస వేడుకలు కొనసాగుతున్నాయి. జనవరి 16 వరకు ఈ వేడుకలు జరగనున్నాయి. గోదాదేవికి ప్రత్యేక పూజా కార్యక్రమాలను నిర్వహిస్తున్నారు. మహిళలు వేకువజామున ఆలయాలకు వెళ్లి వేడుకల్లో పాల్గొని గోదాదేవి అమ్మవారి కృపకు పాత్రులవుతున్నారు. నడిగూడెం, రత్నవరం, సిరిపురం, రామాపురం, శ్రీరంగాపురం, వేణుగోపాలపురం తదితర గ్రామాలలోని శ్రీ కోదండ రామస్వామి, ఆంజనేయ స్వామి దేవాలయాల్లో ధనుర్మాస వేడుకలు ఘనంగా ,భక్తిశ్రద్ధలతో నిర్వహిస్తున్నారు. గోదాదేవి అమ్మవారికి గాజులు, పసుపు కుంకుమ, వస్త్రాలు సమర్పిస్తున్నారు. రోజుకో పాశురం చదువుతున్నారు. ఆలయ అర్చకులు వరదాచార్యులు, చక్రధరాచార్యులు, రాజశేఖర్ శర్మ లు ఎంతో నిష్టతో పూజా కార్యక్రమాలను నిర్వహిస్తున్నారు. మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొని అమ్మవారి కృపకు పాత్రులవుతున్నారు. తీర్థ ప్రసాదాల వినియోగంతో కార్యక్రమాలు ముగిశాయి.

# ఘనంగా క్రిస్మస్ వేడుకలు

**త్రిపురారం, డిసెంబర్ 25. ప్రభాతవార్త:.**

లోక రక్షకుడు ఏసుప్రభు జన్మదిన పురస్కరించుకొని నిర్వహించుకునే క్రిస్టమస్ వేడుకలను గురువారం మండల కేంద్రంతో పాటు పలు గ్రామాలలో సంప్రదాయబద్ధంగా ఆనందోత్సవాల మధ్య ఘనంగా నిర్వహించారు. మండల కేంద్రంలో జరిగిన క్రిస్టమస్ వేడుకల్లో భాగంగా స్థానిక జాన్ పాల్ చర్చిలో సర్పంచ్ బైరం లక్ష్మి శ్రీ కృష్ణ పాల్గొని క్రైస్తవ సోదరులకు అభినందనలు, శుభాకాంక్షలు తెలిపి క్రిస్మస్ కేక్ కట్ చేసి నూతన సంవత్సర క్యాలెండర్ ను ఆవిష్కరించారు . ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ కరుణాసముద్రుడైన ఏసుక్రీస్తుని హృదయపూర్వకంగా ఆరాధించి దైవం పట్ల విధేయులమై త్యాగనిరతిని చూపి మనల్ని మనము సమర్పించుకోవాలన్నారు. అదేవిధంగా మండలంలోని పెద్దదేవులపల్లి,



బాబాసాయిపేట, అప్పలమ్మ గూడెం, డొంక తండా తదితర గ్రామాలలో క్రిస్టమస్ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రార్థనా మందిరాలను రంగురంగుల విద్యుత్ దీపాలతో సుందరంగా అలంకరించి క్రైస్తవ సోదరులు క్రిస్టమస్ కేక్ కట్ చేసి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం పరస్పరం అభినందనలు తెలుపుకున్నారు.

# గ్రామాల అభివృద్ధిలో సర్పంచుల పాత్ర కీలకం

**బుసిరెడ్డి ఫౌండేషన్ చైర్మన్ బుసిరెడ్డి పాండురంగారెడ్డి**

**గుర్రంపోడు, డిసెంబర్ 25,ప్రభాత వార్త**

:గ్రామాల అభివృద్ధిలో సర్పంచుల, పాలకవర్గాల పాత్ర చాలా కీలకంగా ఉంటుందని బుసిరెడ్డి ఫౌండేషన్ చైర్మన్ బుసిరెడ్డి పాండురంగారెడ్డి అన్నారు. గుర్రంపోడు మండల కేంద్రంలో గురువారం నిర్వహించిన నూతన సర్పంచ్ ల సన్మాన కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఇందులో భాగంగా పలువురు నాయకులు, గ్రామస్తులు నూతనంగా ఎన్నికైన గుర్రంపోడు సర్పంచ్ జాల యాదయ్య తో పాటు ఉప సర్పంచ్ మేకల కోటిరెడ్డి, కూనూరు సైదిరెడ్డి, వేముల యాదయ్య, వనమాల మహేందర్ వార్డు సభ్యులు మురళి చారి, అమీర్,మోలానా,సుదర్శన్,నిశాంత్ లను శాలువాలతో సన్మానించారు. అనంతరం ఆయన మాట్లాడ ుతూ..రాజకీయాలకతీతంగా గ్రామాల్లో మౌలిక వసతుల కల్పనకు కృషి చేయాలని సూచించారు. ముఖ్యంగా ప్రజలు, నాయకులు, యువజన



సంఘాల నాయకులు అభివృద్ధి పనులకు సహకరించాలన్నారు. కేవలం ఎన్నికల సమయంలో మాత్రమే రాజకీయాలు చేయాలని, అన్ని పార్టీల నాయకులు గ్రామాల అభివృద్ధికి కలిసి పనిచేస్తే మంచి ఫలితాలు ఉంటాయన్నారు. కార్యక్రమంలో తగుళ్ల యాదయ్య,జాల పెద్ద సత్తయ్య, తగుళ్ల వెంకటయ్య తదితరులు పాల్గొన్నారు

## మంచినీటి సమస్య తీర్చిన బుసిరెడ్డి ఫౌండేషన్ పాండురంగారెడ్డి

**పెద్దవూర డిసెంబర్ 25 ప్రభాతవార్త**



మండల కేంద్రంలోని దర్గా కాలనీలో బుసిరెడ్డి ఫౌండేషన్ చైర్మన్ బుసిరెడ్డి పాండురంగారెడ్డి సహకారంతో బోరు వేసారు. సమస్యను చెప్పగానే కాలనీలో మంచినీటి సమస్య తీర్చడంతో కాలనీవాసులు బుసిరెడ్డి పాండురంగారెడ్డి కి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ వెంకటయ్య, కర్నాటి వినోద్ రెడ్డి లింగయ్య ఊరు ఎంకన్న తదితరులు పాల్గొన్నారు

## అనాధాశ్రమంలో క్రిస్మస్ వేడుకలు హాజరైన ఎమ్మెల్యే కుంభం



**భువనగిరి రూరల్ డిసెంబర్ 25 ప్రభాతవార్త:**

భువనగిరి పట్టణం టీచర్స్ కాలనీ వద్ద గల బెతేస్ధా గాస్పల్ మినిస్ట్రీస్ వారి అనాథ పిల్లల ఆశ్రమంలో సంస్థ ఫౌండర్ చైర్మన్ వల్లూరి జాన్ ప్రసాద్ ఆధ్వర్యంలో గురువారం క్రిస్మస్ వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ఏసుక్రీస్తు బోధనలు ప్రపంచ శాంతి పట్ల ఏసుక్రీస్తు చూపించిన మార్గంలో నడుస్తూ భువనగిరి పట్టణంలో గాస్పల్ మినిస్ట్రీస్ వారు ముఖ్యంగా ఫౌండర్ చైర్మన్ జాన్ ప్రసాద్ నేతృత్వంలో రెండు దశాబ్దాలుగా అనాథ పిల్లల ఆశ్రమం నిర్వహించడం నిస్వార్థ సేవ చేయడం అభినందనీయమని అన్నారు. అనాథలకు ఎల్లప్పుడూ అండగా ఉంటామని తమ వంతు సహాయ సహకారాలు అందిస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో పీసీసీ ప్రధాన కార్యదర్శి పోత్నక్ ప్రమోద్ కుమార్, మాజీ మున్సిపల్ చైర్మన్ బర్రె జహంగీర్, జిల్లా కాంగ్రెస్ పార్టీ ఎస్సీ విభాగం అధ్యక్షులు దర్గాయి హరి ప్రసాద్, ఈరపాక నరసింహ, పడిగెల ప్రదీప్ ,రెవరెండ్ దినకర్, పాస్టర్ జాన్సన్,పాల్గొన్నారు.

## బుద్ధవనం సందర్శించిన న్యాయమూర్తులు

**నాగార్జునసాగర్, ప్రభాతవార్త డిసెంబర్, 25:**





తెలంగాణ టూరిజం ఎంతో ప్రతిష్టాత్మకంగా నాగార్జునసాగర్ లో నిర్మించిన బుద్ధవనాన్ని గురువారం నాడు పలువురు ప్రముఖులు సందర్శించారు. వీరితో బుద్ధవనం ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ శాసన, ఎస్టేట్ మేనేజర్ రవిచంద్రలు మహాస్తూపం అంతర్భాగంలోని ధ్యాన మందిరంలో బుద్ధ జ్యోతులను వెలిగించిన అనంతరం బుద్ధవనం కండువాలతో, బుద్ధవనం బ్రోచర్లతో సత్కరించారు. అనంతరం వీరు మహా స్తూపం సమావేశ మందిరంలో బుద్ధవనం విశేషాలను,వివరాలను తెలిపే లఘు చిత్రాన్ని వీక్షి ంచారు. అనంతరం వీరు బుద్ధవనం లోని బుద్ధ చరిత వనం, జాతకవనం, ధ్యానవనం, స్తూప వనాలను సందర్శించారు. గురువారం బుద్ధవనం సందర్శించిన వారిలో నాంపల్లి కోర్టు సీనియర్ సివిల్ న్యాయమూర్తి డాక్టర్ సిహెచ్ సంపత్, ఉప్పల్ కోర్టు జూనియర్ సివిల్ న్యాయమూర్తి కే.శ్రీకాంత్, నల్లగొండ జిల్లా చందంపేట మండల తాసిల్దార్ డి శ్రీధర్ బాబు తదితరులు కుటుంబ సభ్యులతో సందర్శించారు.వీరితోపాటు రెవెన్యూ ప్రోటోకాల్ ఆఫీసర్ దండ శ్రీనివాస్ రెడ్డి, స్థానిక టూరిజం గైడ్ సత్యనారాయణ తదితరులు ఉన్నారు.




## ప్రభుత్వ సెమీ క్రిస్మస్ ప్రేమ విందు

**హాలియా, ప్రభాతవార్త, డిసెంబర్ 25:**



నాగార్జునసాగర్ నియోజకవర్గ హాలియా ఫెలోషిప్ ఆధ్వర్యంలో ఫెలోషిప్ కమిటీ సేవకులు అందరూ కలిసి సెమి క్రిస్టమస్ ప్రేమ విందు ప్రభుత్వము ద్వారా అధికారులు తహసిల్దార్ రఘు నిర్వహించారు. ఈ సందర్భంగా పాస్టర్ ఫెలోషిప్ అధ్యక్షులు నంద్యాల ఎలీషా రావు తో కలిసి తాసిల్దార్ రఘు, అరేయ్ నవీన్లు కేకును కట్ చేశారు. కార్యక్రమంలో ఫెలోషిప్ కమిటీ ఉపాధ్యక్షులు అంబటి సీమోను, ప్రధాన కార్యదర్శి సూర్యనారాయణ, హోసన్న మందిర్ ఏసన్న, మేదరి రాజు పాల్, పి సురేష్, గడ్డమీది మోషే, అంబటి మనోహర్ పుల్లగొర్ల పిలిప్, బ్రదర్ జోసఫ్, కిన్నెర డేవిడ్ నామ లింగయ్య, గార్లపాటి ప్రసాద్, విజయ్ తదితరులు సేవకులు పాల్గొన్నారు.

## బుసిరెడ్డి ఫౌండేషన్ చైర్మన్ పాండన్నను సన్మానించిన సంగారం సర్పంచ్ ఈసం రమేష్

**పెద్దవూర డిసెంబర్ 25 ప్రభాతవార్త**



మండల పరిధిలోని సంగారం గ్రామ సర్పంచ్ ఈసం రమేష్ కొంపల్లి గ్రామానికి వచ్చి బుసిరెడ్డి ఫౌండేషన్ చైర్మన్ పాండన్న ని మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో ఘనంగా సన్మానించడం జరిగింది. ఈ సందర్భంగా బుసిరెడ్డి ఫౌండేషన్ చైర్మన్ పాండురంగారెడ్డి మాట్లాడుతూ గ్రామ అభివృద్ధికి కృషి చేసి ప్రజల మనలను పొందాలని సర్పంచ్ కు సూచించారు. వీరితో పాటు ఈ కార్యక్రమంలో ఈసం నాగార్జున,ఈసం వెంకటయ్య, జనార్ధన్ తదితరులు పాల్గొన్నారు.

## నూతన పట్టు వస్త్రాలంకరణ మహోత్సవంలో పాల్గొన్న ఎమ్మెల్సీ

**హాలియా,ప్రభాతవార్త,డిసెంబర్ 25:**

హాలియా మున్సిపాలిటీ లక్ష్మీ శ్రీ నరసింహా స్వామి గార్డెన్స్ లోఅనుముల గ్రామానికి చెందిన రావుల నాగరాజు కుమార్తెలు సుమ, హేమా ల నూతన పట్టు వస్త్రాలంకరణ మహోత్సవంలో ఎమ్మెల్సీ ఎంసి కోటిరెడ్డి గురువారం పాల్గొన్నారు. ఈ సందర్భంగా చిన్నారులను ఆయన ఆశీర్వదించారు. వారి వెంట బసిరెడ్డిపల్లి గ్రామ సర్పంచ్ తుడుం శ్రావణి రాకేష్, కన్నెకల్ మాజీ యం.పి.టి.సి మసిముక్కు రజిత నరేందర్, మల్లయ్య యాదవ్ (తిరుమలగిరి), కొండలు యాదవ్, తదితరులు పాల్గొన్నారు.



## ముదిరాజ్ సర్పంచ్‌ల సన్మాన సభ



**చండూరు, 25డిసెంబర్, ప్రభాతవార్త:**

ముదిరాజ్ సర్పంచుల సన్మానసభ ఈనెల 30న హైదరాబాద్ రవీంద్రభారతిలో నిర్వహిస్తున్నట్లు ముదిరాజ్‌సంఘం జిల్లా అధ్యక్షులు కావలి ఆంజనేయులు తెలిపారు. ఈ సందర్భంగా సన్మానసభకు సంబంధించిన గోడపత్రికను గురువారం విడుదల చేశారు. అనంతరం మాట్లాడుతూ పార్టీలకతీతంగా తెలంగాణ ముదిరాజ్ కార్పొరేషన్ ఆధ్వర్యంలో ముదిరాజ్ కార్పొరేషన్ రాష్ట్ర అధ్యక్షులు బొర్రా జ్ఞానేశ్వర్ ముదిరాజ్ ఆధ్వర్యంలో సన్మాన కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ముదిరాజ్ సర్పంచ్‌ల సన్మాన కార్యక్రమానికి పశుసంవర్ధక, డైరీ డెవలప్మెంట్, క్రీడలు, యువజన మత్స్యశాఖ మంత్రి వాకిటి శ్రీహరి ముదిరాజ్ హాజరవుతున్నట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో చండూరు ముదిరాజ్ సంఘం నాయకులు గండూరి జనార్ధన్, గంట యాదయ్య, నక్కపోతు సురేష్, మన్యం ప్రవీణ్, తదితరులు పాల్గొన్నారు.

## కల్లుగీత కార్మికుల పెండింగ్ ఎక్స్‌గ్రేషియా తక్షణమే విడుదల చేయాలి

**చండూరు, 25డిసెంబర్, ప్రభాతవార్త:**





కల్లుగీత కార్మికులకు విడుదల చేయాల్సిన పెండింగ్ ఎక్స్‌గ్రేషియాను తక్షణమే విడుదల చేయాలని తెలంగాణ కల్లుగీత కార్మికసంఘం చండూరు మండల అధ్యక్షులు తాందారి యాదయ్య గౌడ్, ప్రధాన కార్యదర్శి మోగుదాల వెంకటేశం గౌడ్ తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అర్హులైన గీత కార్మికులకు పింఛన్లు అందేలా చేయాలని, గీత కార్మిక సేఫ్టీకిట్లు పంపిణీ చేయాలని, గీత కార్మిక సొసైటీలకు 5ఎకరాల భూమి ఇవ్వాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ప్రతి గీత కార్మికుడికి గీతబంధు ప్రకటించాలని, కల్లుగీత వృత్తికి రక్షణ కల్పించాలని, అదేవిధంగా తాటి, ఈత వనాలను పెంచే విధంగా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని కోరారు.

## ఘనం గా వాజ్‌పేయి జయంతి వేడుకలు..



**ఆలేరు, డిసెంబర్ 25, ప్రభాతవార్త:**

భారతరత్న గ్రహీత, మాజీ ప్రధాని అటల్ బిహారీ వాజ్‌పేయి జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వాజ్‌పేయి చిత్రపటానికి పూలమాల వేసి ఘన నివాళులు అర్పించారు. అనంతరం కాసారం చౌరస్తా రోడ్డులో నూతనంగా నిర్మించిన బీజేపీ గద్దెను ప్రారంభించి జెండా ఆవిష్కరణ చేశారు. తదనంతరం ప్రజల కోసం అన్నదాన వితరణ కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో బీజేపీ పట్టణ అధ్యక్షుడు నందగంగేష్, జిల్లా కార్యదర్శి కామిటికారి కృష్ణ, మాజీ అధికార ప్రతినిధి తునికి దశరథ్, జిల్లా కౌన్సిల్ మెంబర్ వడ్డెమాను నరేందర్, పట్టణ ప్రధాన కార్యదర్శి ఎలగల వెంకటేష్, సుంకరి సృజన్ కుమార్, జిల్లా కిసాన్ మోర్చా ఉపాధ్యక్షుడు నరసింహారెడ్డి, మల్లయ్య, ఎలగందుల సురేష్, తోట వెంకటయ్య, పసునూరి వీరేశం, పత్తి రాములు, గోకర్కొండ శీను, పడాల రాంబాబు, కటకం నందం, పడాల శీను, టౌన్ కిసాన్ మోర్చా అధ్యక్షుడు పూల హనుమంత్, జిల్లా బీజేవైఎం ఉపాధ్యక్షుడు కంతుల శంకర్, ఓబీసీ టౌన్ అధ్యక్షుడు ఎగిడి సంపత్, కళ్లెం రాజు, ఐలీ సందీప్, బూత్ అధ్యక్షులు గుర్రం నరసింహులు, కటకం వెంకటేష్, జూకంటి సంపత్, పాశికంటి సంపత్, కిష్టయ్య తదితరులు పాల్గొన్నారు.

## మునుగోడు క్రైస్తవులకు ఎమ్మెల్యే రాజ్ గోపాల్ రెడ్డి శుభాకాంక్షలు

**మర్రిగూడ మునుగోడు, డిసెంబర్ 25: ప్రభాతవా**

క్రిస్మస్ పర్వదినాన్ని పురస్కరించుకుని మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజ్ గోపాల్ రెడ్డి మునుగోడు నియోజకవర్గంలోని క్రైస్తవ సోదర సోదరీమణులకు, ప్రత్యేకంగా మునుగోడు నియోజకవర్గానికి చెందిన క్రైస్తవులకు హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ శాంతి, కరుణ, క్షమాగుణం వంటి మహత్తర విలువలను యేసుక్రీస్తు మానవాళికి బోధించారని, ఆ బోధనలు ప్రతి ఒక్కరూ ఆచరించదగినవని అన్నారు. క్రిస్మస్ పండుగ సమాజంలో ప్రేమ, ఐక్యత, సోదరభావాన్ని పెంపొందించే పర్వదినమని పేర్కొన్నారు. ప్రజలందరూ సుఖసంతోషాలతో జీవించాలని, శాంతి-ప్రేమ-ఆనందాలను పంచే ఈ పవిత్ర క్రిస్మస్ పండుగ ప్రతి కుటుంబ జీవితంలో నూతన ఆశలు, కొత్త వెలుగులు నింపాలని ఆయన ఆకాంక్షించారు.

## సర్పంచ్ అర్థరహిత ఆరోపణలు చేయడం సరికాదు



**మర్రిగూడ /గట్టుప్పల, డిసెంబర్ 25 ప్రభాతవా**

నూతనంగా సర్పంచ్‌గా గెలుపొందిన నామని జగన్నాథం తన ప్రమాణస్వీకార దినాన తనపై వ్యక్తిగత రాజకీయ ఆరోపణలు చేయడం సరైన పద్ధతి కాదని మాజీ జడ్పీటీసీ కర్నాటి వెంకటేశం విమర్శించారు. గురువారం విలేకరుల సమావేశంలో మాట్లాడారు. సర్పంచ్ గ్రామాన్ని రాబోయే ఐదేళ్లలో ఎలా అభివృద్ధి చేస్తారో ప్రజలకు వివరించాల్సిన అవసరం ఉందని, అలా చేయకుండా తనపై రాజకీయ ఆరోపణలు చేయడం తీవ్రంగా ఖండించదగిన చర్య అని అన్నారు. సర్పంచ్ ఎన్నికల్లో అధికంగా ఖర్చు చేయడం వల్ల డిప్రెషన్‌కు లోనై ఇలాంటి విమర్శలు చేస్తున్నారని వ్యాఖ్యానించారు. గతంలో సర్పంచ్‌గా ఉన్న జగన్నాథం ఫార్మ్ కంపెనీల నుంచి డబ్బులు తీసుకుని అనుమతులు ఇచ్చిన చరిత్ర ఉందని మండిపడ్డారు. పార్టీకి కట్టుబడి ఉండి, సొంత అన్నను కూడా కాదని పక్కన పెట్టిజగన్నాథాన్ని గెలిపించిన చరిత్ర తమదేనని గుర్తు చేసుకోవాలని హితవు పలికారు. ప్రజల క్షేమం పట్ల నిజంగా శుద్ధి ఉంటే గ్రామంలో ఉన్న ఫార్మ్ కంపెనీలకు ఇచ్చిన అనుమతులను రద్దు చేయాలని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో వార్డు సభ్యులు పున్న కిషోర్, పున్న ఆనంద్, చిలుకురి ఆంజయ్య, తీరందాసు ఆనంద్, నారని జగన్, బొల్లెపల్లి వెంకటేశం, కర్నాటి శ్రీనివాస్, చేరుపల్లి కృష్ణ, దుబ్బాక మల్లేశం, గంజి కృష్ణయ్య, పగిల్లా హనుమంతు, చేరుపల్లి నగేష్, నేలంటి వెంకటేశం, కర్నాటి విరేశం, కుకూడాల స్వామి, కమ్మం రాజశేఖర్ నరేష్, కుకూడాల వినోదు, దోర్నాల బాలకృష్ణ, చిలువేరు అయోధ్య, ఏలే నాగేశ్వరరావు, పున్న స్వామి పాల్గొన్నారు.

## గుట్టలో వయోవృద్ధుల భవన నిర్మాణానికి స్థలం,



**యాదగిరిగుట్ట, డిసెంబర్ 25, ప్రభాతవార్త:**

యాదగిరిగుట్టలో మండల వయోవృద్ధుల ఉపయోగార్థం, టాస్కా, తెలంగాణ ఆల్ సీనియర్ సిటిజన్స్ అసోసియేషన్, భవన నిర్మాణానికి అనువైన స్థలాన్ని కేటాయించేందుకు సిద్ధమని ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య ప్రకటించారు. టాస్కా నూతన సంవత్సర క్యాలెండర్ డైరీలను ఆవిష్కరించారు. టాస్కా భవనానికి తగు స్థలం కేటాయించాలని యాదగిరిగుట్ట మండల టాస్కా అధ్యక్షుడు ముడుంబై జయమోహనాచార్య చేసిన విజ్ఞప్తికి సానుకూలంగా స్పందించారు. స్థల సేకరణతో పాటు భవన నిర్మాణానికి కూడా తన వంతు సాయం ఉంటుందన్నారు. హైదరాబాద్ రవీంద్రభారతిలో ఇటీవల టాస్కా క్యాలెండర్, డైరీ ని రాష్ట్ర గవర్నర్ విష్ణుదేవ్ శర్మ ఆవిష్కరించారని మండల టాస్కా ప్రధాన కార్యదర్శి పులుగం చక్రపాణి, జిల్లా కమిటీ కార్యవర్గ సభ్యుడు గుంటి యాదగిరి, ఎమ్మెల్యేకు వివరించారు. వయోవృద్ధుల సంక్షేమం కోసం, హక్కులపై అవగాహన కోసం టాస్కా మండల శాఖ చేస్తున్న కృషిని జిల్లా కోఆర్డినేటర్ డాక్టర్ రాగి సహదేవ్ ఎమ్మెల్యేకు వివరించారు. వయోవృద్ధుల సంక్షేమం కోసం టాస్కా చేపడుతున్న కార్యక్రమాలనుఎమ్మెల్యే అభినందిస్తూ... తన వంతు సహాయ, సహకారాలు ఎల్లప్పుడూ ఉంటాయని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో గుండ్లపల్లి భారత్ గౌడ్, ముడుంబై జయ మోహనాచార్య, పులుగం చక్రపాణి, గుంటి యాదగిరి, డాక్టర్ రాగి సహదేవ్, దూశెట్టి రామ్ చంద్రయ్య గౌడ్, వెలిశాల బ్రహ్మచారి తదితరులు పాల్గొన్నారు.




## గ్రామస్తులకు సర్పంచ్ రాపోలు క్రిస్మస్ శుభాకాంక్షలు

**మర్రిగూడ డిసెంబర్ 25 ప్రభాతవా**

మర్రిగూడ మండలం శివన్నగూడ గ్రామంలో క్రిస్మస్ పండుగను పురస్కరించుకుని పాత బస్టాండ్ సమీపంలోని హౌస్ ఆఫ్ ప్రేయర్ సంఘం చర్చ్ మరియు ఎం.బి. హెర్మోన్ సంఘం చర్చ్ ఆధ్వర్యంలో నిర్వహించిన క్రిస్మస్ పండుగ వేడుకల్లో గ్రామ సర్పంచ్ శ్రీ రాపోలు యాదగిరి పాల్గొన్నారు. ఈ సందర్భంగా క్రైస్తవ సోదరులు, సోదరీమణులకు సర్పంచ్ రాపోలు యాదగిరి హృదయపూర్వకంగా క్రిస్మస్ పండుగ శుభాకాంక్షలు తెలిపారు. చర్చి సంఘ పెద్దలతో కలిసి క్రిస్మస్ కేక్ కట్ చేసి అందరికీ శుభాకాంక్షలు తెలియజేశారు. గ్రామంలో అన్ని మతాల పండుగలను ఐక్యతతో జరుపుకోవడం ఆనందంగా ఉందని సర్పంచ్ గారు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో చర్చి సంఘ పెద్దలు, గ్రామస్తులు పాల్గొన్నారు.

## వేప చెట్టుకు ఏమైంది..? ఎండిపోతున్న సంజీవిని గ్రామాలలో ఎంబీబీఎస్ గా చూసుకుంటారు...

**మర్రిగూడ డిసెంబర్ 25 ప్రభాతవా**



గ్రామలల్లో మధ్యలో ఏళ్ల తరబడి నీడనిచ్చిన వేప చెట్టు ఇప్పుడు ఎండిపోయినట్లుగా కనిపిస్తోంది. ఒకప్పుడు పచ్చని ఆకులతో కళకళలాడిన ఈ చెట్టు, ప్రస్తుతం ఆకులు రాలిపోయి కొమ్మలు ఎండిపోయి ఉండటంతో పకృతి ప్రేమికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. పలు గ్రామాల ప్రజల మాటల ప్రకారం, గత కొంతకాలంగా సరైన వర్షాలు లేకపోవడం, భూగర్భ జలాలు తగ్గిపోవడం వల్ల చెట్టుకు తగినంత నీరు అందలేదని చెబుతున్నారు. మరికొందరు చెట్టు వేర్ల దగ్గర మట్టిని తవ్వడం, విద్యుత్ లైన్ల కారణంగా కొమ్మలను అశాస్త్రీయంగా కత్తిరించడం కూడా దీనికి కారణమై ఉండవచ్చని అంటున్నారు. వేప చెట్టు గ్రామానికి ఔషధ గుణాలతో పాటు పర్యావరణ పరిరక్షణలో కీలక పాత్ర పోషిస్తుందని, ఇలాంటి చెట్లు ఎండిపోవడం భవిష్యత్తుకు ముప్పని పలు గ్రామల ప్రజలు ఆవేదన వ్యక్తం చేశారు. సంబంధిత అధికారులు స్పందించి చెట్టును పరిశీలించి, అవసరమైన చికిత్స చర్యలు చేపట్టాలని పలు గ్రామల ప్రజలు కోరుతున్నారు. పర్యావరణాన్ని కాపాడుకోవాలంటే ప్రతి ఒక్కరూ చెట్ల సంరక్షణపై ప్రత్యేక దృష్టి పెట్టాల్సిన అవసరం ఉందని ఈ ఘటన మరోసారి పునరావృతం కాకుండా పరిరక్షించాలని పర్యావరణ పకృతి ప్రేమికులు సందేశం ఇస్తున్నారు.

## వట్టిపల్లినగ్రామస్తులకు సర్పంచ్ బిక్షమయ్య శుభాకాంక్షలు

**మర్రిగూడ, డిసెంబర్ 25 (ప్రభాతవార్త):**

మర్రిగూడ మండలం వట్టిపల్లి గ్రామంలో క్రిస్మస్ పండుగను పురస్కరించుకుని బెతెల్ న్యూ లైఫ్ చర్చ్ ఆధ్వర్యంలో నిర్వహించిన క్రిస్మస్ వేడుకల్లో గ్రామ సర్పంచ్ శిరసావాడ బిక్షమయ్య పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన క్రైస్తవ సోదరులు, సోదరీమణులకు హృదయపూర్వక క్రిస్మస్ శుభాకాంక్షలు తెలిపారు. చర్చి పాస్టర్ కృష్ణ కలిసి క్రిస్మస్ కేక్ కట్ చేసి పండుగ ఆనందాన్ని పంచుకున్నారు. ఈ సందర్భంగా చర్చి పాస్టర్ నూతన పాలకవర్గ సభ్యులను సన్మానించారు గ్రామంలో అన్ని మతాల పండుగలను ఐక్యతతో, సోదరభావంతో జరుపుకోవడం ఎంతో ఆనందంగా ఉందని సర్పంచ్ బిక్షం పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు, మాజీ ప్రజాప్రతినిధులు, చర్చి సంఘ పెద్దలు, పాల్గొన్నారు.

## క్రిస్మస్ వేడుకల్లో పాల్గొన్న సర్పంచ్ జయలక్ష్మి

**మర్రిగూడ, డిసెంబర్ 25 (ప్రభాతవార్త):**

ఖుదాబక్షా పల్లి గ్రామంలో క్రిస్మస్ పండుగను పురస్కరించుకుని చర్చ్ లో నిర్వహించిన క్రిస్మస్ వేడుకల్లో గ్రామ సర్పంచ్ జయలక్ష్మి పండుగౌడ్ పాల్గొన్నారు. క్రైస్తవ సోదరులు, సోదరీమణులకు హృదయపూర్వక క్రిస్మస్ శుభాకాంక్షలు తెలిపారు. క్రిస్మస్ వేడుకల్లో కేక్ కట్ చేసి పండుగ ఆనందాన్ని పంచుకున్నారు. చర్చి పాస్టర్ నూతన పాలకవర్గ సభ్యులను సన్మానించారు గ్రామంలో అన్ని మతాల పండుగలను ఐక్యతతో, సోదర భావంతో జరుపుకోవడం ఎంతో ఆనందంగా ఉందని సర్పంచ్ జయలక్ష్మి పాండు గౌడ్ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు, మాజీ ప్రజాప్రతినిధులు, చర్చి సంఘ పెద్దలు, పాల్గొన్నారు.

# ఏసు ప్రభువు బోధనల స్ఫూర్తితో పని చేస్తున్న ప్రజా ప్రభుత్వం..

## ప్రేమ, దయ, శాంతి మార్గాలను చూపిన క్రీస్తు బోధనలు విశ్వమానవాళికి సదా ఆచరణీయం..

### ఎమ్మెల్యే వేముల వీరేశం

**నకిరేకల్ ప్రభాతవార్త డిసెంబర్ 25** క్రిస్మస్ పర్వదినం పురస్కరించుకొని నకిరేకల్ పట్టణంలోని పలు వార్డుల్లో ఉన్న చర్చిలో నిర్వహించిన వేడుకకు హాజరై కేకు కట్ చేసి శుభాకాంక్షలు తెలిపి,ప్రతేక్య ప్రార్థనలు నిర్వహించారు ఈ సందర్భంగా ఎమ్మెల్యే వేముల వీరేశం మాట్లాడుతూ. ఏసుక్రీస్తు జన్మదిన సందర్భంగా క్రైస్తవ సోదర సోదరీమణులకు క్రిస్మస్ శుభాకాంక్షలు తెలిపారు ఏసుక్రీస్తు బోధనలు శాంతి త్యాగం సేవ భావాన్ని మనకు గుర్తు చేస్తా అన్నారు ఏసు బోధనలు శాంతిని ప్రేమను కోరుకునే విధంగా ఉంటాయని శత్రువును సైతం క్షమించే గుణం కలిగి ఉండాలని ఆయన



బోధనలు ప్రపంచ మానవాళికి ఆచరణీయమన్నారు ఏసుప్రభు కృపతో ప్రజలు అంత ఆనందంగా ఉండాలని తెలంగాణ రాష్ట్రం అభివృద్ధి పథంలో సాగాలని ప్రార్థిస్తున్నట్లు ఎమ్మెల్యే వీరేశం అన్నారు ఈ కార్యక్రమంలో మున్సిపాలిటీ చైర్మన్ చెవుగోని రజిత శ్రీనివాస్ గౌడ్ టి పి సి సి మేనిఫెస్టో కమిటీ మెంబర్ చామల శ్రీనివాస్ కౌన్సిలర్లు గాజుల సుకన్య శ్రీనివాస్ వీరు శ్రీనివాస్ లింగాల వెంకన్న నాయకులు క్రైస్తవ సోదరులు తదితరులు పాల్గొన్నారుఈ కార్యక్రమంలో మున్సిపాలిటీ చైర్మన్ చెవుగోని రజిత శ్రీనివాస్, గిశిదిది మెనీఫెస్టో కమిటీ మెంబర్ చామల శ్రీనివాస్,స్థానిక కౌన్సిలర్లు, నాయకులు, క్రైస్తవ సోదరులు తదితరులు పాల్గొన్నారు..




# ప్రజల నమ్మకమే మన బలం..

## అభివృద్దే లక్ష్యంగా ముందుకు సాగాలి



**నార్కెట్పల్లి ప్రభాతవార్త డిసెంబర్ 25** ప్రజల నమ్మకమే మన బలంగా భావించి వారి అభివృద్ధి లక్ష్యంగా ముందుకు సాగాలని, ప్రజాక్షేత్రంలో వారి సమస్యలను పరిష్కరిస్తూ మనపై ఉంచిన నమ్మకాన్ని నిలబెట్టుకోవాలని నకిరేకల్ శాసనసభ్యులు వేముల వీరేశం, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు బత్తుల ఉషయ్య అన్నారు. గురువారం స్థానిక సంస్థల ఎన్నికల్లో గెలుపు సాధించిన మండలంలోని ఎనుగుల దొరి గ్రామ కాంగ్రెస్ పార్టీ పాలకమండలి సభ్యులు ఉప సర్పంచ్,వార్డు సభ్యులు, గ్రామ శాఖ నాయకులు, సీనియర్ కాంగ్రెస్ నాయకులు వారిరువురిని మర్యాదపూర్వకంగా కలుసుకొని శాలువాలతో ఘనంగా సన్మానించి ఎన్నికల సమయంలో మద్దతు ఇచ్చి గెలిపించినందుకు కృతజ్ఞతలు తెలిపారు.వారి నాయకత్వంలో గ్రామ అభివృద్ధి కోసం ముందుకు సాగుతామని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో



మాజీ వైస్ ఎంపీపీ సిగ విష్ణు ,ఏనుగుల దోరి గ్రామ ఉపసర్పంచ్ పులిజాల స్రవంతి నర్సింగ్ రావు ,వార్డ్ మెంబర్స్, పన్నాల దయాకర్ రెడ్డి, పన్నాల గోపాల్ రెడ్డి, సోషల్ మీడియా కోఆర్డినేటర్ పులిజాల రవికుమార్, మాజీ డైరెక్టర్ పన్నాల కృష్ణారెడ్డి, పన్నాల యాదగిరి రెడ్డి, పన్నాల లచ్చి రెడ్డి, బిక్షం రెడ్డి, మల్లారెడ్డి, నర్సిరెడ్డి రెడ్డి, ఉపేందర్ రెడ్డి, మద్ది నర్సిరెడ్డి, గోపాల్ రెడ్డి, భైరోజు సతీష్, మేడి సురేష్, సుక్క శంకర్, పెంటమల్ల యాదగిరి, కల్లుకూరి గణేష్, మహేశ్వరం కృష్ణయ్య,గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

ప్రజల ఆశలే మా అజెండా – నాయకత్వమే మా బలంస్థానిక సంస్థల ఎన్నికల్లో.. ఏనుగుల దోరి గ్రామ కాంగ్రెస్ పార్టీ తరఫున ఘన విజయం సాధించిన ఉప సర్పంచ్, వార్డ్ మెంబర్లు, మరియు సీనియర్ కాంగ్రెస్ నాయకులుఈరోజు మన ప్రియతమ నాయకులు నకిరేకల్ శాసనసభ్యులు శ్రీ వేముల వీరేశం అన్న గారినీ మరియు కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు శ్రీ బత్తుల ఉషయ్య గారిని మర్యాదపూర్వకంగా కలసి ఆశీర్వాదాలు తీసుకోవడం జరిగింది. వీరేశం అన్న గారి నాయకత్వంలో ఉషన్న గారి మార్గదర్శకత్వంతో గ్రామాభివృద్ధి కోసం కలిసి ముందుకు సాగుతాం.

# పౌష్టికాహారం పిల్లల అధికారం

నార్కెట్పల్లి ప్రభాతవార్త డిసెంబర్ 25



శరీరానికి ఉపయోగపడేటువంటి అవసరమైనటువంటి పౌష్టిక ఆహారం ప్రతి పిల్లవాడి అధికారం అని అక్కెనపల్లి మండల ప్రజా పరిషత్ పాఠశాల ప్రధానోపాధ్యాయులు అన్నారు. బుధవారం పాఠశాలలో ఏర్పాటు చేసిన పోషక ఆహారోత్సవంలో భాగంగా విద్యార్థులు వారి తండ్రులు ఎంతో ఉత్సాహంగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ శరీరానికి శక్తినిచ్చే పౌష్టిక ఆహారాలను గురించి వారికి వివరించారు.ప్రతి ఒక్కరు కూడా తమ పిల్లలకు సరైన ఆహారాన్ని అందించాలని,జంక్ ఫుడ్స్ అలవాటు చేయకూడదని, పిల్లల ఆరోగ్యం తల్లిదండ్రుల చేతుల్లోనే ఉంటుందని అవగాహన కల్పించారు. కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు,విద్యార్థిని విద్యార్థులు,తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# వండర్ బుక్ రికార్డు హోల్డర్‌ను అభినందించిన కవిత

నార్కెట్పల్లి ప్రభాతవార్త డిసెంబర్ 25



క్లిష్టమైన గణిత సమస్యలను అతి తక్కువ సమయంలో జవాబులు ఇచ్చి ఓల్డ్ రికార్డ్ లో స్థానం ఎంచుకున్న ఏడు సంవత్సరాల అబాకస్ మాస్టర్ మైండ్ ఆల్ ఇండియా రికార్డ్ హోల్డర్ తిరుపతి రిత్విక్ రెడ్డిని తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత అభినందించారు. బాబు తల్లిదండ్రులు శివ ప్రసాద్ లక్ష్మీ లను అభినందిస్తూ వండర్ బుక్ ఆఫ్ రికార్డును రిత్విక్ రెడ్డికి అందజేసి శుభాకాంక్షలు అభినందనలు తెలిపారు. రిత్విక్ రెడ్డిని అభినందించినందుకు కృతజ్ఞతలు తెలిపారు నకిరేకల్ జాగృతి టీజీ లింగం గౌడ్. కార్యక్రమంలో నవనీత, పారేపల్లి వెంకట్, శృతి, గీత,సుజితారావు, రామ్,కోటి తదితరులు పాల్గొన్నారు.

# పూర్వ విద్యార్థి మిత్రుల ఆర్థిక సహాయం

కట్టంగూర్, డిసెంబర్ 25, ప్రభాతవార్త,



మండల కేంద్రంలోని సాందీపని ఉన్నత పాఠశాలలోని 2005 2006 బ్యాచ్ నకు పదవ తరగతి పూర్వ విద్యార్థిని కనగల్ మండలం లోని పొనుగోడు గ్రామానికి చెందిన బంటు సంధ్యారాణి భర్త యాకాలపు విజయ్ కుమార్ రెండు రోజుల క్రితం అనారోగ్యంతో మృతి చెందడంతో ఆ బ్యాచ్ నకు చెందిన పూర్వ విద్యార్థులు రూ.61వేలను సేకరించి వారి కుటుంబా నికి అందజేశారు. ఈ కార్యక్రమంలో మన్నెం వెంకటేష్, బత్తిని నాగరాజు గౌడ్, పెద్ది సతీష్, యరకాల వేణు, డాక్టర్ బంటు యాదయ్య తదితరులు పాల్గొన్నారు.

# కట్టంగూర్ సర్పంచ్‌ను అభినందించిన మంత్రి కోమటిరెడ్డి

కట్టంగూర్, డిసెంబర్ 25, ప్రభాతవార్త,

కట్టంగూర్ మేజర్ గ్రామ పంచాయతి సర్పంచ్ గా ఎన్నికైన ముక్కాముల



శ్యామల శేఖర్ ను ఇతర వార్డు సభ్యులు ఏకుల సుజాత సైదులు, పులకరం శ్రీనులను తెలంగాణ రాష్ట్ర రోడ్లు, భవనాల, సినిమాఫోటోగ్రఫీ మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి ని గురువారం మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి కట్టంగూర్ మేజర్ గ్రామపంచాయతీ సర్పంచ్ ముక్కామల శ్యామల శేఖర్ ను , వార్డు సభ్యులను సన్మానించారు. ఈ కార్యక్రమంలో టీపీసీసీ డెలిగేట్ సుంకరబోయిన నర్సింహ యాదవ్, కట్టంగూర్ పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు చెరుకు యాదగిరి, మాజీ ఎంపీటీసీ గట్టిగొర్ల సత్తయ్య, కట్టంగూర్ మండల ఓబీసీ సెల్ అధ్యక్షులు బొడ్డుపల్లి సైదులు, నల్గొండ జిల్లా మహిళ కాంగ్రెస్ ఉపాధ్యక్షురాలు బొడ్డుపల్లి జానకమ్మ, బండ జ్యోతి, కట్టంగూర్ మండల మహిళ అధ్యక్షురాలు మేడి ఈశ్వరమ్మ, దోరేపల్లి పద్మ, కట్టంగూర్ మండల కాంగ్రెస్ పార్టీ యువజన నాయకులు మేడి విజయ్ కుమార్, యరకల లక్ష్మణ్ గౌడ్, ఊట్కూరి రాజశేఖర్, మాతంగి నాగార్జున, ఊట్కూరి సాయి తదితరులు పాల్గొన్నారు.

# వాజ్పేయికి ఘన నివాళులు అర్పించిన బిజెపి నాయకులు

**చిట్యాల, డిసెంబర్ 25, ప్రభాతవార్త** భారత మాజీ ప్రధాని భారతరత్న అటల్ బిహారీ వాజ్పేయి జయంతి సందర్భంగా బిజెపి నాయకులు ఆయనకు ఘన నివాళులర్పించారు. పార్టీ పట్టణ అధ్యక్షుడు గుండాల నరేష్ గౌడ్ వాజ్పేయి చిత్రపటానికి పూలమాలలు వేసి దేశానికి ఆయన చేసిన సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో పట్టణ ప్రధాన కార్యదర్శి సుంచు శ్రీనివాస్, ఎస్సీ మోర్చా రాష్ట్ర కార్యదర్శి మాస శ్రీనివాస్, చికిలంమెట్ల అశోక్, పల్లె వెంకన్న గౌడ్, కూరెళ్ల శ్రీనివాస్, జయారపు రామకృష్ణ, గంజి గోవర్ధన్, ఈడుదుల మల్లేష్, జోగు శేఖర్, పాల రవివర్మ, కన్నబోయిన మురళి, దామరోజు నాగరాజు, కన్నెబోయిన హరికృష్ణ తదితరులున్నారు.



# పరస్పరం స్నేహభావంతో పనిచేయాలి

## గ్రామ అభివృద్ధికి కృషి చేయాలి ముప్పిడి మారయ్య

**నార్కట్ పల్లి, ప్రభాతవార్త డిసెంబర్ 25** ప్రజల తీర్పు మేరకు ప్రమాణ స్వీకారం చేస్తున్న నూతన పాలకవర్గ సర్పంచ్, ఉపసర్పంచ్, మరియు వార్డు సభ్యులు, ప్రమాణ స్వీకారం చేసిన విదంగా ప్రజలకు అండ దండగా ఉండి గ్రామానికి అన్ని విధాలా అభివృద్ధి పనులు చేయాలని కోరుకున్నారు ఇండిపెండెంట్ సర్పంచ్ అభ్యర్థిగా పోటీ చేసిన ముప్పిడి మారయ్య . ఎన్నికల్లో ఓడిన సర్పంచ్ అభ్యర్థి, వార్డు మెంబర్లను కలుపు కొని పనిచేయాల్సిందిగా హృదయ పూర్వక శుభాకాంక్షలు తెలిపారు. అందరూ కలిసి ప్రజల సమస్యలు పరిష్కరించేందుకు సామరస్యంగా పనిచేయాలని అన్నారు.



# యేసుక్రీస్తు బోధనలు ప్రేమ,శాంతి,సేవా భావాన్ని మనకు గుర్తుచేస్తాయి

డిసెంబర్ నెల తెలంగాణ ప్రజలకు సంతోషాన్ని నింపిన నె
డిసెంబర్ 9 తెలంగాణ ప్రకటన చేసిన రోజు..
తెలంగాణ ఇచ్చిన తల్లి సోనియా గాంధీ పుట్టిన రోజు
సీఎం రేవంత్ రెడ్డి నాయకత్వంలో ప్రభుత్వం అన్ని వర్గాల ప్రజల
సంక్షేమం కోసం పనిచేస్తున్నది
యేసు ప్రభువు కృపతో ప్రజలు అంతా ఆనందంగా
ఉండాలని,తెలంగాణ రాష్ట్రం అభివృద్ధి పథంలో
సాగాలని ప్రార్థిస్తున్న
నల్లగొండ క్రిస్మస్ వేడుకల్లో మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి



**నల్లగొండ .ప్రభాతవార్త. డిసెంబర్. 25** క్రిస్మస్ పర్వదినం పురస్కరించుకుని నల్లగొండ పట్టణంలోని క్లాక్ టవర్ సెంటర్లోనీ పురాతన సేయింటినరీ బాప్టిస్ట్ చర్చిలో జరిగిన క్రిస్మస్ వేడుకలలో రాష్ట్ర రోడ్లు భవనాలు, సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి కోమటి రెడ్డి వెంకట్ రెడ్డి పాల్గొన్నారు. కేక్ కట్ చేసి క్రిస్మస్ సంబరాల్లో పాల్గొన్న మంత్రి,ప్రజలంతా సుభిక్షంగా ఉండాలని ప్రత్యేక ప్రార్థనలు చేశారు. ఈ సందర్భంగా మంత్రి కోమటి రెడ్డి వెంకట్ రెడ్డి మీడియాతో మాట్లాడుతూ. యేసు క్రీస్తు జన్మదినం సందర్భంగా క్రైస్తవ సోదర,సోదరీమణులకు క్రిస్మస్ శుభాకాంక్షలు తెలిపారు. పురాతన సేయింటినరీ బాప్టిస్ట్ చర్చిలో క్రిస్మస్ సెలబ్రేషన్స్ లో వేలాది మందితో కలిసి పాల్గొనడం ఎంతో సంతోషంగా ఉందన్నారు. యేసుక్రీస్తు బోధనలు ప్రేమ, శాంతి,త్యాగం,సేవా భావాన్ని మనకు గుర్తుచేస్తాయన్నారు. మిషనరీలు, హాస్పిటల్స్ సేవా భావంలో క్రైస్తవులు ముందుంటారన్నారు. యేసు బోధనలు శాంతిని,ప్రేమను కోరుకునే విధంగా ఉంటాయని,శత్రువును సైతం క్షమించే గుణం కలిగి ఉండాలనే ఆయన బోధనలు ప్రపంచ మానవాళికి ఆచరణీయం అన్నారు.డిసెంబర్ నెల అంటే తెలంగాణ ప్రజలకు సంతోషాన్ని నింపిన నెల అని,డిసెంబర్ 9 తెలంగాణ ప్రకటన చేసిన రోజు..తెలంగాణ ఇచ్చిన తల్లి సోనియా గాంధీ పుట్టిన రోజు ఒకే రోజు కావడం మన అదృష్టమన్నారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడి పదేళ్ల తర్వాత ప్రజా ప్రభుత్వం అధికారంలోకి వచ్చినా.. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో అన్ని వర్గాల ప్రజల సంక్షేమం కోసం పనిచేస్తున్నామని అన్నారు. ఇందిరమ్మ ఇళ్లు, సన్న బియ్యం లాంటి మానవీయ కోణంలో పథకాలు అమలు చేస్తున్నామని తెలిపారు. రాష్ట్ర ఆర్థిక పరిస్థితి అంతంత మాత్రంగా ఉన్న..ముఖ్యమంత్రి, మంత్రులం సమష్టిగా పనిచేస్తూ..రాష్ట్రాన్ని రెండేళ్లుగా క్రమంగా గాడిన పెడుతున్నామని అన్నారు. యేసు ప్రభువు కృపతో ప్రజలు అంతా ఆనందంగా ఉండాలని,తెలంగాణ రాష్ట్రం అభివృద్ధి పథంలో సాగాలని ప్రార్థిస్తున్నట్లు మంత్రి పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో నల్గొండ పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు గుమ్ముల మోహన్ రెడ్డి, మాజీ మున్సిపల్ చైర్మన్ బురి శ్రీనివాస్ రెడ్డి, వైస్ చైర్మన్ అబ్బగోని రమేష్ గౌడ్, మార్కెట్ కమిటీ చైర్మన్ జూకురి రమేష్, మాజీ డిసిసిబి డైరెక్టర్ పాశం సంపత్ రెడ్డి, కనగల్ మాజీ జెడ్పిటిసి నర్సింగ్ శ్రీనివాస్ గౌడ్, విలియమ్స్, క్రిస్టోఫర్, పసల శౌరయ్య, ప్రవీణ్, ఆనంద్ ప్రసాద్, పలువురు మాజీ కౌన్సిలర్లు, కాంగ్రెస్ పార్టీ, యూత్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు

# నిబంధనలకు విరుద్ధంగా సోలార్ స్తంభాలు

వాహనదారులకు ఇక్కట్లు ...
ఆర్ అండ్ బి నిబంధనలకు తూట్లు ...
వింజమూరు రవి



**చింతపల్లి డిసెంబరు 25 ప్రభాత వార్త :** మండల పరిధిలోని వర్కాల గ్రామానికి వెళ్లే ఆర్ అండ్ బి రోడ్డు నిబంధనల ప్రకారం 66 ఫీట్లకు. రోడ్ సెంటర్ నుండి 33 ఫీట్లు దాని పరిధి ఉంటుంది. వర్కాల గ్రామానికి వెళ్లే దారి పక్కన సోలార్ ప్లాంట్ ఏర్పాటు చేస్తుండ డంతో వర్కాల సోలార్ ప్లాంట్ నుండి చింతపల్లి సబ్ స్టేషన్ కు వెళ్లవలసిన సోలార్ విద్యుత్తు స్తంభాలు నిబంధనలకు విరుద్ధంగా రోడ్డుకు అతి సమీపంలో ఏర్పాటు చేశారని, వెంటనే స్తంభాలను తొలగించి ఆర్ అండ్ బి నిబంధనల ప్రకారం ఏర్పాటు చేయాలని వర్కాల గ్రామ ప్రజలు, బి ఆర్ ఎస్ మండల ప్రధాన కార్యదర్శి, వర్కాల మాజీ సర్పంచ్ వింజమూరు రవి గురువారం నిరసన వ్యక్తం చేస్తూ ఆరోపిస్తున్నారు. నిబంధనలకు విరుద్ధంగా ఏర్పాటు చేసిన సోలార్ విద్యుత్ స్తంభాలను తక్షణమే తొలగించి రోడ్డు సెంటర్ నుండి 33 ఫీట్ల ఆవల ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు.సోలార్ విద్యుత్ స్తంభాలు ఏర్పాటు చేయడానికి అనుమతులు తీసుకోకుండా రోడ్డు వెంబడి భారీ వృక్షాలను కూడా తొలగించారని,ఇరిగేషన్ వారిని సంప్రదించకుండా చెరువు కట్టకు స్తంభాలు నాటారని అన్నారు. రోడ్డు వెడల్పుకు అవకాశం లేకుండా, ప్రతి సంవత్సరం జరిగే అమ్మవారి జాతరకు వాహనాల రాకపోకలకు చాలా ఇబ్బందిగా మారి ప్రమాదం జరిగే అవకాశం ఉందని గ్రామ ప్రజలు, యువకులు ఎన్నిసార్లు విన్నవించినా స్తంభాలు ఏర్పాటు చేశారని ఆరోపిస్తున్నారు. తక్షణమే స్తంభాల తొలగించి సెట్ బ్యాక్ తీసుకొని 33 ఫీట్ల వద్ద ఆర్ అండ్ బి నిబంధనకు అనుగుణంగా నాటాలని గ్రామ ప్రజలు ఆరోపిస్తున్నారు. ఇలా స్తంభాలు ఎలా నాటారని సోలార్ యాజమాన్యాన్ని అడగగా గ్రామ ప్రజలకు, అధికారులకు, మాజి గ్రామ సర్పంచ్ కు డబ్బులు ఇచ్చి మేనేజ్ చేసామని చెబుతున్నారని ఆరోపిస్తున్నారు. ఈ విషయమై ఆర్ అండ్ బి ఏఈ భాస్కర్ ను వివరణ కోరగా సాయిబాబా సోలార్ ప్లాంట్ వారికి సోలార్ స్తంభాలు నాటడానికి ఎటువంటి అనుమతులు ఇవ్వలేదని స్పష్టం చేశారు. అదేవిధంగా ఇరిగేషన్ డి ఈ సతీష్ ను వివరణ కోరగా మాకు ఎటువంటి దరఖాస్తులు రాలేదని అనుమతులు అసలే ఇవ్వలేదని, ఈ విషయంపై స్తంభాలు ఏర్పాటు చేయొద్దని వారించినా వినలేదని స్పష్టం చేశారు. ఫారెస్ట్ అధికారుల సంప్రదించ కుండానే భారీ వృక్షాలను తొలగించారని నిబంధనలకు విరుద్ధంగా సోలార్ స్తంభాలు ఏర్పాటు చేసినటువంటి సోలార్ యాజమాన్యంపై తక్షణమే తగిన చర్యలు తీసుకోవాలని ఆరోపించారు. స్తంభాలు తొలగించకపోతే సోలార్ ప్లాంట్ వద్ద గ్రామ ప్రజలతో ధర్నా తప్పదని మాజీ సర్పంచ్ వింజమూరు రవి స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో.. వింజమూరు అబ్బాయ్య, రామ కృష్ణ, విజయ్, విజయ్ కుమార్, శేఖర్, శివ, వెంకటేష్,ఇద్దయ్య, వరికుప్పల నరసింహా, కృష్ణయ్య, సాయికుమార్,రాజశేఖర్,శంకర్, తదితరులు పాల్గొన్నారు..

# ఘనంగా క్రిస్టమస్ వేడుకలు



**చింతపల్లి డిశంబరు 25ప్రభాత వార్త :**

మండల పరిధిలోని కిష్టరాయినీపల్లి గ్రామంలో క్రిస్టమస్ వేడుకలు గురువారం భక్తిశ్రద్ధలతో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి గ్రామ సర్పంచ్ గోడట్టి సంతోష రమేష్ యాదవ్ పాల్గొని మాట్లాడుతూ.. క్రైస్తవ సోదరులకు క్రిస్టమస్ శుభాకాంక్షలు తెలియజేస్తూ, గ్రామంలో ఐక్యత, సోదరభావం, శాంతి మరింత బలపడాలని ఆకాంక్షించారు.ఈ సందర్భంగా క్రైస్తవ సోదరులు నూతన సర్పంచ్, ఉప సర్పంచు లను శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ అయితగోని యాదయ్య , గ్రామ శాఖ అధ్యక్షుడు బాలగోని వెంకటయ్య,సంఘం సభ్యులు చింతపల్లి మండలం యూత్ కాంగ్రెస్ వైస్ ప్రెసిడెంట్ ఆవుల రమేష్, అనిమల్ల లాబాను , ఆవుల సుందరయ్య , ఆవుల లాలయ్య , ఆవుల ప్రభాకర్, నిమ్మల సురేష్, ఆవుల సమ్మెలు, ఆవుల రాత్నయ్య , ఆవుల ప్రేమ కుమార్ , ఆవుల కిరణ్ , జక్కుల ఆంజనేయులు,తదితరులు పాల్గొన్నారు.




# యేసుక్రీస్తు జననం ప్రేమ శాంతి సేవ భావానికి ప్రతీక

పాస్టర్ తిమోతి



**తిప్పర్తి డిసెంబర్ 25: ప్రభాత వార్త** తిప్పర్తి మండల కేంద్రంలోని సెయింట్ తోమస్ బిలీవర్స్ ఈస్టన్ చర్చ్ లో క్రిస్మస్ వేడుకలు భక్తి శ్రద్ధలతో, ఆనందోత్సాహాలతో నిర్వహించబడ్డాయి. చర్చ్ సముదాయంతో పాటు పరిసర ప్రాంతాల నుండి వచ్చిన విశ్వాసులతో పెద్ద సంఖ్యలో పాల్గొని చిన్నారుల సాంస్కృతిక కార్యక్రమాలు, యేసు జనన నాటిక, కీర్తనలు భక్తులకు ఆధ్యాత్మిక ఆనందాన్ని అందించాయి. మరియు ఈ యొక్క సందర్భముగా రెవ.ఫాధర్.తిమోతి గారు విధవరాండ్రకు చీరలు పంపిణీ చేసిన్నారు. ఈ సందర్భంగా రెవ.ఫాధర్ తిమోతి చిలక గారు క్రిస్మస్ సందేశం అందిస్తూ

# ఘనంగా క్రిస్మస్ వేడుకలు

తిప్పర్తి డిసెంబర్ 25 ప్రభాతవార్త



క్రిస్మస్ పర్వదినాన సీయోను ప్రార్థన మందిరంలో శిలార్మేగూడెం క్రిస్మస్ వేడుకలు ఘనంగా జరుపుకొని క్రీస్తు సందేశాన్ని బ్రదర్ ఆర్ పిలిప్ రాజు, రెవరెండ్ ఆర్ బర్నబాస్ ఎచ్చేజ్ క్రిస్మస్ పర్వదినాన క్రీస్తు పుట్టిన దినమును ప్రపంచానికి ప్రేమను పంచడమే క్రిస్మస్ అసలైన సందేశం ఈ పండగ ప్రతి ఒక్క వ్యక్తి జీవితంలో మధుర జ్ఞాపకాలను గుర్తు చేసుకొని జీవిత మార్గాలను ప్రేమతో నడుచుకోవాలని శాంతి యుతంగా జీవించాలని పాస్టర్లు ప్రసంగించారు ఈ సందర్భంగా పేదవారికి 25 మందికి బట్టల పంపిణీ తిప్పర్తి పోలీస్ సబ్ ఇన్స్పెక్టర్ శంకర్ తదితరులు పాల్గొన్నారు.

# కొంగ రామచంద్రం మృతి బాధాకరం...

మద్రు పాండురంగారావు



**చింతపల్లి డిశంబరు 25 ప్రభాత వార్త:** మండల పరిధిలోని తీదేడు (వెంకటంపేట) గ్రామానికి చెందిన కొంగ రామచంద్రమ్ ఇటీవల అనారోగ్యంతో మృతి చెందారు. మృతుడి కుటుంబ సభ్యులను గురువారం మద్రు పాండురంగరావు పరామర్శించి మృతుడి భార్య కొంగ నర్సమ్మ కు వెయ్యి రూపాయలు,25 కిలోల బియ్యం ను ఆర్థిక సహాయం అంద జేసారు..గ్రామంలో ఎవ్వరు చనిపోయిన కూడా ఈవిదంగా ఆర్థిక సహాయం చేస్తు గ్రామ ప్రజల మన్నలను పొందుతున్నారు... ఈకార్యక్రమంలో మాజీ సర్పంచ్ దాసరి శ్రీనివాస్ యాదవ్,మద్రు మీనారావు, కాయితి శ్రీనివాస్ రెడ్డి, రెడ్డి చంద్రయ్య,ఉడుత లింగయ్య,సందే రాజయ్య,పల్లెటి నర్సింహా,సందే లక్ష్మయ్య,సందే బిక్షం,సందే నర్సింహా,వెంకట్,వంకేశ్వరం పుల్లమ్మ,వంశీ,సందే కిరణ్,తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా అటల్ బిహారీ వాజ్ పేయి జయంతి వేడుకలు

**బీబీనగర్, డిసెంబర్ 25 ప్రభాతవార్త:**

దివంగత మాజీ ప్రధానమంత్రి అటల్ బిహారీ వాజ్ పేయి 101 జయంతి వేడుకలను మండలంలో ఘనంగా నిర్వహించారు. మండల కేంద్రంలోని పోచంపల్లి చౌరస్తా వద్ద బిజెపి మండల పార్టీ అధ్యక్షులు భువనగిరి సదానందం గౌడ్ ఆధ్వర్యంలో వాజ్ పేయి చిత్రపటానికి పూలమాలలు వేసి వాళ్ళ అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశ ప్రగతికి పటిష్టా పునాదులు వేసి మోలిక వసతులు నిర్మాణానికి అత్యధిక ప్రాథమిక సుపరిపాలనకు పర్యాయపదములుగా మారిన మాజీ ప్రధాని భారతరత్న దివంగత అటల్ బిహారీ వాజ్ పేయి కి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో బిజెపి రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు బోయపల్లి గోపాల్ రెడ్డి, జిల్లా కౌన్సిల్ సభ్యులు ఇంజమూరి ప్రభాకర్, అన్నం పట్ల ఉపసర్పంచ్ కసాగోని



భాస్కర్ గౌడ్, నాయకులు భువనగిరి స్వామి గౌడ్, కొలను లక్ష్మారెడ్డి, గాదే లింగారెడ్డి, సురకంటి జంగారెడ్డి, మండల ఉపాధ్యక్షులు అప్పిరెడ్డి శ్రీధర్ రెడ్డి, మండల ప్రధాన కార్యదర్శి కాసుల శ్రీకాంత్ గౌడ్, మండల కార్యదర్శి గాడి రమేష్, పంజాల ప్రవీణ్ గౌడ్, బానోత్ బుచ్చ నాయక్, ఎరుకల యాదగిరి గౌడ్, ఎరుకల సుదర్శన్ గౌడ్, బిట్ల రవి, కసగొని వంశీ గౌడ్, ఆకుల అఖిల్, అప్పిరెడ్డి సురేష్ రెడ్డి, పంజాల వంశి గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## వార్డు సభ్యుల ప్రమాణ స్వీకారం లో పాల్గొన్న జైపాల్ రెడ్డి

**బీబీనగర్, డిసెంబర్ 25 ప్రభాతవార్త:**

మండలంలోని రాఘవాపురం గ్రామ వార్డు సభ్యుల ప్రమాణస్వీకారం కార్యక్రమంలో మాజీ రైతు బంధు సమితి మండల అధ్యక్షులు బొక్క జైపాల్ రెడ్డి బీఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు రాచమల్ల శ్రీనివాసులు గురువారం పాల్గొన్నారు. ఈ సందర్భంగా వార్డ్ సభ్యులకు అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ దొంతి రెడ్డి జంగారెడ్డి, నాయకులు బండారు శంకరయ్య గౌడ్ వార్డు సభ్యులు జక్కి నగేష్, దొంతి రెడ్డి రాజశేఖర్ రెడ్డి, బండారి అశ్విని, రాఘవేందర్ గౌడ్, బుయ్య పాండుగౌడ్, గుంటుమీది



విజయ రవి, దొంతి రెడ్డి శ్రీనివాసరెడ్డి, బుయ్యా కిషోర్ గౌడ్, గుంటుమీది అండాలు అశోక్, అశోక్ గౌడ్, రంగయ్య గౌడ్, రమేష్, పరశురాం, బసవరాజ్ గౌడ్, జగదీష్ జంగయ్య గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# వాజ్పేయి ఆశయ సాధనకు కృషి చేయాలి

**రామన్నపేట, డిసెంబర్ 25 ప్రభాతవా**

మాజీ ప్రధాని, భారతరత్న, దివంగత అటల్ బిహారీ వాజ్పేయి ఆశయ సాధనకు ప్రతి ఒక్కరు పని చేయాలని మాజీ సింగిల్ విండో డైరెక్టర్, మాజీ ఎంపీటీసీ కన్నెకంటి వెంకటేశ్వరా చారి పిలుపునిచ్చారు. అటల్ బిహారీ వాజ్పేయి 101వ జయంతిని మునిపంపుల బీజేపీ గ్రామశాఖ ఆధ్వర్యంలో గురువారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన వాజ్పేయి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం మాట్లాడుతూ. పరిస్థితిలు మారినా వ్యక్తిత్వం చంపుకోకుండా నిలబడిన గొప్ప మహానేత అని గుర్తు చేశారు. అవకాశం కోసం రంగులు మార్చకుండా విలువలతో కూడిన రాజకీయం చేసిన గొప్ప నాయకుడు ఆయన అని కొనియాడారు. ప్రస్తుత రాజకీయాలు అందుకు విరుద్ధంగా ఉన్నాయని వివరించారు. అధికారం కోసం విలువలు మారుస్తున్న నాయకులకు కరదీపిక లాంటి గొప్ప వ్యక్తి అని, శత్రువులు సైతం శభాష్ అనే గొప్ప నాయకుడుని, పదవి కోసం పాకులాడకుండా ప్రధాని పదవిని సైతం తృణప్రాయంగా వదిలేసిన బీజేపీ శిఖర సమానుడని వివరించారు. ఆయన నేటి యువతకు ఆదర్శనీయుడని



కొనియాడారు. ఈ కార్యక్రమంలో నాయకులు దోగిపర్తి భాస్కర్, ఏలూరు రవి, వార్డు మెంబర్స్ యాదాసు లక్ష్మణ్ ,గుంటోజు కృష్ణమాచారి ,కొమ్ము యాదయ్య, గుండల అంజయ్య, కోడారి వెంకటేష్ ,చోల్లేటి చంద్రశేఖర్ చారి ,శ్రీనివాస్, బేతి శ్రీనివాస్, గంజి రాధాకిషన్, బూడిద కిరణ్, మామిండ్ల కృష్ణ ,కర్నాటి నరేష్ నేత, ఆదొండ హరినాథ్, తెల్కలపల్లి గిరి, బూడిద కిషన్, పాలల సురేష్ తదితరులు పాల్గొన్నారు

## పనితీరు నచ్చి కాంగ్రెస్ లో చేరికలు

.భువనగిరి శాసనసభ్యులు కుంభం అనిల్ కుమార్ రెడ్డి.

**వలిగొండ డిసెంబర్ 25 ప్రభాతవార్త:**

ప్రజాపాలన పనితీరు నచ్చి నూతన వార్డు మెంబర్లు స్వచ్ఛందంగా కాంగ్రెస్ లో చేరుతున్నారని భువనగిరి శాసనసభ్యులు కుంభం అనిల్ కుమార్ రెడ్డి అన్నారు. గురువారం భువనగిరిలోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో వలిగొండ మండలం దాసిరెడ్డిగూడెం గ్రామానికి చెందిన బిజెపి గ్రామ శాఖ అధ్యక్షుడు దంతూరి పరమేష్ గౌడ్ నూతనంగా ఎన్నుకోబడిన బిజెపి వార్డు మెంబర్లు దంతూరి జ్యోతి పరమేష్.కోనపురి అనురాధ లింగస్వామి ఆయన సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. చేరిన వారికి కండువాలు కప్పి సాధారణంగా ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పేదల సంక్షేమానికి సీఎం రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో ప్రభుత్వం కృషి చేస్తోందన్నారు. ఈ కార్యక్రమంలో వార్డు మెంబర్లు. బాలగోని నరసింహా గౌడ్ రాపోలు మల్లేశం. రాపోలు మంజుల సునీల్.



ప్రముఖ పారిశ్రామికవేత బాలగోని లక్ష్మీనారాయణ గౌడ్, కాంగ్రెస్ సీనియర్ నాయకులు రాపోలు సుదర్శన్, ఫాలోజు రాజయ్య, గోద అచ్చయ్య గౌడ్, దేవరపల్లి భూపాల్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షుడు కాటం గణేష్ గౌడ్, దాసరి శ్రీనివాస్, పులగం అంజిరెడ్డి, రాపోలు ఎల్లయ్య, దంతూరి దుర్గయ్య గౌడ్, దంతూరి మల్లయ్య గౌడ్, రాపోలు విష్ణువర్ధన్, రాపోలు అనిల్ తదితరులు పాల్గొన్నారు.

## కంచనపల్లిలో సీసీ రోడ్ పనులు ప్రారంభం

**అడ్డగూడూరు, డిసెంబర్ 25 ప్రభాతవార్త:**

మండలంలోని కంచనపల్లి గ్రామంలో రూ.5లక్షల వ్యయంతో చేపట్టిన సీసీ రోడ్ నిర్మాణ పనులను గ్రామ సర్పంచ్ చేడే అంబేద్కర్ గురువారం కమ్మగూడెం ప్రాంతంలో ప్రారంభించారు. భువనగిరి పార్లమెంట్ సభ్యులు చామల కిరణ్ కుమార్ రెడ్డి నిధుల నుంచి ఈ పనులకు మంజూరు లభించింది. ప్రమాణ స్వీకారం చేసి మూడు రోజులు కూడా కాకముందే అభివృద్ధి పనులకు శ్రీకారం చుట్టడం గ్రామ ప్రజల్లో ఆశలు రేకెత్తించింది. ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు ఎల్లంల లింగయ్య, లొడంగి విఘ్నేశ్వరి అ ఖిల్, కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు చెరుకు వెంకన్న, మాజీ సర్పంచ్



కుక్కునూరు విష్ణువర్ధన్ రెడ్డి, మాజీ ఉప సర్పంచ్ సత్తయ్య తదితరులు పాల్గొన్నారు.




## గ్రామాల సమగ్ర అభివృద్ధి లక్ష్యం

ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి కుంభం



**బీబీనగర్, డిసెంబర్ 25 ప్రభాతవార్త:**

గ్రామాల సమగ్ర అభివృద్ధి లక్ష్యంగా ముందుకు సాగుతున్నట్లు భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి పేర్కొన్నారు. మండలంలోని రాముని గుండ్ల తండా సర్పంచ్ గోపి నాయక్ తోపాటు పాలకవర్గం సభ్యులు గురువారం భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి నివాస గృహంలో కలిశారు. ఈ సందర్భంగా నూతన పాలకవర్గానికి అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ లు వార్డు సభ్యులు ఉమ్లా నాయక్, లింగ నాయక్, బాలు నాయక్, లక్ష్మణ్ నాయక్ రవి నాయక్ శ్రీనివాస్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా అటల్ బిహారీ వాజ్పేయి జయంతి ఉత్సవాలు

**భువనగిరి రూరల్ డిసెంబర్ 25 ప్రభాతవార్త:**



బిజెపి మాజీ ప్రధాని, భారతరత్న అవార్డు గ్రహీత అటల్ బిహారి వాజ్పేయి జయంతి సందర్భంగా గురువారం బిజెపి జిల్లా అధ్యక్షుడు ఊటుకూరి అశోక్ గౌడ్ ఆధ్వర్యంలో ఉత్సవాలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన బిజెపి రాష్ట్ర ఉపాధ్యక్షులు డాక్టర్ కాసం వెంకటేశ్వర్లు మాట్లాడుతూ దేశంలో అట్టడుగు వర్గాల ప్రజల కోసం శ్రమించిన మహోన్నత వ్యక్తి వాజ్పేయి అని గ్రామీణ ప్రాంతాలను అనుసంధానం చేస్తూ రోడ్లు, విద్యుత్తు, పేద విద్యార్థులకు ఉచిత విద్య అనేక సంస్కరణలతో భారత్ ప్రపంచ దేశాలతో పోటీపడుతూ దీటిగా నిలిపారని, భారతీయ జనతా పార్టీ వ్యవస్థాపకులు కోట్లాది కార్యకర్తలకు మార్గదర్శి భారతరత్న అవార్డు గ్రహీతఅని ఆయన సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా మాజీ అధ్యక్షులు పాశం భాస్కర్, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు దాసరి మల్లేశం, పడాల శ్రీనివాస్, సీనియర్ నాయకులు చందుపట్ల వెంకటేశ్వరరావు, జిల్లా ఉపాధ్యక్షులు పట్నం శ్రీనివాస్, జైనపల్లి శ్యాంసుందర్ రెడ్డి, పన్నాల చంద్రశేఖర్ రెడ్డి, కాదూరి అచ్చయ్య, జిల్లా మహిళా మోర్చా అధ్యక్షురాలు మాధురి, జిల్లా కార్యదర్శులు తడిసిన మల్లారెడ్డి, వైజయంతి, మేడి కొటేష్, పట్టణ అధ్యక్షులు రత్నపురం బలరాం, మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ మాయా దశరథ గారు , డిఎల్ఎన్ గౌడ్, పదరాజు ఉమ శంకర్, జనగామ నర్సింహా చారి, నల్లమాసు వెంకటేష్ , యువ మోర్చా జిల్లా అధ్యక్షుడు పట్నం కపిల్, జిల్లా కౌన్సిల్ మెంబెర్ కోళ్ళ భిక్షపతి, గోపాల్ రెడ్డి, మంగు నర్సింహ రావు, మీడియా కన్వీనర్ ఆకుతోట రామ కృష్ణ, చీర్క సురేష్ రెడ్డి , మేకల శ్రీనివాస్, చాంద్ పాషా, రాళ్ళబండి కృష్ణా చారి, ఉడుత భాస్కర్, ఉషాకిరణ్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి చేయండి



మిర్యాలగూడ, డిసెంబర్ 25. ప్రభాతవార్త:.

ప్రజలిచ్చిన అవకాశాన్ని అధికారం గా భావించకుండా సర్పంచి పదవిని బాధ్యతాయుతంగా నిర్వహిస్తూ ప్రజలకు అందుబాటులో ఉంటూ ప్రజా భాగస్వామ్యంతో ప్రజా సమస్యల పరిష్కారానికి ప్రజల సేవకునిగా పనిచేయాలని సీతారామాంజనేయస్వామి ఆలయ కమిటీ అధ్యక్షులు గొల్ల గోపు సాయిలుయాదవ్ అన్నారు. స్థానికంగా గురువారం కెమిస్ట్ అండ్ డ్రగ్గిస్ట్, యాదవ సంఘ నాయకులు కృష్ణ యాదవ్ ఆధ్వర్యంలో త్రిపురారం మండలం బొర్రాయిపాలెం నూతన సర్పంచ్ గా ఎన్నికైన సాయి రితిక హాస్పిటల్ నిర్వాహకులు రాయన బోయిన పుల్లయ్య యాదవ్ ను పూలమాలలు, శాలువాలతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సమాజ సేవలో భాగంగా సామాజిక బాధ్యతతో తమకు అంది వచ్చిన ఈ పదవిని ప్రజా సంక్షేమం కొరకు వినియోగించి రాజకీయాలకతీతంగా అర్హులైన పేదలందరికీ సంక్షేమ ఫలాలు అందించి నిస్వార్ధంగా సేవలందించి ప్రజా హృదయాలలో చిరస్థాయిగా చెరగని ముద్ర వేయాలన్నారు. పిన్నవయసులోనే ప్రజలిచ్చిన ఈ అవకాశాన్ని వారికి ఉపయోగపడేలా సామాజిక కార్యక్రమాలు నిర్వహించి ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించాలన్నారు. ఈ కార్యక్రమంలో మేకల శ్రీనివాస్ యాదవ్, కుర్ర లింగయ్య యాదవ్, దారం శ్రీనివాస్ యాదవ్, దొడ్డ శ్రీనివాస్ యాదవ్, గిరి యాదవ్, రాజు యాదవ్, సైదులు యాదవ్, మల్లికార్జున యాదవ్, సంపత్ యాదవ్, వెంకన్న, రామ కృష్ణ, కృష్ణారెడ్డి, సైదిరెడ్డి తదితరులున్నారు.

# వ్యాధుల బారి నుండి జీవాలను కాపాడుకోవాలి

మిర్యాలగూడ, డిసెంబర్ 25. ప్రభాతవార్త:.

వ్యవసాయ అనుబంధ రంగాల్లో ప్రధానమైన పశు సంపదలో భాగమైనా జీవాలను వ్యాధుల బారి నుండి కాపాడుకోవాలని పశుసంవర్ధక శాఖ మిర్యాలగూడ సహాయ సంచాలకులు డాక్టర్ శంకర్ రావు అన్నారు. పశుసంవర్ధక శాఖ ఆధ్వర్యంలో ఈనెల 31 వరకు నిర్వహించనున్న ఉచిత నట్టల మందుల పంపిణీ కార్యక్రమంలో భాగంగా గురువారం మిర్యాలగూడ మండలం రాయినిపాలెం, ముల్కల కాలువ, చింతపల్లి, శ్రీనివాస్ నగర్, దుబ్బా తండా గ్రామాలలో జీవాలకు ఉచిత నట్టల మందుల పంపిణీ కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గొర్రెలు మేకలలో వృద్ధి చెందే పరాన్న జీవులను నిర్మూలించి వాటి నిరుడంగా ఉంచి మాంస ఉత్పత్తికి దోహదపడేలా జీవాలను ఆరోగ్యవంతంగా పెంచుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో సుమారు 5100 జీ వాలకు నట్టల మందు తాపించినట్లు అధికారులు తెలిపారు. ఈ శిబిరాలలో పశు వైద్యులు నాయిని దుర్గా రమాదేవి, జ్ఞానేశ్వర్ ప్రసాద్, సర్పంచులు చిలక మురళి యాదవ్, మాలోత్ ఇందిరా, నాగలక్ష్మి ృ, కొండా శ్వేత జోష్ గౌడ్, ఉప



సర్పంచ్ షేక్ జానీ పాషా, గొర్రెల సహకార సంఘం అధ్యక్షులు నాగరాజు, నాయకులు బొడ్డు వెంకన్న, కుర్ర పిచ్చయ్య కుర్ర లింగయ్య భోగబోయిన వరప్రసాద్ శ్రీలోజు మట్టయ్య, పోలగాని వెంకన్న గౌడ్, జూనియర్ వెటర్నరీ అధికారి కృష్ణా నాయక్, లైవ్ స్టాక్ అసిస్టెంట్లు నాగరాజు, శ్రీకాంత్, నాగేందర్, సిబ్బంది సుభానా, అజార్, గోపాలమిత్రలు ప్రభాకర్ రెడ్డి, వెంకట్ రెడ్డి, సందీప్, హరి, అశోక్ తదితరులున్నారు.

## సొంతయింటి కల సాకారం చేసేందుకే ఇందిరమ్మ ఇండ్లు ఎమ్మెల్యే

మిర్యాలగూడ, డిసెంబర్ 25 ప్రభాతవార్త

పేదల సొంతయింటి కల సాకారం చేసేందుకే కాంగ్రెస్ ప్రభుత్వం ఇందిరమ్మ ఇండ్లు నిర్మిస్తుందని మిర్యాలగూడ ఎమ్మెల్యే బత్తుల లక్ష్మా రెడ్డి అన్నారు. దామరచర్ల మండలం దిలావర్ పూర్ గ్రామ పంచాయతీ మిట్టగూడెంలో గురువారం ఎలిజాల సైదమ్మ నూతన ఇంటిని ఎమ్మెల్యే ప్రారంభించి శిలువను బహుకరించారు. అనంతరం లబ్ధిదారులు గ్రామస్థులతో కలిసి కేక్ కట్ చేసిన ఎమ్మెల్యే, లోకరక్షకుడు ఏసుక్రీస్తు జన్మదిన సందర్భంగా ఒక పేదకుటుంబం సొంత ఇంటి కల నెరవేర్చడం చాలా సంతోషంగా ఉందని అన్నారు. ప్రజా ప్రభుత్వం అన్ని సామాజిక



వర్గాల సంక్షేమం కోసం పనిచేస్తుంది అన్నారు. ఈ కార్యక్రమంలో దిలావర్ పూర్ సర్పంచ్ బెజ్జం సాయి, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు..

## ఘనంగా క్రిస్మస్ వేడుకలు

మిర్యాలగూడ, డిసెంబర్ 25 ప్రభాతవార్త



క్రీస్తు జన్మదినోత్స వాన్ని పురస్కరించుకొని గురువారం క్రిస్టియన్లు ఘనంగా క్రిస్మస్ వేడుకలు జరుపుకున్నారు. క్రిస్మస్ సందర్భంగా ఎమ్మెల్యే బత్తుల లక్ష్మా రెడ్డి ప్రత్యేక ప్రార్ధనలు చేసి క్రీస్తు ఆరాధకులకు శుభాకాంక్షలు తెలిపారు. క్రీస్తు మార్గం ఆచరించాలని సూచించారు. ఈ సందర్భంగా పలువురు చర్చి నిర్వాహకులకు కేక్ లు ఫాస్టర్ లకు కిట్లు పంపిణి చేశారు. కార్యక్రమంలో జిల్లా కిసాన్ సెల్ అధ్యక్షుడు ముదిరెడ్డి నర్సి రెడ్డి, కొడాలి విజయ్, గడగోజు అశోక్ చారి, వేణు, జవహర్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా అటల్ బిహారి వాజ్‌పేయి జయంతి వేడుకలు

జాజిరెడ్డిగూడెం డిసెంబర్ 25 (ప్రభాత వార్త)



జాజిరెడ్డిగూడెం మండల అధ్యక్షుడు కూర శంకర్ అధ్యక్షతన అర్వపల్లి గ్రామంలో మాజీ ప్రధానమంత్రి అటల్ బిహారి వాజ్‌పేయి జయంతి వేడుకలను ఘనంగా నిర్వహి ంచారు. ఈ కార్యక్ర మానికి జాతీయ ఎస్టీ కమిషన్ చైర్మన్ హుస్సేన్ నాయక్, తుంగతుర్తి నియోజకవర్గ ఇన్‌చార్జ్ కడియం రామచంద్రయ్య ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. అలాగే జిల్లా ఉపాధ్యక్షులు మేడబోయిన యాదగిరీ, బీజేవైఎం మండల అధ్యక్షుడు జిన్నె అశ్విన్ ముదిరాజు, మండల నాయకులు కీర్తి వెంకటేశ్వర్లు, చవ్వ సురేష్ ముదిరాజు, లింగంపల్లి సైదులు, అల్వాల్ రాజు, శాగంటి నాగరాజ్ ముదిరాజు, బొడ్డు వీరేందర్ యాదవ్, పాక వీరేష్ యాదవ్, పొన్నం శ్రీనివాస్ తదితరులు పాల్గొని అటల్ బిహారి వాజ్‌పేయి దేశానికి చేసిన సేవలను స్మరించి నివాళులు అర్పించారు.

మిర్యాలగూడ వార్త



## క్రీస్తు బోధనలు ప్రపంచ మానవాళికి మార్గదర్శకం



వేములపల్ల, డిసెంబర్ 25ప్రభాత వార్త్రీస్తు బోధనలు

ప్రపంచ మానవాళికి మార్గదర్శకమని నల్గొండ జిల్లా వేములపల్లి మండలం లక్ష్మీ ృదేవిగూడెం గ్రామపంచాయతీ సర్పంచ్ ఎలికట్టి భరత్ అన్నారు క్రిస్మస్ పర్వదినం సందర్భంగా గురువారం లక్ష్మీ ృదేవిగూడెం గ్రామపంచాయతీ పరిధిలోని తాళ్ల గడ్డ ఎరకలగుట్ట లక్ష్మీ ృదేవిగూడెం పలు కాలనీలలో ఉన్నటువంటి చర్చిలకు మిర్యాలగూడ ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి అందించినటువంటి క్రిస్టమస్ కేక్ లను పంపిణీ చేసి క్రైస్తవులకు క్రిస్టమస్ శుభాకాంక్షలు తెలియజేశారు.

## యేసు చూపిన మార్గంలోనే నడవండి



మిర్యాలగూడ, డిసెంబర్ 25. ప్రభాతవార్త:.

పాపుల పాప విముక్తి కొరకు లోక రక్షకుడు ఏసుప్రభువు చెప్పిన మార్గంలోనే పయనించాలని సీనియర్ కాంగ్రెస్ నాయకులు కోడి రెక్క శౌరి అన్నారు. గురువారం ఏసుప్రభు జన్మదిన సందర్భంగా నిర్వహించుకునే క్రిస్టమస్ వేడుకల్లో భాగంగా ఆయన స్వగృహంలో విశాఖ ఫ్యాక్టరీ యాజమాన్యం వారు కస్టమర్స్ కేక్ కట్ చేశారు. ఆయన ఆధ్వర్యంలో కాకా ఫౌండేషన్ ద్వారా పట్టణంలోని ఆర్.సి.యం చర్చిలో పేదలకు దుప్పట్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన కాకా తనయుడు, రాష్ట్ర కార్మిక మంత్రి వివేక్ వెంకటస్వామి స్ఫూర్తితో తాను సామాజిక సేవ కార్యక్రమాలు చేపడుతున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో శ్రీనివాస్ రెడ్డి, నాగార్జున, కోడి రెక్క రాజేందర్, నూనె రాజరత్నం, రవి, ఇంద్రకుమార్, జోజి, నాగయ్య, కోడి రెక్క కిరణ్, ఇళయరాజా తదితరులున్నారు.

## జడ్పీ గూడెంలో ప్రత్యేక ప్రార్ధనలు

మిర్యాలగూడ, డిసెంబర్ 25 ప్రభాతవార్త

క్రిస్మస్ సందర్భంగా మండలంలోని జప్తీవీర్పగూడెం చర్చి ప్రాంగణంలో గురువారం ప్రత్యేక ప్రార్ధనలు జరిగాయి. వేడుకల్లో భాగంగా గ్రామ సర్పంచ్ అందుగుల వెంకటయ్య, ఉప సర్పంచ్ పేలపోలు శ్రీనివాస్ లు కేక్ కోసి క్రిస్మస్ శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ వంకాయలపాటి రత్నకుమారిచలపతిరావు, పేలపోలు సైదయ్య, పాస్టర్ రవి, పల్లపు ఉపేందర్, ఓ ర్సు సతీష్, మధు, వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.



## వేదమంత్రాలతో శ్రీ హనుమత్ సుదర్శన నరసింహ యజ్ఞం

నేరేడుచర్ల డిసెంబర్ 25 ప్రభాతవార్త



నేరేడుచర్ల లోని శ్రీ కోదండ రామాలయంలో ధనుర్మాస మహోత్సవాల సందర్భంగా 9వ రోజు గురువారం వేదమంత్రాలతో శ్రీ హనుమత్ సుదర్శన నరసింహ యజ్ఞాన్ని నిర్వహించారు, ఈ ఉత్సవాల సందర్భంగా ప్రతిరోజు ఆయా వ్యక్తుల జన్మ నక్షత్రము,నామ నక్షత్రము ప్రకారము ఆలయ పూజారి శ్రీ బృందావనం శ్రీరామ నరసింహ తేజ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్నారు, ధనుర్మాసంలో నెలరోజుల పాటు నిర్వహించే ఈ యజ్ఞంలో భక్తులు పాల్గొని తీర్థ ప్రసాదాలు స్వీకరిస్తున్నారు, ఈ యజ్ఞంలో ఆలయ కమిటీ చైర్మన్ కొణతం సత్యనారాయణ రెడ్డి, పులిజాల వెంకటరమణరావు, ఉప్పల కృపాకర్, చింతకుంట్ల పూర్ణ చంద్రారెడ్డి, పొనుగోటి జంగారావు, తాటికొండ వెంకటరెడ్డి, మా శెట్టి సైదయ్య, కత్తి సుధాకర్ రెడ్డి, కుంకు శ్రీనివాసరావు, ఉమ్మడి సైదిరెడ్డి, గెల్లీ లక్ష్మీనారాయణ, కొణతం విజయలక్ష్మి, పొనుగోటి శోభ,తాటికొండ సునీత, చింతకుంట్ల లక్ష్మి, వనజ, కుంకు సులోచన, మృదుల, చంద్రకళ, అరుణ తదితరులు పాల్గొన్నారు

## అభివృద్ధికి సిపిఐ ప్రతినిధులు కృషి చేయాలి

హుజూర్ నగర్ టౌన్, డిసెంబర్ 25, ప్రభాతవార్త :



స్థానిక ఎన్నికల్లో సర్పంచ్ గా వార్డు సభ్యులుగా ఎన్ని కైన సిపిఐ నాయకులు ఆయా గ్రామాల అభివృద్ధి కి కృషిచేసి తమను గెలిపించిన ప్రజల రుణం తీర్చుకోవాలని సిపిఐ పార్టీ జిల్లా కార్యదర్శి బెజవాడ వెంకటేశ్వర్లు అన్నారు. భారత కమ్యూనిస్టు పార్టీ పట్టణ, మండల కమిటీల సమావేశం గురువారం సిపిఐ పార్టీ కార్యా లయం లో నిర్వహించారు ఈ సందర్భంగా పంచాయతీ ఎన్ని కల్లో లక్క వరం, అమరవరం గ్రామాలలో వార్డు సభ్యులుగా ఎన్నికైన కందుల రమణ, రణ పంగు మాధవిలను పార్టీ సభ్యుల తో కలిసి ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లా డుతూ గెలిచిన వారు గ్రామ ప్రజలతో మమేకమై ప్రజా సమస్యల పరిష్కారం తో పాటు గ్రామ అభివృద్ధికి పాటు పడాలని సూచించారు. జిల్లాలో ఆరు గ్రామపంచాయతీలను గెలుచు కున్నామని తెలిపారు. రాష్ట్ర సమితి సభ్యులు ఎల్లావు ల రాములు మాట్లాడుతూ స భ్యులు వార్డులలో సమస్యలను పరిష్కరించి పార్టీ ప్రతిష్టను పెంచాలన్నారు. ఈ కార్యక్ర మంలో సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు కంబాల శ్రీనివాస్, పట్టణ కార్యదర్శి గుండు వెంక టేశ్వర్లు, జిల్లా కార్యవర్గ సభ్యు రాలు దేవరం మల్లేశ్వరి, జిల్లా సమితి సభ్యులు ఎల్లావుల రమేష్ దొంతగాని సత్యనారాయ ణ,కందుల వెంకటేశ్వర్లు, జడ శ్రీనివాస్ గుండా రమేష్ పట్టణ కార్య వర్గ సభ్యులు జక్కుల రమే ష్, మామిడి వెంకయ్య, జ డ వెంకన్న, సురేందర్, సుందరి పద్మ, ఎల్లావుల ఉమా, కుడితో ట్టి స్వామి, మంగయ్య, రాము లు, ముస్తఫా, పడిగ పాటి సైది రెడ్డి తదితరులు పాల్గొ న్నారు.

## క్రిస్మస్ పండగ సందర్భంగా పేదలకు దుస్తుల పంపిణి

**హుజూర్ నగర్ టౌన్, డిసెంబర్ 25, ప్రభాత వార్త:** హుజూర్ నగర్ పట్టణంలో తిలక్ నగర్ లో క్రిస్టమస్ పండగ పురస్కరించుకొని గురువారం కోల్లపూడి . చంటి. శ్రీనాథ్ కుమారుడు. చెర్రీ శ్రీమన్ పేరు మీదుగా 50 మంది నిరుపేద వృద్ధు లకు, దుస్తులు చీరలు పంపిణీ చేశారు. ఈ కార్యక్ర మంలో విక్రమ్ సతీష్. ఇషా క్, అరవింద్, అబ్రహం రా జా, వినయ్, నిఖిల్, సన్నీ తదితరులు పాల్గొన్నారు

## నట్టల నివారణతో జీవాల్లో ఎదుగుదల

పశువైద్యాధికారి ఖాజా



**హుజూర్ నగర్ రూరల్, డిసెంబర్ 25,ప్రభాతవార్త** నట్టల నివారణతో జీవాల్లో ఎదుగుదల ఉంటుందని పశువుల వైద్య అధికారి ఖాజా అన్నారు. గురువారం హుజూర్ నగర్ మండల పరిధిలోని లక్కవరం గ్రామం లో గొర్రెల కు,మేకలకు ఉచిత నట్టల నివారణ మందుల పంపిణీ కార్యక్రమాన్ని గ్రామ సర్పంచ్ గవిని లింగస్వామి ప్రారంభించారు. ఈ సందర్భంగా పశువుల వైద్యాధికారి మాట్లాడుతూ జీవాల్లో నట్టల బెడద సర్వసాధారణ మని, నేలకు దగ్గరగా మేత మేయడం వల్ల ఆ సమస్య ఉత్పన్నమవు తున్నదన్నా రు.మేత లభ్యం కానప్పుడు, పోషకాల లోపం ఏర్పడినప్పుడు, వానకాలం,అనావృష్టి సందర్భాలు, అంటు వ్యాధులు ప్రబలిన సమయాల్లో ఈ పరాన్న జీవుల బెడద అధికంగా ఉంటుందన్నారు. గొర్రెలకు, మేకలకు నట్టల నివారణ మందులు వేయడం జరిగింది అన్నారు.ఈ కార్యక్రమంలో గొర్రె,మేకల పెంపకం రైతులు పాల్గొన్నారు.

## ఘనంగా వాజ్ పేయ్ 101 వ జయంతి

నేరేడుచర్ల డిసెంబర్ 25 ప్రభాతవార్త



భారతరత్న, దివంగత మాజీ ప్రధానమంత్రి అటల్ బిహారీ వాజ్‌పేయ్ శత జయంతి , సుపరిపాలన దినోత్సవాన్ని గురువారంనేరేడుచర్ల బిజెపి కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు, ఈ సందర్భంగా వాజ్ పేయ్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు,ఈ కార్య క్రమంలో పట్టణ బిజెపిఅధ్యక్షులు కొణతం నాగిరెడ్డి, రాష్ట్ర నాయకులు బాల వెంకటేశ్వర్లు , జిల్లా కోశాధికారి తాళ్ల నరేందర్ రెడ్డి , జిల్లా నాయ కులు పార్తన బోయిన విజయ్ కుమార్ , సంకలమద్ది సత్యనారాయణరెడ్డి , పట్టణ ప్రధాన కార్యదర్శి ఏమిరెడ్డి శంకర్ రెడ్డి , నాయకులు బైరెడ్డి బక్కిరెడ్డి, బైరెడ్డి శ్రీనివాస్ రెడ్డి , ఎడవల్లి సైదిరెడ్డి , చింతలచెరువు సతీష్, దేవిరెడ్డి నాగిరెడ్డి , బుస్స విమల తదితరులు పాల్గొన్నారు

## వాసవి క్లబ్ ఉత్తమ డిస్ట్రిక్ట్ చైర్మన్‌గా లక్ష్మణ్

నేరేడుచర్ల డిసెంబర్ 25 ప్రభాతవార్త



వాసవి క్లబ్ 104ఏ డిస్ట్రిక్ట్ చైర్మన్ నేరేడుచర్లకు చెందిన కొత్తా లక్ష్మణ్ చేసిన విశేష సేవలకు ఉత్తమ డిస్ట్రిక్ట్ చైర్మన్ గా ఎంపిక కాగా మిర్యాలగూడ ఐ అండ్ ఆర్గాన్ డొనేషన్ చైర్మన్ మిట్టపల్లి విజయభాస్కరరావు, మా శెట్టి శ్రీనివాస్ లచేతుల మీదుగాఅవార్డు ప్రశంస పత్రాన్ని అందుకున్నారు. కొత్తా లక్ష్మణ్ నేరేడుచర్ల వాసవి క్లబ్ లో వివిధ హోదాలలో పనిచేసి పలు సేవలు అందించారు, ఈ సంవత్సరంసుమారు 18 మంది దాతల నుండి నేత్రాలు ఇతర ఆర్గాన్ లు సేకరించడంలో కీలకంగా వ్యవహరించినందుకు ఉత్తమ డిస్ట్రిక్ట్ చైర్మన్ అవార్డుకు ఎంపికయ్యారు. ఉత్తమ చైర్మన్ గా అవార్డు అందుకున్న లక్ష్మణ్ ను నేరేడుచర్ల మండల, పట్టణ ఆర్యవైశ్య సంఘం వాసవి వనితా క్లబ్ సభ్యులు అభినందనలు తెలిపారు.




## ఈనెల 27న కోదండ రామాలయంలో నవనీత హారతి,ఉంజల్ సేవ

నేరేడుచర్ల డిసెంబర్ 25 ప్రభాతవార్త



నేరేడుచర్ల లోని శ్రీ కోదండ రామాలయంలో ధనుర్మాస ఉత్సవాల సందర్భంగా ఈ నెల 27న శనివారం నవనీత హారతి, ఉంజల్ సేవా కార్యక్రమాలను నిర్వహిస్తున్నట్లు ఆలయ కమిటీ గురువారం తెలిపారు, ఆలయ పూజారి బృందావనం శ్రీరామ నరసింహ తేజ ఆధ్వర్యంలో శనివారం ఉదయం స్వామివారికి నవనీత (వెన్నతో) హారతి,తిరుప్పావై సేవ ,సేవా కాలం సాయంత్రం 7 గంటలకు స్వామివారి ముందు ఉన్న ముఖ మండపంలోఉత్సవమూర్తులకు ఉంజల్ సేవ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు భక్తులు అత్యధిక సంఖ్యలో పాల్గొని తీర్థప్రసాదాలు స్వీకరించి శ్రీ కోదండ రాముడి కృపకు పాత్రులు కాగలరని కోరారు

## ఘనంగా క్రిస్మస్

డిసెంబర్ 25 ప్రభాతవార్త నేరేడుచర్ల



పట్టణము, మండలంలో గురువారం క్రిస్మస్ పండుగను అత్యంత ఘనంగా జరుపుకున్నారు, నేరేడుచర్ల మున్సిపాలిటీ పరిధిలోని రామాపురం లోని రోమన్ క్యాథలిక్ చర్చిలో, మండలంలోని దిర్శించర్ల లోనిఉప్పులలేవి సెంటినరి బాప్టిస్ట్ చర్చిలో సోమవరం , పెంచికల్ దిన్న, దాచారం, తదితర గ్రామాలలో స్థానిక చర్చలలో నూతన వస్త్రాలు ధరించి ప్రత్యేక ప్రార్థనలోపాల్గొన్నారు, దిర్సించర్ల లో ఉప్పల లేవి సెంటినరీ బాప్టిస్ట్ చర్చి లో పాస్టర్ పల్లె శ్యామ్ డేవిడ్ దైవ సందేశం ఇచ్చారు, ఈ కార్యక్రములో మాజీ జెడ్ పి టి సి రాపోలు నర్సయ్య కార్యదర్శి పి రమేష్ డాక్టర్ రాపోలు కరుణాకర్ డాక్టర్ సిహెచ్ బాబు ఎం రవి పి వెంకన్న కెనాగయ్య కె వెంకన్న ఎన్ సిద్దు కె ప్రసంగి పి పెద్ద లాజర్ పి సోమయ్య తదితరులు పాల్గొన్నారు

## ఘనంగా సుధర్శనయాగ మహోత్సవం



**మేళ్ళచెరువు డిసెంబర్ 25 ప్రభాతవార్త** స్థానిక శ్రీగోదాభూనీల సమేత శ్రీవేంకటేశ్వరస్వామి ఆలయంలో శ్రీనగర్ కాలనీలో గల శ్రీదేవిభూదేవి సమేత శ్రీకళ్యాణవేంకటేశ్వరస్వామి ఆలయంలో గురువారం ధనుర్మాస ఉత్సవ 10వ రోజు కార్యక్రమాలలో భాగంగా సుధర్శనయాగమహోత్సవ కార్య క్రమాలు, అభిషేకములు, హారతులు, దైవనామస్మరన భజనలు, గుడి సేవలు, తిరుప్పావై 10వ పాషురగానం, పఠనం, కార్యక్రమాలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమాలలో సుధర్శనం ప్రసాదా చార్యులు, మోహనకృష్ణమా చార్యులు, నరగిరినాధుని రాఘవాచార్యులు, నరసింహా చార్యులు, రంగభట్టరా చార్యులు, కొంకపాక రాధా కృష్ణమూర్తి శర్మ, మృత్యుంజయశాస్త్రి, శివవిష్ణువరనశర్మ, శివ ధనుంజయశర్మ, యాతవాకిళ్ళ భానుకిరణ్‌ర్మ, నల్లాన్చక్రవర్తుల వెంకటప్రసాదాచార్యులు, చెట్లూరి వాసుదేవాచార్యులు, భట్టర్ శేషు, భారీసంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

## గొర్ల కాపర్లు ఉచిత మందుల పంపిణీ ని సద్వినియోగం చేసుకోవాలి

తుర్కపల్లి ,డిసెంబర్ 25 ప్రభాతవార్త



గొర్ల కాపర్లు గొర్రెలకు ,మేకలకు ఉచిత నట్టల నివారణ మందులను సద్వినియోగం చేసుకోవాలని సర్పంచులు కోమటిరెడ్డి సంతోష భాస్కర్ రెడ్డి, సీత రాజు లు అన్నారు. గురువారం పశుసంవర్ధక శాఖ ఆధ్వర్యంలో తుర్కపల్లి మండలం మాదాపురం, చిన్న లక్ష్మాపురం గ్రామాల్లో ఉచిత నట్టల నివారణ మందుల పంపిణీ కార్యక్రమాన్ని నిర్వహించారు .ఈ సందర్భంగా మండల పశువైద్యాధికారి డాక్టర్ రామచంద్రారెడ్డి మాట్లాడుతూ రెండు గ్రామాల్లో 23 94 గొర్రెలకు మేకలకు ఉచిత నట్టాల నివారణ మందులను పంపిణీ చేసినట్లు తెలిపారు. ఈ మందు వల్ల గొర్రెల్లో అంతర్గతాన్న జీవులు నశించి, అధిక బరువు, వ్యాధినిరోధక శక్తి పునరుత్పత్తి సామర్థం పెరుగుతాయని అన్నారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ మంగ్యా నాయక్, బాలరాజు, పులిగిల్ల స్వామి ,జూకంటి ఆంజనేయులు, వార్డు సభ్యులు భాను ప్రకాష్ ,వెంకటేష్, వెన్నెల, వెటర్నరీ సిబ్బంది రాఘవేంద్ర ,శంషాద్దీన్ ,ప్రవీణ్ పాల్గొన్నారు

## ఓడిన సర్పంచ్ అభ్యర్థులు అధైర్య పడవద్దు



తుర్కపల్లి ,డిసెంబర్ 25 ప్రభాతవార్త

స్థానిక సంస్థల్లో స్వల్ప మెజారిటీతో ఓడిన సర్పంచ్ అభ్యర్థులు అధైర్య పడవద్దని మాజీ ఎమ్మెల్యే బూడిద భిక్షమయ్య గౌడ్ అన్నారు. గురువారం తుర్కపల్లి మండలం వాసాలమర్రి, కొండాపురం, తిరుమలపురం, వీరారెడ్డిపల్లి ,గంధ మల్ల, ఇబ్రహీంపురం ,వెంకటాపురం ,ధర్మారం గ్రామాల్లో గ్రామ సర్పంచ్ ఎన్నికల్లో స్వల్ప మెజారిటీతో ఓడిన అభ్యర్థులను పరామర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాబోవు మూడు సంవత్సరాల్లో బీఆర్ఎస్ పార్టీ అధికారంలోకి రావడం ఖాయమని అభ్యర్థులు అధైర్యపడవద్దని, గెలుపు ,ఓటములు సహజమని అన్నారు .ఓడిన, గెలిచిన గ్రామ అభివృద్ధికి కృషి చేయాలని అన్నారు. అనంతరం వాసాలమర్రి కొండాపురం గ్రామాల్లోని ఉప సర్పంచ్లను సన్మానించారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు పిన్నపురెడ్డి నరేందర్ రెడ్డి, మాజీ ఎంపీపీ బబ్బూరి రవీంద్రనాథ్ గౌడ్, మండల సెక్రెటరీ జనరల్ సాగర్ల పరమేష్ యాదవ్, పలుగుల ఉమారాణి నవీన్ కుమార్ ,సింగం సరస్వతి వెంకటేశం, కొండ్ర పుష్ప ముత్యాలు ,మాజీ ఎంపీటీసీ తలారి శ్రీనివాస్, బాలకృష్ణ,రాజేష్ నాయక్, మాజీ సర్పంచులు బిచ్చు నాయక్, రాంజీ నాయక్ ,వెంకటేష్ నాయక్, అన్నారం రాజు, కరుణాకర్ ,మహేష్, బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు, అధిక సంఖ్యలో పాల్గొన్నారు

## కట్టు కథలతో కాలం గడుపుతున్న మదర్ డైరీ అధికారులు, పాలకవర్గం....

- తప్పుడు లెక్కలు చూపుతూ నష్టాల డైరీని లాభాలలో నడుపుతున్న ఎండి.....
- 8 బిల్లులు చెల్లించకుండా పాడి రైతులను మోసం చేస్తూ కాలయాపన.

.... రాజాపేట, డిసెంబర్ 25, ప్రభాతవార్త:

మదర్ డైరీ ఎండి, పాలకవర్గం కట్టు కథలతో కాలయాపర చేస్తూ పాడి రైతుల ఉసురు పోసుకుంటున్నారు. ఎనిమిది బిల్లులు చెల్లించకుండా పాడి రైతులను అనేక అవస్థలు పెడుతూ బలవంతంగా సంస్థ నుండి పంపిస్తున్నారు. లక్షకు పైగా లీటర్ల పాల సేకరణ ఉన్న మదర్ డైరీ 30 వేల లీటర్లకు పడిపోవడానికి కేవలం ఎండి పాలకవర్గమే ప్రధాన కారణం. ప్రస్తుత పరిస్థితులను అడ్డం పెట్టుకొని కొందరు డైరెక్టర్లు సంస్థ నుండి బయటకు వెళ్లదామని జిమ్మిక్కులు చేస్తుండగా, మరికొందరు కష్టాల ఊబిలో ఉన్న మదర్ డైరీ ని కాపాడే ప్రయత్నం చేస్తున్నారు. దీనితోడు రాజకీయం మదర్ డైరీ లోకి ప్రవేశించడంతో రైతుల సమస్యల పరిష్కారం కావడం లేదు. తమ పాల బిల్లులు ఇవ్వాలని సంవత్సర కాలం నుండి డిమాండ్ చేస్తూ ఆందోళన చేస్తూ హెచ్చరికలు జారీ చేస్తున్నప్పటికీ రైతులకు కుంటి సాకులు చెబుతూ బిల్లులు మాత్రం చెల్లించడం లేదు. మదర్ డైరీ లో ఎండిలుగా చైర్మన్లుగా ఉద్యోగులుగా పనిచేసిన పలువురు లక్షల రూపాయలు దండుకొని కోట్లకు పడగలెత్తి పాడి రైతులను నిండా ముంచారు. పాలను పాడి రైతులు ఇతర డైరీలకు పోస్తున్నప్పటికీ మదర్ డైరీ వారు వాడి రైతులను ఆపేందుకు ఎలాంటి ప్రయత్నాలు చేయడం లేదు. ఎండి, చైర్మన్ పాలకవర్గంపై ఆగ్రహ ఆవేశాలు ఉన్న పాడి రైతుల బకాయి బిల్లులు చెల్లింపు తో పాటు, రైతుల సమస్యలు పరిష్కారమే ఏకైక మార్గం.

## క్రిస్మస్ వేడుకల్లో పాల్గొన్న ఐల్లయ్య.



యాదగిరిగుట్ట, డిసెంబర్ 25,ప్రభాతవార్త:

క్రిస్మస్ పర్వదినం సందర్భంగా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐల్లయ్య క్రిస్టియన్ సోదర, సోదరీమణులందరికి క్రిస్మస్ శుభాకాంక్షలు తెలియజేశారు. క్రిస్మస్ పర్వదిన్నాని పురస్కరించుకుని యాదగిరిగుట్ట పట్టణం యాదగిరిపల్లి లో ఉన్న చర్చిలో క్రిస్మస్ వేడుకల్లో వారు పాల్గొన్నారు. ఆలేరు నియోజకవర్గంలో క్రిస్మస్ వేడుకలను ఆనందంగా జరుపుకుంటున్నారని. ఏసు ప్రభువు బోధనల స్ఫూర్తితో పని చేస్తున్న ప్రజా ప్రభుత్వం అన్ని మతాల సంక్షేమం, అభివృద్ధికి తోడ్పడుతుందన్నారు.

## మదర్ డైరీ వద్ద పాల ట్యాంకర్ అడ్డగింత

ఆలేరు, డిసెంబర్ 25,ప్రభాతవార్త:

పాల బిల్లుల చెల్లింపుల్లో పూర్తిగా విఫలమైన మదర్ డైరీ చైర్మన్ గుడిపాటి మధుసూదన్ రెడ్డి, మేనేజింగ్ డైరెక్టర్ (ఎండీ) మరియు బోర్డు డైరెక్టర్లు తమ బాధ్యతను స్వీకరించి వెంటనే రాజీనామా చేయాలని సిపిఎం జిల్లా నాయకుడు ఎం.ఏ. ఇక్బాల్ డిమాండ్ చేశారు.గురువారం ఆలేరు



పాల సెంటర్ ఆవరణంలో వివిధ గ్రామాల పాల సంఘాల చైర్మన్లు చేపట్టిన ధర్నాకు ఆయన సంఘీభావం తెలిపారు. ఈ సందర్భంగా పాల సంఘాల చైర్మన్లు మదర్ డైరీ పాల ట్యాంకర్ను అడ్డుకుని ట్యాంకర్ ఎదుట భారీ ఆందోళన నిర్వహించారు. ఈ సందర్భంగా ఎం.ఏ. ఇక్బాల్ మాట్లాడుతూ, పాలు సరఫరా చేసిన రైతులకు నెలల తరబడి పెండింగ్ బిల్లులు చెల్లించకపోవడం దారుణమని ఆగ్రహం వ్యక్తం చేశారు. పాడి రైతులు తమ జీవనాధారంగా పాలపై ఆధారపడుతున్నప్పటికీ, మదర్ డైరీ చైర్మన్, ఎండీ ల నిర్లక్ష్యం వల్ల తీవ్ర ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలిపారు. పెండింగ్ పాల బిల్లులు వెంటనే చెల్లించకపోతే రైతులతో కలిసి ఉద్యమాలను మరింత ఉధృతం చేస్తామని హెచ్చరించారు. కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకుల మధ్య అంతర్గత విభేదాల కారణంగా మదర్ డైరీని మూతపడేయాలనే కుట్ర జరుగుతోందని ఆయన ఆరోపించారు. ప్రభుత్వ పెద్దలు వెంటనే జోక్యం చేసుకొని యాదగిరిగుట్ట దేవస్థానం నెయ్యి కాంట్రాక్టును మళ్లీ మదర్ డైరీకే అప్పగించాలని ఆయన డిమాండ్ చేశారు. మదర్ డైరీ సంస్థ భారీ అప్పుల ఊబిలో కూరుకుపోయినప్పటికీ, సంస్థ ఎండీ ఇప్పటివరకు లాభనష్టాలపై స్పందించకపోవడం అనుమానాలకు తావిస్తోందని అన్నారు. ఇకనైనా ప్రస్తుత ఎండీ ను తొలగించి, అనుభవం గల ఐఏఎస్ అధికారిని ఎండీగా నియమించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమం లో బహుపేట పాల సంఘము చైర్మన్ భాస్కర్ రెడ్డి, మంతపురి సర్పంచ్, చైర్మన్లు పసుల సతీష్ రెడ్డి, తీపిరెడ్డి సత్యనారాయణ రెడ్డి, రంగయ్య పాల్గొన్నారు.

## సప్తాహము లో రేణికుంట భవాని శంకర భజన బృందం.

. రాజాపేట డిసెంబర్ 25 ప్రభాతవార్త

సిద్దిపేట జిల్లా మర్కుక మండలం భావానందపురం శ్రీ రుక్మిణీ పాండురంగ ఆశ్రమం లో జరుగుతున్న అఖండ హరే రామ హరే కృష్ణ సప్తాహము కార్యక్రమంలో రాజపేట మండలం రేణికుంట శ్రీ భవాని శంకర భక్త బృందం గురువారం పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో శ్రీ భవాని శంకర భక్త బృందం ఉదయం నుంచి నామ సంకీర్తనలో పాల్గొన్నారు. . ఆశ్రమ వాతావరణం అంతా నామ స్మరణతో మార్మోగింది. అన్నప్రసాద వితరణ లో పాల్గొన్నారు.

## ఘనంగా మాజీ ప్రధాని జయంతి వేడుకలు

తుర్కపల్లి, డిసెంబర్ 25 ప్రభాతవార్త

తుర్కపల్లిలో మాజీ ప్రధాని అటల్ బిహారీ వాజ్పేయి జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఆయన చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. మండల పార్టీ అధ్యక్షుడు మేకల శ్రీనివాస్ యాదవ్ మాట్లాడుతూ మాజీ ప్రధాని భారతరత్న దేశానికి దశ దిశా నిర్దేశం చేసిన ధర్మ శీలుడని ఆయన చేసిన సేవలు చిరస్మరణీయంగా ఉంటాయని అన్నారు. హాస్పిటల్ లో రోగులకు పండ్లను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా మీడియా కో కన్వీనర్ బానోతు శంకర్ నాయక్ , ఆకుల సైదులు, జిల్లా కౌన్సిల్ మెంబర్ చాంద్బాషా,బానోతు శత్రు నాయక్ ,జిల్లా కిసాన్ మోర్చా ప్రధాన కార్యదర్శి బొల్లు నరసింహ, దొంకన శేఖర్ యాదవ్, జిల్లా యువ మోర్చా కార్యదర్శి మేకల పాండు యాదవ్, ఆకుల శ్రీను, మండల గిరిజన మోర్చా అధ్యక్షుడు మాడోత్తు రాము నాయక్ ,మాజీ మండల కార్యదర్శి బత్తుల అనిల్ కుమార్, వట్టిపల్లి కృష్ణ, నాగారం నరసింహులు ,కానుగంటి భాను పాల్గొన్నారు




## ధాబా సిబ్బందిపై దాడి చేసిన వ్యక్తిపై కేసు

రాజాపేట, డిసెంబర్ 25, ప్రభాతవార్త:

రాజపేట పోలీస్ స్టేషన్ పరిధిలోని అక్షయ దాబా సిబ్బందిపై దాడి చేసి గాయపరిచి ఫర్నిచర్ ధ్వంసం చేసిన దయ్యాల మల్లేష్ మరికొందరిపై పోలీసులు కేసు నమోదు చేశారు. అక్షయ ధాబా మేనేజర్ మాపు భాస్కర్ ఫిర్యాదు మేరకు ఈ కేసు నమోదు అయింది. గత నెల 25 తేదీ రాత్రి రాజపేట మండలం రేణికుంట గ్రామానికి చెందిన దయ్యాల మల్లేష్ తన స్నేహితులతో కలిసి అక్షయ ధాబాకు వచ్చి రూ. 970 విలువైన భోజనం చేశారు. బిల్లు చెల్లించాలని అడగడంతో దయ్యాల మల్లేష్ వాగ్వాదానికి దిగుతూ, బెదిరింపులకు పాల్పడటంతో పాటు ధాబా ఎదుట అశ్లీలంగా ప్రవర్తించి గందరగోళం సృష్టించినట్లు, ఈనెల 23వ తేదీ సాయంత్రం దయ్యాల మల్లేష్ తన స్నేహితుడు బాలరాజుతో కలిసి మళ్లీ ధాబాకు వచ్చి, మహిళలు కూర్చున్న కారణంగా వేరే క్యాబిన్లో కూర్చోవాలని దాబా మేనేజర్ కోరడంతో, అతనిపై అసభ్య పదజాలంతో దూషిస్తూ దాడి చేశారని తెలిపారు. అదే రోజు రాత్రి భయంతో ధాబాను మూసివేసిన సమయంలో, దయ్యాల మల్లేష్, బాలరాజు తమ స్నేహితులతో కలిసి ధాబాలోకి అక్రమంగా ప్రవేశించి మాపు భాస్కర్తో పాటు అక్కడ పనిచేస్తున్న వంటకారి జీత్ మోడిలిపై ఇనుప కడాయితో దాడి చేసి తీవ్రంగా బెదిరించినట్లు తెలిపారు. ఈ ఘటనపై కేసు నమోదు చేసి పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.

## ప్రభుత్వాలు శాశ్వతం కాదు దేశం గొప్పది



రాజాపేట, డిసెంబర్ 25, ప్రభాతవార్త :

భారతీయ జనతా పార్టీ రాజాపేట టౌన్ అధ్యక్షులు సాధనబోయిన శంకర్ ఆధ్వర్యంలో గురువారం మాజీ ప్రధానమంత్రి అటల్ బిహారీ వాజ్పేయి జయంతి ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి సీనియర్ నాయకులు దాచేపల్లి శ్రీనివాస్ మాట్లాడుతూ ప్రభుత్వాలు శాశ్వతం కాదు దేశం గొప్పదని, సూపరిపాలన ఆవశ్యమని దేశం గర్వించదగ్గ జాతిరత్నం వాజ్పేయి గొప్ప కవి పండితుడు దార్శనికుడు కర్మయోగి అజాతశత్రువు స్ఫూర్తి ప్రదాత అని కొనియాడారు,.ఈ కార్యక్రమంలో జిల్లా యువమోర్చా నాయకులు బూరుగు శేఖర్ రెడ్డి,మాజీ ఎంపిటిసి దాచేపల్లి రాజు,సంపత్, చిలిమేలపల్లి లక్ష్మణ్,బీరయ్య, సురేష్, భరత్, బొంగోని నర్సింహులు, గవ్వల సిద్దేశ్వర్, గొట్టిపాముల సాయి( న్యాయవాది) రంగ నరేష్, బెడిద కృష్ణ, సత్తాయ్య, సంతోష్, ఐరేణి శ్రీధర్, బర్మా శ్రీశైలం, బండి సిద్దులు, పబ్బోజు శ్రీధర్, వెంకటేష్, ప్రవీణ్, వేణు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా జాతిపిత మహాత్మా గాంధీ కూడలి వద్ద వాజ్పేయి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు.

## జహంగీర్ ను పరామర్శించిన గొంగిడి సునీత

ఆలేరు, డిసెంబర్ 25,ప్రభాతవార్త:



పటేల్ గూడెం గ్రామానికి చెందిన బీఆర్ఎస్ సీనియర్ నాయకులు బండ జహంగీర్ ఇటీవల రోడ్డు ప్రమాదంలో తీవ్రంగా గాయ పడి చికిత్స నిమిత్తం ఆయనను హైదరా బాదులోని ఆక్సీ కేర్ హాస్పి టల్ లో చేర్పించారు. మాజీ ఎమ్మెల్యే మాజీ ప్రభుత్వ విప్ శ్రీమతి గొంగిడి సునీత మహేందర్ రెడ్డి గురు వారం హాస్పిటల్ కి వెళ్లి జహంగీర్ ను పరామర్శించారు. జహంగీర్ కు రోడ్డు ప్రమాదం జరిగిన రోజే తన మాతృమూర్తి చనిపోవడం కనీసం తన మాతృ మూర్తిని చివరి చూపుల కూడా జాహంగీర్ నోచుకోకపోవడం చాలా బాధాకరమని ఆవేదన వ్యక్తం చేశారు. జహంగీర్ త్వరగా క్షేమంగా కోలుకోవాలని భగవంతున్ని ప్రార్థిస్తున్నట్లు ఆమె తెలిపారు. ఆమెతో బీ ఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు గంగుల శ్రీనివాస్ యాదవ్ పటేల్ గూడెం బీ ఆర్ ఎస్ గ్రామ శాఖ అధ్యక్షుడు మధు ఉన్నారు.

# ఘనంగా క్రిస్మస్ వేడుకలు

**తిరుమలగిరి డిసెంబర్ 25 ప్రభాతవార్త.**

క్రిస్మస్ పర్వదినాన్ని పురస్కరించుకొని గురువారం నాడు మున్సిపల్ కేంద్రంలో కవనేంట్ చర్చి ఆధ్వర్యంలో క్రిస్మస్ వేడుకలను ఘనంగా నిర్వహించారు ఈ సందర్భంగా పాస్టర్ శాంసన్ మాట్లాడుతూ ప్రతి సంవత్సరం క్రిస్మస్ పర్వదినం పురస్కరించుకొని తమ చర్చి ఆధ్వర్యంలో క్రిస్మస్ వేడుకలు నిర్వహిస్తున్నామని చెప్పారు ప్రభువు ప్రజలందరినీ ఎల్లవేళలా సుఖసంతోషాలతో కాపాడాలని కోరారు ప్రతి సంవత్సరం డిసెంబర్ మాసంలో పాడిపంటలతో రైతులు ప్రజలు సుఖ సంతోషాలతో పాటు ఆర్థికంగా అభివృద్ధి చెందాలని ఆయన అన్నారు. ఈ సందర్భంగా కేక్ కట్ చేసి ప్రత్యేక ప్రార్థనలు చేశారు చర్చిలో యేసు నామంతో



మారుమోగాయి. పేదలకు బట్టలు పంపిణీ చేసి అనంతరం అన్నదాన కార్యక్రమం నిర్వహించారు ఈ కార్యక్రమంలో క్రిస్టియన్ సోదరులు తదితరులు పాల్గొన్నారు.



# సూర్యాపేట వార్త

# క్రీస్తు సంఘం ఆధ్వర్యంలో ఘనంగా క్రిస్మస్ వేడుకలు

**తిరుమలగిరి డిసెంబర్ 25 ప్రభాతవార్త.**

క్రిస్మస్ పర్వదినాన్ని పురస్కరించుకొని గురువారం నాడు మున్సిపల్ కేంద్రంలో మాలిపురం గ్రామంలోని కీర్తి సంఘం ఆధ్వర్యంలో క్రిస్మస్ వేడుకలను ఘనంగా నిర్వహించారు ఈ సందర్భంగా పాస్టర్ డానియల్ మాట్లాడుతూ ప్రతి క్రిస్మస్ పర్వదినం పురస్కరించుకొని తమ చర్చి ఆధ్వర్యంలో క్రిస్మస్ వేడుకలు నిర్వహిస్తున్నామని చెప్పారు ఏసుప్రభు ఎల్లవేళలా ప్రజల రక్షణ కొరకు ఉంటాడని ఆయన అన్నారు. డిసెంబర్ మాసంలో ఈ పండుగ రావడం ప్రజలు ఎంతో అదృష్టంగా ఈ నెలలో రైతులకు పాడి పంటలు పండి ప్రజలు సుఖ సంతోషాలతో పాటు ఆర్థికంగా



అభివృద్ధి చెందాలని ఆయన అన్నారు. ఈ సందర్భంగా ప్రత్యేక ప్రార్థనలు చేశారు చర్చిలో యేసు నామంతో మారుమోగాయి. కీర్తి సంఘం ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం నిర్వహించారు ఈ కార్యక్రమంలో క్రిస్టియన్ సోదరులు తదితరులు పాల్గొన్నారు.

# వెంకటేశ్వర స్వామి ఆలయానికి గణేష్ విగ్రహం ఏర్పాటు చేస్తా హామీ

**తుంగతుర్తి . డిసెంబర్ 25. ప్రభాత వా**

తుంగతుర్తి మండలం లోని దేవుని గుట్ట తండా గ్రామంలో ఉన్న శ్రీ వెంకటేశ్వర స్వామి పురాతన ఆలయానికి ఆర్యవైశ్యులు దేవరప్పుల మహాలక్షి ్మ షాప్ యజమాని బుక్క లక్ష్మయ్య పెద్ద సంఖ్యలో



భక్తులను గురువారం తీసుకువచ్చి ప్రత్యేక దర్శనం చేయించారు. ఈ సందర్భంగా ఆలయ ప్రాంగణంలో దేవుని గుట్ట తండా నూతన సర్పంచ్ గుగులోతు స్వాతి భాస్కర్ ను శాలువాతో ఘనంగా సన్మాన కార్యక్రమం నిర్వహించారు .అనంతరం గుడి ముందు గణేష్ విగ్రహాన్ని ఏర్పాటు చేయాలన్న సర్పంచ్ అభ్యర్థన మేరకు స్పందించిన లక్ష్మయ్య , గణేష్ విగ్రహాన్ని తప్పకుండా కట్టిస్తానని హామీ ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో గ్రామ శాఖ అధ్యక్షులు కాలు వార్డు మెంబర్ బాలు గ్రామస్తులు , ఆర్య వైశ్యులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# తుంగతుర్తి నియోజకవర్గం లో ఘనంగా క్రిస్మస్ వేడుకలు

**తిరుమలగిరి డిసెంబర్ 25 ప్రభాతవార్త**

తుంగతుర్తి నియోజకవర్గంలోని వివిధ మండలాల్లో ఘనంగా క్రిస్మస్ వేడుకలను క్రిస్టియన్ సోదరులు నిర్వహించుకున్నారు తెల్లవారుజాము నుండే చర్చిల వద్ద క్రిస్టియన్ సోదరులు బారులు తీరి ఏసు నామముతో జపం చేస్తూ చర్చిలు మారుమోగాయి యేసయ్య నువ్వే యేసయ్య నువ్వే అంటూ యేసు నామంతో చర్చిల వద్ద యేసు ప్రార్థనలు చేశారు క్రిస్టియన్ సోదరులు యేసు క్రీస్తు పుట్టినరోజును ప్రపంచవ్యాప్తంగా క్రైస్తవులు డిసెంబర్ 25న క్రిస్మస్ పండుగగా జరుపుకుంటారు, దీనినే ఆధారంగా చేసుకొని ప్రతి సంవత్సరం డిసెంబర్ 25న ఈ పండుగను జరుపుకుంటారు ప్రతి క్రిస్టియన్ సోదరులు ఈ నెలలో మినీ క్రిస్మస్ వేడుకలతో ప్రారంభం చేసి 25న క్రిస్మస్ వేడుకలను భారీగా నిర్వహిస్తారు ఈ సందర్భంగా సి ఎస్ ఐ కావేరెంట్ కీర్తి సంఘం బాప్టిస్ట్ క్రీస్తు మహిమ మినిస్ట్రీస్ చర్చిల ఆధ్వర్యంలో వద్ద ప్రత్యేక



ప్రార్థనలతో పాటు సంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు పేదవారికి బట్టల పంపిణీ అన్నదాన కార్యక్రమాలు చేస్తారు ఈ సందర్భంగా పాస్టర్లు చెప్పే వేద వాక్యాలను క్రిస్టియన్ సోదరులు తాచాతు తప్పకుండా పాటిస్తారు దేవినిలో మమేకమై యేసయ్య ఇలా చేయిస్తాడని వారి నమ్మకం అందుకే క్రిస్టియన్ సోదరులు ఏసు పుట్టినరోజునే పండుగగా ఘనంగా జరుపుకునే కార్యక్రమమే క్రిస్మస్ వేడుకలను ఈనెల 25న ప్రతి సంవత్సరం నిర్వహించుకుంటారు.

# కళాకారులకు సంగీత వాయిద్యాలు బహుకరణ



**తుంగతుర్తి . డిసెంబర్ ప్రభాతవార్త**

మండల కేంద్రానికి చెందిన భాగవత కళాకారులకు బిజెపి రాష్ట్ర నాయకులు సంకినేని రవీందర్ రావు సంగీత వాయిద్యాలను గురువారం బహుకరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మా తల్లిదండ్రులైన సంకినేని కమలమ్మ రామారావుల జ్ఞాపకార్థం 13000 రూపాయల విలువ కలిగిన భాగవత కళాకారులకు మద్దెల,హార్మోనియం, సంగీత వాయిద్యాలను బహుకరించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ మల్లెపాక సాయిబాబా ,ఉపసర్పంచ్ ఎనగందుల శ్రీనివాస్ కళాకారులు తదితరులు పాల్గొన్నారు.

# శివాలయంలో మొక్కులు తీర్చుకుంటున్న ఎమ్మెల్సీ పింగళి శ్రీపాల్ రెడ్డి

**తుంగతుర్తి . డిసెంబర్ 25. ప్రభాతవార్త**

వరంగల్ ఖమ్మం నల్గొండ జిల్లాల ఎమ్మెల్సీ శ్రీ పింగళి శ్రీపాల్ రెడ్డి ఎమ్మెల్సీ ఎన్నికల ముందు తుంగతుర్తి లోని స్వయంభు మహాదేవరా లింగస్వామి దేవస్థానంలో 2024 నవంబర్లో సుదర్శన పాశుపత అభిషేకం నిర్వహించుకుని ఎమ్మెల్సీ ఎన్నికలకు వెళ్లాడు. ఈ ఎన్నికలలో విజయం సాధించాడు. గురువారం ఆలయాన్ని సందర్శించి ఆలయంలో కుబేర పాశుపత అభిషేక పూజలు చేయించారు. అనంతరం 2026 నూతన సంవత్సరం డైరీ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ శ్రీ పాల్ రెడ్డి మాట్లాడుతూ విద్యారంగంలో సరికొత్త మార్పులకు శ్రీకారం చుట్టుతూ విద్యారంగాన్ని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి బలోపేతం చేస్తున్నారని అన్నారు.



ముఖ్యమంత్రి సహాయ సహకారాలతో ఉపాధ్యాయ సంక్షేమం కోసం పాటుపడతారని మెరుగైన పిఆర్సి ని పెండింగ్లో ఉన్న డి ఏ బకాయిలను ఇప్పించడానికి కృషి చేస్తానని తెలిపారు . మొదటగా శ్రీపాల్ రెడ్డిని ఆలయ అర్చకులు, ఆలయ కమిటీ సభ్యులు, భక్తులు శ్రీపాల్ రెడ్డికి పూర్ణకుంభంతో స్వాగతం పలికారు అనంతరం శాలువాతో ఘనంగా సన్మానించారుఈ కార్యక్రమంలో ఆలయ చైర్మన్ గుజ్జ సురేష్ గుజ్జ సురేష్, దుగ్గాల మాధవరావు, ర్నాగోపాల్ ,రమేష్ ,మధుసూదన్ ,రామలింగయ్య, శ్రీశైలం ,నరేష్, సోమన్న ,నాగమల్లు ,శివ స్వాములు తదితరులు. పాల్గొన్నారు

# రామన్నగూడెం చర్చిలో పేద మహిళలకు చీరల పంపిణి

**జాజిరెడ్డిగూడెం డిసెంబర్ 25(ప్రభాత వార్త)**

రామన్నగూడెం గ్రామ చర్చిలో నిర్వహించిన క్రిస్మస్ వేడుకలు భక్తిశ్రద్ధల మధ్య ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ కర్నాటి వెంకన్న పేద మహిళలకు చీరలను పంపిణీ చేసి మానవతా దృక్పథాన్ని చాటారు.ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ రవిందర్, పాస్టర్ల అసోసియేషన్ అధ్యక్షుడు చంద్రశేఖర్ పాల్గొని క్రిస్మస్ పండుగ శాంతి, ప్రేమ, ఐక్యతకు ప్రతీక అని పేర్కొన్నారు. పేదల ఆనందమే నిజమైన పండుగ అని వారు అభిప్రాయపడ్డారు.క్రిస్మస్ సందర్భంగా గ్రామంలో సౌహార్ద వాతావరణం నెలకొనడం ఆనందకరమని గ్రామస్థులు తెలిపారు.



# నూతన సర్పంచ్ కి ఘన సన్మానం

**మోతె, డిసెంబర్ 26 ప్రభాతవార్త.**

.తెలంగాణ రజక ఉద్యోగ సమాఖ్య సూర్యాపేట జిల్లా శాఖ ఆధ్వర్యంలో మోతె మండలంలోని హుస్సేనాబాద్ గ్రామంలో ఇటీవల జరిగిన గ్రామపంచాయతీ ఎన్నికల్లో విజయం సాధించిన సర్పంచ్ అక్కినపల్లి శ్రీరాములు, వార్డు మెంబర్ నిమ్మల రవి లను ఘనంగా సన్మానించారు.ఈ కార్యక్రమాన్ని జిల్లా అధ్యక్షుడు నిమ్మల శ్రీనివాస్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ముఖ్య అతిథిగా హాజరైన తెలంగాణ రజక ఉద్యోగ సమాఖ్య రాష్ట్ర కన్వీనర్ దామెర శ్రీనివాస్ మాట్లాడుతూ అణగారిన వర్గాలకు రాజ్యాధికారం రావడం శుభపరిణామమని అన్నారు. ప్రజలకు మరింత చేరువై గ్రామ స్థాయిలోని సమస్యలను పరిష్కరించాలని సూచించారు. ముఖ్యంగా విద్య, వైద్యం, తాగునీరు, పారిశుద్ధం వంటి మౌలిక సదుపాయాలపై ప్రత్యేక దృష్టి సారించాలని కోరారు.ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు జంజిరాల సైదులు, జిల్లా కార్యదర్శి లింగంపల్లి హరిప్రసాద్, నాయకులు వీరమల్ల సైదులు, నిమ్మల బుచ్చిలింగం, మిర్యాలగూడ రజక సంఘం నాయకులు కుమ్మరి కుంట్ల సుధాకర్, నిమ్మల గోవిందు తదితరులు పాల్గొన్నారు.



## క్రిస్మస్ వేడుకల్లో పాల్గొన్న ప్రభుత్వ విప్

**యాదాద్రి భువనగిరి బ్యూరో/ప్రభాత వార్త:**

క్రిస్మస్ పండుగను పురస్కరించుకుని ఆత్మకూరు మండల కేంద్రంలోని చర్చిలో నిర్వహించిన క్రిస్మస్ వేడుకల్లో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్, ఆలేరు ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య గారు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన కేక్ కట్ చేసి ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మాట్లాడుతూ, ఆలేరు నియోజకవర్గం అంతటా క్రిస్మస్ వేడుకలు ఆనందోత్సాహాల మధ్య జరుపుకుంటుండటం ఆనందకరమని అన్నారు. ఏసు ప్రభువు బోధనలైన ప్రేమ, శాంతి, సేవా భావాలను స్ఫూర్తిగా తీసుకుని ప్రజా ప్రభుత్వం పనిచేస్తోందని పేర్కొన్నారు. అన్ని మతాల సంక్షేమం, అభివృద్ధికి తెలంగాణ ప్రభుత్వం నిరంతరం కట్టుబడి ఉందని



స్పష్టం చేశారు. క్రిస్మస్ పర్వదినం సందర్భంగా క్రైస్తవ సోదర, సోదరీమణులందరికీ ప్రభుత్వ విప్, ఆలేరు ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య క్రిస్మస్ శుభాకాంక్షలు తెలిపారు.

## ఘనంగా అటల్ బీహారి వాజ్ పేయి జయంతి వేడుకలు

**గుండాల డిసెంబర్ 25 ప్రభాతవార్త:**

మండల కేంద్రంలోని భారతీయ జనతా పార్టీ కార్యాలయంలో మాజీ ప్రధాని, భారత రత్న అటల్ బిహారీ వాజ్ పేయి జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మండల అధ్యక్షులు పింగళి విజయ్ రెడ్డి ఆధ్వర్యంలో వాజ్ పేయి చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కోశాధికారి గుజ్జ సోమనర్సయ్య , జిల్లా కౌన్సిల్ మెంబర్ చేడనాగయ్య , మండల ఉపాధ్యక్షులు వెంపటి సురేష్ , మండల జనరల్ సెక్రటరీ కప్పరి నాగిరెడ్డి



, మండల ట్రెజరర్ నర్సింగోజు పరమేశ్వరి , మండల నాయకులు గొల్లపల్లి స్వామి , ప్రభాస్ రాజు , సోమచారి , నరేష్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా క్రిస్మస్ వేడుకలు

**బీబీనగర్, డిసెంబర్ 25 ప్రభాతవార్త**

:మండల వ్యాప్తంగా క్రిస్మస్ వేడుకలను గురువారం ఘనంగా నిర్వహించారు. వివిధ చర్చిల్లో క్రైస్తవులు ప్రత్యేక ప్రార్థనలు చేశారు. క్రిస్మస్ పండుగ సందర్బంగా కొండమడుగు గ్రామం చర్చి లో ఏర్పాటుచేసిన క్రిస్మస్ వేడుకలలో మాజీ సర్పంచ్ సుర్వి వేణు గౌడ్ తో జిల్లా కాంగ్రెస్ పార్టీ నాయకులు పొట్టోళ్ళ శ్యామ్ గౌడ్ పాల్గొన్నారు. క్రిస్మస్ సోదరులతో ప్రార్థనలు నిర్వహించిన అనంతరం కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలిపారు . ఈ సందర్బంగా చర్చి సభ్యులు అతిధులకు శాలువా పూల మాలలతో సన్మానం చేశారు. ఈ సందర్బంగా కొండమడుగు ఉపాధ్యాయుడిగా పనిచేసిన దివంగత మార్కుగోపు జ్ఞాపకర్థం చర్చి ఆవరణలో సుర్వి వేణు



గౌడ్ ప్రేమ విందు ( అన్నదానం ) ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమం లో కొండమడుగు సర్పంచ్ కడెం పాండు రంగం , ఉపసర్పంచ్ అరిగే శ్రీధర్ ముదిరాజ్ , మాజీ వైస్ ఎంపీపీ వాకిటి గణేష్ రెడ్డి, మాజీ ఎంపీటీసీ దేశం ముత్యాలు గౌడ్, వార్డ్ సభ్యులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

## ఘనంగా కాంగ్రెస్ నాయకుడు మహేష్ ముదిరాజ్ జన్మదిన వేడుకలు

**జాజిరెడ్డిగూడెం డిసెంబర్ 25 (ప్రభాత వార్త)**



జాజిరెడ్డిగూడెం మండల యువజన కాంగ్రెస్ పార్టీ జనరల్ సెక్రటరీ కోమారి మహేష్ ముదిరాజ్ జన్మదిన వేడుకలను మండల కేంద్రంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జిల్లా యువజన కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు వేల్పుల రమేష్, కోమారి వినోద్, వాకిటి వినయ్, సురేష్ తదితరులు పాల్గొని కోమారి మహేష్ ముదిరాజ్‌కు శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా కేక్ కట్ చేసి జన్మదిన వేడుకలను ఆనందోత్సాహాల మధ్య నిర్వహించారు. యువజన కాంగ్రెస్ పార్టీని బలోపేతం చేయడంలో కోమారి మహేష్ ముదిరాజ్ సేవలు అభినందనీయమని నాయకులు కొనియాడారు.

### ఘనంగా తాడోజు వాణి శ్రీకాంత్ రాజు జన్మదిన వేడుకలు

సూర్యాపేట టౌన్ డిసెంబర్ 25, ప్రభాతవార్త: తెలంగాణ మలిదశ ఉద్యమ నాయకులు, సమాజ సేవకులు, ఆరాధ్య ఫౌండేషన్, చైర్మన్, సీఈవో తాడోజు వాణి శ్రీకాంత్ రాజు జన్మదిన వేడుకలు సూర్యాపేట జిల్లా కేంద్రంలో గురువారం ఘనంగా నిర్వహించారు. ఆరాధ్య ఫౌండేషన్ రాష్ట్ర అధికార ప్రతినిధి శ్రీధర్ ఆధ్వర్యంలో జిల్లా కేంద్రంలోని కాసరబాద అపూర్వ బధిరుల పాఠశాల లో కేక్ కటింగ్, అన్నదానం, సూర్యాపేట ప్రభుత్వ జనరల్ హాస్పిటల్ లో రోగులకు సుమారు 150 మందికి పండ్ల పంపిణీ, సాయిబాబా దేవాలయాల్లో అర్చన, 500 మందికి అన్నదానం వితరణ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆరాధ్య ఫౌండేషన్ రాష్ట్ర అధికార ప్రతినిధి శ్రీధర్ , రాష్ట్ర, నాయకులు పిడమర్తి లింగయ్య , జిల్లా నాయకులు సయ్యద్, మాజీ సర్పంచ్ దారా శ్రీనివాస్, బుర్రి శరత్, దువ్వగిరి, నాగేంద్ర చారి, ధరావత్ శంకర్, చిరివెళ్ల శ్రీనివాస్, ఆరే శేఖర్ రెడ్డి ,బ్రహ్మాచారి, మిరియాల శ్రీనివాస్, శశి ప్రీతం ,సాయి, దువా భిక్షం తదితరులు పాల్గొన్నారు

## సూర్యాపేట జిల్లా వాసి ప్రొడ్యూసర్ గా బ్యాడ్ గర్ల్స్ చిత్రం

**సూర్యాపేట టౌన్, డిసెంబర్ 25, ప్రభాతవార్త:**



సూర్యాపేట జిల్లాకు చెందిన ఇమ్మడి సోమనర్సయ్య ప్రొడ్యూసర్ గా నిర్మించిన బ్యాడ్ గర్ల్స్ చిత్రం గురువారం సూర్యాపేట జిల్లా కేంద్రంలోని తిరుమల మల్టీ ప్లెక్స్‌లో ప్రదర్శితమైంది. మొదటిరోజే బ్యాడ్ గర్ల్స్ సినిమాకు ప్రేక్షకుల నుంచి విశేష ఆదరణ లభించింది. ఈ సందర్భంగా పలువురు ప్రేక్షకులు మాట్లాడుతూ సూర్యాపేట జిల్లా వాసి ఇమ్మడి సోమనర్సయ్య సమాజంలో మహిళలు ఎదుర్కొంటున్న వివక్షను వారికీ జరుగుతున్న అన్యాయాన్ని దుష్టిలో ఉంచుకొని ప్రతి ఒక్కరికి కనువిప్పు కలిగేలా బ్యాడ్ గర్ల్స్ చిత్రాన్ని నిర్మించారన్నారు. మొదటి రోజు సినిమా చూసిన మహిళా ప్రేక్షకులు వాళ్ళు బ్యాడ్ గర్ల్స్ కాదని గుడ్ గర్ల్స్ అంటూ కితాబు ఇచ్చారు. ప్రస్తుత సమాజానికి ఇలాంటి సినిమా ఎంతో అవసరమని సినిమా ద్వారా మంచి సందేశాన్ని అందించారని అన్నారు. ఇంట బయట చిన్న నుంచి పెద్ద వరకు మహిళలకు ఎలా వివక్షతను ఎదుర్కొంటున్నారో కళ్ళకు కట్టినట్లు చూపించి కన్నీరు తెప్పించారన్నారు. సినిమాలో బ్యాడ్ గర్ల్స్ చెప్పినట్లుగా ప్రతి ప్రభుత్వ పాఠశాలల్లో మహిళలకు ఆత్మరక్షణకు అవసరమైన శిక్షణ ఇవ్వాలని ప్రభుత్వాన్ని కోరారు. ఈ సినిమాకు పాటలు చంద్రబోస్ అందించగా దర్శకత్వం మున్నా చేశారని విజయవంతంగా 100రోజుల వేడుకల చేసుకుంటుందని ప్రేక్షకులు ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో పట్టణానికి చెందిన ఆర్యవైశ్య ప్రముఖులు మీలా వంశీ, బచ్చు పురుషోత్తం, రాచకొండ శ్రీనివాస్, వీరవెల్లి విజయ శంకర్ ,మిట్టపల్లి రమేష్, కలకోట లక్ష్మయ్య, రాము, రవి, సోమ సుమన్, సోమా ప్రవీణ్, శివ, రంగారెడ్డిలతో పాటు మహిళా ప్రేక్షకులు తదితరులు పాల్గొన్నారూ.

## చౌటుప్పల్ వార్త

## క్రీస్తు మహిమ మినిస్ట్రీస్ ఆధ్వర్యంలో ఘనంగా క్రిస్మస్ వేడుకలు



**. తిరుమలగిరి డిసెంబర్ 25ప్రభాతవార్త**

క్రిస్మస్ పర్వదినాన్ని పురస్కరించుకొని క్రీస్తు మహిమ మినిస్ట్రీస్ ఆధ్వర్యంలో తిరుమలగిరి మండల కేంద్రంలోని సుందరయ్య కాలనీలో పాస్టర్ వాటం సామ్యేల్ ఆధ్వర్యంలో క్రిస్మస్ పండుగ సందర్భంగా యేసుక్రీస్తు ప్రత్యేక ప్రార్థన చేశారు యేసు నామంతో చర్చిలు మారుమోగాయి ఈ కార్యక్రమంలో వాటం రవి జోసెఫ్ ఆ సంఘ సభ్యులు క్రిస్టియన్ సోదరులు తదితరులు పాల్గొన్నారు.

## యేసుక్రీస్తు బోధనలు మానవాళికి సన్మార్గం



**జాజిరెడ్డిగూడెండిసెంబర్ 25 (ప్రభాత వార్త)**

జాజిరెడ్డిగూడెం మండలం అడివేముల ఎక్స్ రోడ్‌లోని కవనెంట్ చర్చిలో క్రిస్మస్ పండుగను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమం పాస్టర్ కొచ్చర్ల నెహెమ్యా ఆధ్వర్యంలో జరగగా పాస్టర్ ఇరుగు సంసోన్, పాస్టర్ బోడ లూకా పాల్గొన్నారు. ఈ సందర్భంగా పాస్టర్ కొచ్చర్ల నెహెమ్యా మాట్లాడుతూ యేసుక్రీస్తు బోధనలు మానవాళికి సన్మార్గాన్ని చూపే దీపస్తంభాలవంటివని, క్రీస్తు బోధనల ద్వారా మానవుడు ఆత్మవిశ్వాసం, సృజనాత్మకతతో జీవితం ముందుకు నడిపించగలడని అన్నారు. క్రిస్మస్ పండుగను పురస్కరించుకుని సంఘ విశ్వాసులతో కలిసి యేసుక్రీస్తు ఘనతను కొనియాడుతూ కేక్ కట్ చేసి వేడుకలను ఆనందోత్సాహాలతో నిర్వహించడంతో పాటు సంఘ విశ్వాసులకు యేసుక్రీస్తు వాక్య బోధనలు అందించి దుస్తులు పంపిణీ చేసి, సీట్లు పంచుతూ క్రిస్మస్ వేడుకలను సార్థకంగా నిర్వహించారు.

## ఘనంగా క్రిస్మస్ వేడుకలు



**మోతె, డిసెంబరు 26ప్రభాత వార్త..**

మోతె మండలంలోని మామిళ్లగూడెం గ్రామంలో గల యేసుక్రీస్తు మహిమ మందిరంలో క్రిస్మస్ వేడుకలు గురువారం ఘనంగా నిర్వహించారు. పాస్టర్ సాంసంగ్ ,స్టాలిన్ ఆధ్వర్యంలో సంఘ సభ్యులతో కలిసి కేక్ కట్ చేసి క్రిస్మస్ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ క్రిస్మస్ పండుగ ప్రేమ, శాంతి కి ప్రతీకగా నిలుస్తుందని పేర్కొన్నారు. యేసుక్రీస్తు బోధనలు ప్రతి ఒక్కరూ ఆచరించాలని సూచించారు.

## ఏసుక్రీస్తు చూపిన సన్మార్గం జీవన విధానంగా మారాలి

హుజూర్ నగర్ టౌన్, డిసెంబర్ 25, ప్రభాత వార్త:



క్రిస్మస్ పండుగ వేళ అందరూ సంతోషంగా ఉండాలని, ప్రతి ఒక్కరూ భగవంతుడు ఏసుక్రీస్తు చూపిన సన్మార్గం ను జీవ న విధానం గా మార్చుకో వాలని రాష్ట్ర భారీ నీటి పారుదల, పౌరసరఫరాల శాఖ మంత్రి కెప్టెన్ నలమా ద ఉత్తమ్ కుమార్ రెడ్డి అన్నారు. క్రిస్మస్ పండుగ సందర్భంగా గురువారం పట్టణంలోని పలు చర్చిల్లో క్రిస్మస్ వేడుకల్లో పాల్గొని అనంతరం లక్ష్మీ నరసింహ గార్డెన్ అండ్ ఫంక్షన్ హాల్లో నిర్వహించిన ప్రార్థనలో పాల్గొని ఆయన మాట్లాడు తూ పండుగ రోజు క్రైస్తవ సోదరులను ఆప్యాయంగా కలుసుకోవడం ఎంతో సంతోషాన్ని ఇచ్చింది అన్నారు. క్రిస్మస్ పండుగ ప్రేమ త్యాగం మానవ త్వానికి ప్రతీక అన్నారు. నియోజకవర్గం లో అన్ని వర్గాల సంక్షేమం కోసం ఎన్నో సంక్షేమ పథ కాలు అమలు చేస్తున్నామని తెలిపారు. నియోజకవర్గ కేంద్రమైన హుజూర్ నగర్ లో ఫణిగిరి గట్టు రామ స్వామి వద్ద నిర్మిస్తున్న 2160 సింగిల్ బెడ్ రూమ్ ఇండ్ల నిర్మాణం త్వరలో పూర్తి చేసి అర్హులైన పేద లందరికీ పంచుతామన్నా రు. అధికారులు దరఖాస్తు లను స్వీకరించి అర్హుల జాబితా తయారు చేస్తారని తెలిపారు. ప్రభుత్వ నిబం ధనల మేరకు అవినీతికి తావు లేకుండా సింగిల్ బెడ్ రూమ్ ఇండ్ల పంపిణీ రాజ కీయాలకతీతంగా పంపిణీ చేస్తామన్నారు. షెడ్యూలు కులాలవారు ఏ మతంలో ఉన్న వారికి షెడ్యూల్ కులం వర్తించేలా అసెంబ్లీ పార్లమెంటులో వాదన లు వినిపించానని తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు తన్నీరు మల్లికార్జు న్,యరగాని నాగన్న గౌడ్, దొంత గాని శ్రీనివాస్ గౌడ్, ఆజీజ్ పాషా, సైదా మేస్త్రి, వల్లవదాస్ కృష్ణ గౌడ్,దగ్గుబాటి బాబురావు, కవిత, కొలపూడి యోహాన్, దయాకర్, సైదులు నాయక్, రామ్మూర్తి, మహేష్ గౌడ్ యేసు రత్నం, ఇర్మియా, కోలపూడి డేవిడ్, కళ్యాణ్ తదితర నాయ కులు పాల్గొన్నారు

## క్రీస్తు బోధనలు ప్రపంచ మానవాళికి మార్గదర్శకం

హుజూర్ నగర్ రూరల్, డిసెంబర్ 25,ప్రభాతవార్త



మండల పరిధిలోని బూరుగడ్డ మాచారం గ్రామంలోని సెవెంత్ డే అడ్వెంటిస్ట్ చర్చి , బేతేలు చర్చిలో క్రిస్మస్ వేడుకలు గురువారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ యరగాని రాధా నాగరాజు పాల్గొని కేక్ కట్ చేసి క్రిస్మస్ శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం వారు మాట్లాడుతూ క్రీస్తు బోధనలు ప్రపంచ మానవాళికి మార్గదర్శకమని అన్నారు. అన్ని మతాల సారాంశం మానవత్వమేనని, ఆయన ఎంచుకున్న మార్గం అందరికీ దిక్సూచిగా నిలుస్తుందని పేర్కొన్నారు.ఇతరుల పట్ల ప్రేమ, సహనం, శాంతి, సేవాభావం వంటి గొప్ప గుణాలను ఆచరించాలని శాంతి దూత ఇచ్చిన సందేశం మనందరికీ ఆదర్శంగా నిలుస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో పాస్టర్ సిద్దార్ధ్,ఉపసర్పంచ్ గద్దం నాగయ్య,గ్రామ అధ్యక్షులు యరగాని బిక్షం, చిమట సైదులు,మేకపోతుల వెంకయ్య,యరగాని గురవయ్య,గువ్వల ఆంజనేయులు, యరగాని నరసింహారావు, యరగాని మట్టపల్లి,గువ్వల నాగేంద్ర,మండవ ఉపేందర్,మాదుగుల శేఖర్,పిట్టల నాగరాజు, గంజాయి నాగరాజు,సొంపంగు మట్టపల్లి,దాసరి అశోక్,,కాంపాటి రామారావు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా క్రిస్మస్ వేడుకలు

**పాలక వీడు,25, డిసెంబర్ ప్రభాతవార్త** పాలకవీడు మండలం వ్యాప్తంగా వివిధ గ్రామాల చర్చిలలో పెద్ద ఎత్తున పాల్గొని ప్రార్థనలు చేశారు. మహంకాళీ గూడెం చర్చిలో డెక్కన్ సిమెంట్ కంపెని సిజియం నాగ మల్లేశ్వరావు పాల్గొని మాట్లాడుతూ క్రీస్తు బోధనలు ప్రపంచ మానవాళికి మార్గదర్శకమని ఏసుక్రీస్తు మార్గంలో నడవాలని అన్నారు. ఇట్టి కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ దాసు మాజీ జడ్పీటీసీ పిడమర్తి మేరీ రాజు కాంగ్రెస్ పార్టీ నాయకులు ప్రేమ్ కుమార్ మరియు గ్రామస్తులు మహిళలు పిల్లలు తదితరులు పాల్గొన్నారు.

## మండల వ్యాప్తంగా ఘనంగా క్రిస్మస్ వేడుకలు

రాష్ట్రంలోని వివిధ ప్రాంతాల నుండి భారీగా తరలివచ్చిన క్రైస్తవ భక్తులు.

**మఠంపల్లి డిసెంబర్ 25 ప్రభాతవార్త:** తెలంగాణ రాష్ట్రంలో మెదక్ చర్చి తర్వాత రెండవ అతిపెద్ద చర్చిగా పేరుగాంచిన శుభవార్త దేవాలయంలో క్రిస్మస్ వేడుకలను గురువారంక్రైస్తవ భక్తులు భక్తిశ్రద్ధలతో జరుపుకున్నారు మండల వ్యాప్తంగా ఉన్న వివిధ చర్చిలలో బుధవారం అర్ధరాత్రి ఏసుక్రీస్తు జననం సందర్భంగా అర్ధరాత్రి పూజల లో పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొని ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు బుధవారం శుభవార్త చర్చిలో జరిగిన ప్రత్యేక ప్రార్థనలు రాష్ట్ర భారీ నీటిపారుదల పౌరసరఫరాల శాఖ మంత్రి నలమాద ఉత్తమ్ కుమార్ రెడ్డి పాల్గొని చర్చిలో ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు అనంతరం క్రిస్మస్ కేకు కట్ చేసి క్రైస్తవ భక్తులను ఉద్దేశించి మాట్లాడుతూ క్రీస్తు బోధనలు ప్రపంచ మానవాళికి మార్గదర్శకమని అన్నారు ఏసుక్రీస్తు చూపిన మార్గంలో నడవాలని కోరారు ఉమ్మడి



ఆంధ్రప్రదేశ్లో శుభవార్త చర్చికి 50 లక్షల రూపాయలతో కమ్యూనిటీహాల్ ఏర్పాటు చేయడం జరిగిందని అదేవిధంగా బరల్ గ్రౌండ్స్ కు నిధులు మంజూరు చేయడం జరిగిందని చర్చి అభివృద్ధికి తన వంతు సహాయ సహకారాలు ఎప్పుడూ ఉంటాయని అన్నారుకుఉదయం చర్చిలో ఫాదర్ పోగుల రాజారెడ్డి ఆధ్వర్యంలో రాష్ట్రంలోని వివిధ ప్రాంతాలలోని చర్చల నుండి వచ్చిన ఫాదర్లు మతకన్యల ఆధ్వర్యంలో నిర్వహించిన దివ్య బలిపూజా కార్యక్రమంలో వేలాదిగా భక్తులు పాల్గొని ప్రార్థనలు నిర్వహించారు సాయంత్రం గ్రామంలో బాల యేసు ప్రతిమతో తేరు ఊరేగింపు కార్యక్రమం కన్నుల పండుగ జరిగింది ఎన్నో దశాబ్దాల చరిత్ర కలిగిన శుభవార్త చర్చి లో ప్రతి సంవత్సరం క్రిస్మస్ వేడుకలను కన్నుల పండుగ నిర్వహిస్తారు చర్చిని నిర్వాహకులు రంగురంగుల విద్యుత్ దీపాలతో కన్నుల పండుగ అలంకరించారు ఈ కార్యక్రమంలో ఆదూరి కిషోర్ రెడ్డి జయభారత్ రెడ్డి ఆంటోని రెడ్డి తదితరులు పాల్గొన్నారు

## సర్పంచులకు సన్మానం

నేరేడుచర్ల డిసెంబర్ 25 ప్రభాతవార్త

చిల్లేపల్లి మత్స్య పారిశ్రామిక సహకార సంఘం ఆధ్వర్యంలోచిల్లేపల్లి బోడలదిన్న గ్రామపంచాయతీలకు నూతనంగా ఎన్నికైన పాలకవర్గాన్ని గురువారంఘనంగాసన్మానించారు, చిల్లేపల్లి సర్పంచి కొడిద అవర్ణమనోజ్ ,వైఎస్ సర్పంచి అశోక్ , బోడల్ దిన్న గ్రామపంచాయతీ సర్పంచ్ వంగాల సుజాత జ్ఞానేశ్వర్ రెడ్డి వైఎస్ సర్పంచ్ వంగాల మట్టారెడ్డి వార్డు సెంబర్



లను మత్స్య పారిశ్రామిక సహకార సంఘం అధ్యక్షులు నల్ల మేకల వెంకయ్య కార్యదర్శులు గోవిందు నల్ల మేకల కృష్ణ లచ్చయ్య నాగరాజు బయ్య నరసమ్మ లు పూలమాలలతో శాలువాలతో ఘనంగా సన్మానించారు ఈ కార్యక్రమంలో సంఘ సభ్యులు జల శ్రీను అంజయ్య జ్యోతి వీరబాబు వెంకయ్య సురేష్ దామరచర్ల సైదులు తదితరులు పాల్గొన్నారు

## క్రిస్మస్ సందడి.. భక్తిశ్రద్ధలతో క్రైస్తవులు ప్రార్థనలు

**చింతలపాలెం (ప్రభాతవార్త )డిసెంబర్ 25:** క్రిస్మస్ వేడుకలను మండల కేంద్రంతో పాటు అన్ని గ్రామాల్లో క్రైస్తవులు భక్తిశ్రద్ధలతో గురువారం జరుపుకున్నారు. ప్రతి సంవత్సరం లాగానే ఈ ఏడాది కూడా క్రిస్మస్ వేడుకలు గ్రామాల్లో ఘనంగా ప్రారంభమయ్యాయి. పల చర్చిల్లో క్రిస్మస్ వేడుకలు ఆహ్లాదకరమైన వాతావరణంలో జరిగాయి. ఏసుక్రీస్తు జన్మదినాన్ని పురస్కరించుకొని చర్చి పరిసర ప్రాంతాలు కళకళలాడాయి. చర్చి ప్రాంగణాలు ప్రత్యేక బోధనాలతో కీర్తనలతో మార్మోగాయి. చర్చిలకు సంబంధించిన పాస్టర్లు క్రీస్తు జన్మదిన విశిష్టతను ప్రాముఖ్యతను మందిరాల్లో భక్తులకు బోధించారు. జీసస్ క్రీస్తు బోధనలు సమాజంలో శాంతి, ప్రేమ, ఐక్యత భావాలను, బలపరుస్తాయన్నారు. అనంతరం చివరిలో మందిరాల్లో కేకులను కట్ చేసుకుని ఒకరికొకరు క్రిస్మస్ శుభాకాంక్షలు తెలుపుతున్నారు. పలు గ్రామాల్లో క్రిస్మస్ పర్వదిన వాతావరణం సంతరించుకుంది.

## సమస్త మానవాళి రక్షణ కొరకే క్రీస్తు జననం

హుజూర్ నగర్ టౌన్, డిసెంబర్ 25, ప్రభాత వార్త:



ప్రపంచ వ్యాప్తంగా ఉన్న సర్వ మానవాళి రక్షణ, శాంతి కొరకు క్రీస్తు జన్మించా డని,ఆయన చూపిన సన్మార్గం ఆదర్శమని క్యాథలిక్ విశ్వాసులు ప్రతి ఒక్కరి పట్ల సోదర భావంతో జీవించాలని, విచారణ గురువు ఫాదర్ సాగర్ తెలిపారు. క్రిస్మస్ పండుగను పురస్క రించుకొని గురువారం హుజూర్ నగర్ పట్టణంలోని సెయింట్ జోసెఫ్ చర్చి లో ప్రత్యే క ప్రార్థన లు,దివ్యపూజాబలి కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా విచారణ గురువు ఫాదర్ సాగర్ క్రిస్మస్ సందేశాన్ని వినిపిస్తూ మేరీ మాత క్రీస్తును తన గర్భాన మోసి, కష్టాలను ఓర్చుకుని యావత్ ప్రపంచానికి లోకమాత గా నిలిచిందని తెలిపారు. క్రీస్తు బోధనలను పాటిస్తూ క్యాథలిక్ విశ్వాసులు సంపూర్ణ హృదయం తో క్రీస్తు ను ఆరాధించాలని అన్నారు.తోటి వారి పట్ల ప్రేమ, దయ, కరుణ, స్నేహ భావాన్ని కలిగి ఉండాలని తెలిపారు స్వార్థం, అహం, క్రోధం విడిచి పెట్టాలన్నారు. తమకు ఉన్న దా నిలో పేద వారికి దానం చేయా లని పేర్కొన్నారు. తదనంతరం బాలయేసుని స్వరూపాన్ని దర్శిం చుకుని భక్తులు పులకించారు. దివ్య ప్రసాదాన్ని స్వీకరించారు. ఒకరికొకరు క్రిస్మస్ శుభాకాంక్షలు తెలుపుకున్నారు. ఈ ఆరాధన లో సిస్టర్స్ అనిత, గాలి సుంద రమ్మ, పుష్ప, దివ్య, బాల సుంద రమ్మ, అధిక సంఖ్య లో క్యాథ లిక్ విశ్వాసులు పాల్గొన్నారు.

## క్రీస్తు శాంతి మార్గం సమాజానికి మేలు

: కొండ సైదులు గౌడ్

వృద్ధ మహిళలకు వితంతువులకు చీరలు పంపిణీ



**గరిడేపల్లి, డిసెంబర్ 25, ప్రభాతవార్త :** ఏసుక్రీస్తు చూపిన ప్రేమ త్యాగం ఈ సమాజానికి ఎంతో అవసరమని ప్రతి ఒక్కరు సమాజంలో సేవ దృక్పథంతో ముందుకు సాగాలని గరిడేపల్లి ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు కొండ సైదులు గౌడ్ అన్నారు.మండలంలోని కీతవారిగూడెం గ్రామంలో కల్వరి దార చర్చి మందిరంలో పాస్టర్ లక్మమల్ల మోజెస్ పాలు ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన క్రిస్మస్ వేడుకలలో ఆయన పాల్గొని కేక్ కట్ చేసి స్వీట్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా అమర గాని రవితేజ జ్ఞాపకార్థం ప్రెస్ క్లబ్ అధ్యక్షులు కొండ సైదులు గౌడ్ ఆధ్వర్యంలో వితంతువులకు, పేదలకు చీరలు పంపిణీ చేశారు. కార్యక్రమంలో పలువురు మాట్లాడుతూ ఏసుక్రీస్తు చూపిన మార్గం శాంతి మార్గమని అందుకే ఆయనను కరుణామయుడు అంటారని అందుకే ఆయన మార్గాన్ని ఎంచుకొని శాంతి మార్గం వైపు ప్రతి ఒక్కరు పయనించాలని కోరారు. కార్యక్రమంలో సంఘ పెద్దలు కొండ మంగమ్మ, కీత పాపమ్మ, ప్రభాకర్, భవాని, దొంతగాని విజయలక్ష్మి, అంజయ్య, సుజాత,ఎఫ్సిబా, బాల్ దూరి పద్మ పలువురు సంఘం సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## బూరుగడ్డ దేవాలయంలో ఘనంగా ధనుర్మాస ఉత్సవాలు

హుజూర్ నగర్ రూరల్ ,డిసెంబర్ 25 ప్రభాతవార్త..

మండల పరిధిలోని బూరుగడ్డ గ్రామంలోని శ్రీ ఆదివరాహా లక్ష్మీనరసింహ వేణుగోపాలస్వామి వారి దేవస్థానంలో ధనుర్మాస ఉత్సవాల్లో భాగంగా పదవ రోజు పూజ కార్యక్రమాలు ఘనంగా నిర్వహించారు. గురువారం ఉదయం 5 గంటలకు స్వామివారికి సుప్రభాత సేవ, శ్రీకృష్ణ గోదా అష్టోత్తర శతనామావళి,సేవా కాలం, ఆరగింపు మంగళ శాసనం, పాసురు తాత్పర్యం, పల్లకి సేవ, తదుపరి తీర్థ ప్రసాద వినియోగం జరిపించారు. ఈ కార్యక్రమంలో ఆలయ కార్య నిర్వహణ అధికారి ఎంపీ లక్ష్మణరావు ఆలయ అర్చకులు ముడుంబై హరీష్ కుమారా చార్యులు, శ్రీనివాసచార్యులు,రంగా చార్యులు, యరగాని గోపాలం, గురవయ్య,నరసింహారావు, పూర్ణ, బ్రహ్మం, వెంకటేశ్వర్లు, ధనుష్ గౌడ్, లక్ష్మణ్, కమలహాసన్,అనసూర్య, ఉషారాణి,మమత, అరుణమ్మ., సక్కుబాయమ్మ, ఎలమంచమ్మ,అనురాధ, రమాదేవి, సరిత, ప్రవళిక, ఆలయ సిబ్బంది వై కిరణ్ గౌడ్, రమేష్,ఉపేందర్ పాల్గొన్నారు.

## నేడు జిల్లాలో కేంద్రంలో ఎఫ్ స్ స్ ఏ ఐ లైసెన్స్ ,రిజిస్ట్రేషన్ మేళా

యాదాద్రి భువనగిరి బ్యూరో ప్రభాతవార్త :



రాష్ట్ర ఫుడ్ సేఫ్టీ కమిషనర్ ఆదేశాల మేరకు, ఉమ్మడి నల్గొండ జిల్లా అసిస్టెంట్ ఫుడ్ కంట్రోలర్ వి. జ్యోతిర్మయి ఆధ్వర్యంలో నేడు యాదాద్రి భువనగిరి జిల్లాలో ఎఫ్ ఎస్ ఎస్ ఎ ఎల్ లైసెన్స్ , రిజిస్ట్రేషన్ మేళా నిర్వహించనున్నట్లు జిల్లా ఆహార పరిరక్షణ (ఫుడ్ సేఫ్టీ) విభాగం అధికారులు తెలిపారు.జిల్లాలోని అన్ని రకాల ఆహార వ్యాపారులు తప్పనిసరిగా ఎఫ్ ఎస్ ఎస్ ఎ ఎల్ లైసెన్స్ ,రిజిస్ట్రేషన్ పొందేలా అవగాహన కల్పించడంతో పాటు, ఒకే చోట సులభంగా సేవలు అందించడమే ఈ మేళా ముఖ్య ఉద్దేశమని పేర్కొన్నారు.ఈ మేళాలోకొత్త ఎఫ్ ఎస్ ఎస్ ఎ ఎల్ రిజిస్ట్రేషన్లు,లైసెన్స్ నూతనీకరణ ,లైసెన్స్ మార్పులకుఅవసరమైన మార్గదర్శకాలు, సలహాలుఅందించనున్నట్లు అధికారులు వెల్లడించారు.హోటళ్లు, టిఫిన్ సెంటర్లు, రెస్టారెంట్లు, బేకరీలు, కిరాణా దుకాణాలు, మాంసం ,చేపల విక్రయ కేంద్రాలు, పాల ఉత్పత్తుల వ్యాపారులు, ఫుడ్ స్టాల్స్, వీధి ఆహార విక్రేతలు, క్యాటరింగ్ యూనిట్లు తదితర అన్ని రకాల ఆహార వ్యాపారులు ఈ మేళాకు తప్పనిసరిగా హాజరుకావాలని సూచించారు.ఈ సందర్భంగా అసిస్టెంట్ ఫుడ్ కంట్రోలర్ వి. జ్యోతిర్మయి మాట్లాడుతూ, ఎఫ్ ఎస్ ఎస్ ఎ ఎల్ లైసెన్స్ లేకుండా ఆహార వ్యాపారం నిర్వహించడం చట్ట విరుద్ధమని, నిబంధనలు ఉల్లంఘించిన వారిపై కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. ప్రతి ఆహార వ్యాపారి ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని, అవసరమైన పత్రాలతో మేళాకు హాజరై తమ లైసెన్స్ లేదా రిజిస్ట్రేషన్ పొందాలని ఆమె సూచించారు.కొంతమంది దళారులు, కన్సల్టెన్సీలు లేదా ఫుడ్ సేఫ్టీ మిత్రలు, వ్యాపారుల వాస్తవ టర్నోవర్‌ను పరిగణనలోకి తీసుకోకుండా తప్పుగా ఎఫ్ ఎస్ ఎస్ ఎ ఎల్ రిజిస్ట్రేషన్లు జారీ చేస్తున్నట్లు తమ దృష్టికి వచ్చిందని తెలిపారు.ఇలాంటి అనధికార మార్గాల్లో పొందిన లైసెన్స్‌లు లేదా రిజిస్ట్రేషన్లు రద్దు చేయబడతాయని, అవి చెల్లుబాటు కావని స్పష్టం చేశారు.అందువల్ల ప్రతి ఆహార వ్యాపారి స్థానిక ఫుడ్ సేఫ్టీ అధికారిని సంప్రదించి, సరైన పరిశీలన అనంతరం ప్రభుత్వ అధికారిక ఆన్‌లైన్ విధానంలోనే లైసెన్స్ లేదా రిజిస్ట్రేషన్ పొందాలని, మోసపూరిత దళారులను నమ్మవద్దని ఆమె కోరారు.ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని యాదాద్రి భువనగిరి జిల్లా ఆహార పరిరక్షణ విభాగం అధికారులు విజ్ఞప్తి చేశారు.

## సూచిక ఎడమవైపు ఊరు కుడివైపు




తిరుమలగిరి డిసెంబర్ 25 ప్రభాతవార్త.

తిరుమలగిరి మండలం కేంద్రం మీదుగా గౌరెల్లి నుండి కొత్తగూడెం వరకు రహదారి ని విస్తరించారు. ఈ రహదారిలో భాగంగా రోడ్డును వెడల్పు చేసి గ్రామం స్టేజీల వద్ద సూచిక బోర్డులు ఏర్పాటు చేశారు. ఈ క్రమంలో వేశాల గ్రామం సమీపంలో అధికారుల నిర్లక్ష్యంతో సూచిక బోర్డులు తప్పుగా ఏర్పాటు చేయడంతో ప్రయాణికులు తికమక పడుతున్నారు. వెలిశాల గ్రామం కుడివైపు ఉండగా కొడకండ్ల ఎడమవైపు ఉండడంతో రెండు కొడకండ్ల వైపే సూచిక బోర్డును అధికారుల నిర్లక్ష్యంతో ఏర్పాటు చేశారు ఎడమవైపుకు గ్రామం ఉన్నట్టుగా సూచిక బోర్డు ఏర్పాటు చేశారు. సూచిక బోర్డును వెంటనే సరి చేయాలని ప్రయాణికులు గ్రామస్తులు కోరుకుంటున్నారు. ఇలాంటి నిర్లక్ష్యం మరల కాకుండా అధికారులు చూసుకోవాలని ప్రయాణికులు విజ్ఞప్తి చేస్తున్నారు.

## ,ఏసుక్రీస్తు బోధనలు ఆచరణీయం

సూర్యాపేట టౌన్, డిసెంబర్ 25, ప్రభాత వార్త:.

ప్రపంచానికి ప్రేమ,శాంతి, త్యాగం, సహనం అనే సందేశాన్ని అందించిన ఏసుక్రీస్తు ప్రభువు బోధనలు మానవాళికి ఆచరణీయమని జిల్లా కేంద్రంలోని రాజీవ్ నగర్ లో గల గ్రేస్ టెంపుల్ చర్చ్ ఫౌండర్ అపో పి.ఏసురత్నం, ప్రెసిడెంట్ రెవ.డా.పి.సామ్యేల్ కిరణ్ అన్నారు. గురువారం క్రిస్మస్ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు.అనంతరం వారు మాట్లాడుతూఏసుక్రీస్తు ప్రభువు జీవనం ఆదర్శమని, బోధనలు ఆచరణీయమని అన్నారు.సర్వ మానవాళి శ్రేయస్సు ను ఏసు ప్రభువు కోరుకున్నారని అన్నారు.ఈ వేడుకలలో మాజీ మంత్రి, సూర్యాపేట ఎమ్మెల్యే గుంటకండ్ల జగదీశ్ రెడ్డి పాల్గొని క్రిస్మస్



శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమంలో గ్రేస్ టెంపుల్ సేవకులు, విశ్వాసులు తదితరులు పాల్గొన్నారు.

## శాంతి సేవ క్రీస్తు మార్గం

మిర్యాలగూడ, డిసెంబర్ 25 ప్రభాతవార్త



ఏసు క్రీస్తు ఆచరించి చూపిన శాంతి సేవ మార్గాలను ప్రతి ఒక్కరూ పాటించాలని పాస్టర్ ఆవిర్నేడ్ల రమేష్ అన్నారు. క్రిస్మస్ పర్వదినాన్ని పురస్కరించుకొని గురువారం వేములపల్లి మండలం లక్ష్మీ దేవి గూడెం గ్రేస్ షాలోమ్ ప్రేయర్ సెంటర్లో ప్రత్యేక ప్రార్థన లు నిర్వహించి మానవాళి పాపములను తొలగించి పరిశుద్ధులను చేసేందుకు క్రీస్తు సిలువను మోసినట్లు సందేశాన్ని వినిపించారు. ఈ సందర్భంగా దాతలు పేరుపాక కృష్ణయ్య స్వర్ణలత దంపతులు వితంతువులకు చీరలు పంపిణీ చేశారు. కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ ఏలికంటి భరత్ శ్రావణి, ఉప సర్పంచ్ గంట స్వాతి నరసయ్య, పేరుపాక సతీష్, పేరపాక పాలు తదితరులు పాల్గొన్నారు.

## న్యూ లైఫ్ మినిస్ట్రీస్ చర్చిలోఘనంగా క్రిస్మస్ వేడుకలు

సూర్యాపేట టౌన్, డిసెంబర్ 25, ప్రభాతవార్త:

జిల్లా కేంద్రంలోని న్యూ లైఫ్ మినిస్ట్రీస్ చర్చిలో న్యూ లైఫ్ మినిస్ట్రీస్ వ్యవస్థాపకులుపాస్టర్ రెవ డాక్టర్ సాంసన్ మామిడి గ్రేసమ్మ ఆధ్వర్యంలో గురువారం క్రిస్మస్ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకలలో భాగంగా కేక్ కట్ చేసి క్రిస్మస్ శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఏసుక్రీస్తు ప్రభువు బోధనలు సర్వ మానవాళికి ఆచరణీయమని అన్నారు.ఏసు బోధనల ద్వారా అందరూ సన్మార్గంలో నడవాలని ఆకాంక్షించారు. ప్రేమ, కరుణ, సహనం, దాతృత్వం,త్యాగం, క్షమాగుణం ఏసుక్రీస్తు ప్రభువు అందించిన మహోన్నత సందేశాలని పేర్కొన్నారు. ఈ వేడుకలలో మాజీ మంత్రి సూర్యాపేట



ఎమ్మెల్యే గుంటకండ్ల జగదీశ్ రెడ్డి పాల్గొని క్రిస్మస్ పర్వదిన శుభాకాంక్షలు తెలిపారు. అంతకుముందు ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు.ఈ కార్యక్రమంలో మామిడి రంజిత్, రజిత, పాల్, సలోమి, మరియమ్మ , ప్రాంకీ, సందీప్, శివకుమార్, పింకీ,సోనీ, అరుణ తదితరులు పాల్గొన్నారు.

## మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడికి ఘనంగా సన్మానం

పాలకవీడు,25, డిసెంబర్,ప్రభాతవా ర్త

పాలకవీడు మండలం జాన్ పహాడ్ దర్గా వద్ద జెపియస్ ఫంక్షన్ హాల్ లో మండల పార్టీ అధ్యక్షులు ఎన్ వి సుబ్బారావు కు మండలంలో విజయం సాధించిన సర్పంచులు ఉప సర్పంచులు ,వార్డ్ సభ్యులు కలిసి శాలువాతో సత్కరించి ఘనంగా సన్మానించారు, ఈ సందర్భంగా మండల పార్టీ అధ్యక్షులు ఎన్ వి సుబ్బారావు మాట్లాడుతూ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి సహకారంతో గ్రామాలను అభివృద్ధి చేసుకుందామని,జాన్ పహాడ్ దర్గా ఉర్స్ ఉత్సవాలకు మంత్రి ఉత్తమ్ వచ్చినప్పుడు ఎంతో ఉత్సాహంగా స్వాగతం చెప్పే బాధ్యత అందరూ తీసుకోవాలని కల్మెట్ తండ గ్రామంలో మన ప్రభుత్వం ఉన్నప్పుడే రామాలయ నిర్మాణం చేయాలని విజ్ఞప్తి చేస్తానని అన్నారు పార్టీ కోసం పనిచేసిన కార్యకర్తలు ఎవరైతే ఉన్నారో ఆ కార్యకర్తలను జాగ్రత్తగా కాపాడుకోవాలని ప్రభుత్వం నుంచి వచ్చే పథకాలలో ప్రథమ ప్రాధాన్యత ఇచ్చి వారికి పథకాలు అందేలా చూడాలని రాబోయే ఎంపీటీసీలు ఎన్నికలకు సిద్ధం కావాలని, నాకు ఇంత గౌరవం ఇచ్చిన నాయకులకు కార్యకర్తలకు కృతజ్ఞతలు తెలుపుతున్నాని అన్నారు. కార్యక్రమంలో కోమటికుంట, చెర్వుతండా, జాన్ పహాడ్, జాన్ పహాడ్ దర్గా కల్మెట్ తండా, శూన్యపహాడ్ గ్రామాల సర్పంచ్ లు,జిల్లా కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి బానోత్ సైదా నాయక్ , మహిళా కాంగ్రెస్ జ్యోతి, బీసీ సెల్ నాగయ్య, శ్రీకాంత్, శేషు, ఎస్ కె బాలసైదా,మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు మహిళా కాంగ్రెస్ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## లింగగిరి అభివృద్ధికి నిరంతరం కృషి చేసిన వ్యక్తి నిజాముద్దీన్

మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి

హుజూర్ నగర్ రూరల్, డిసెంబర్ 25, ప్రభాతవార్త:

లింగగిరి గ్రామం అభివృద్ధి తో పాటు కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి నిరంతరం కృషి చేసిన గొప్ప వ్యక్తి నిజాముద్దీన్ అని నీటిపారుదల , పౌరసరఫరాల శాఖల మంత్రి నలమాద ఉత్తమ్ రెడ్డి అన్నారు . గురువారం మండల పరిధిలోని లింగగిరి గ్రామంలో ఏర్పాటు చేసిన డిస్ట్రిక్ట్ మైనార్టీ చైర్మన్, లింగగిరి గ్రామ మాజీ సర్పంచ్, దివంగత నేత నిజాముద్దీన్ విగ్రహాన్ని మంత్రి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మంత్రి ఉత్తమ్ మాట్లాడుతూ నిజాముద్దీన్ చివరి శ్వాస వరకు కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి చేసిన కృషి, లింగగిరి గ్రామ అభివృద్ధి కొరకు ఆయన చేసిన సేవలు మరువలేనివి అన్నారు. నిజాముద్దీన్ మరణం పార్టీకి తీరని లోటు అన్నారు. గ్రామానికి, సమాజానికి, ప్రతి వర్గానికి సేవ చేయడంలో ఆయన చూపిన నిబద్ధత నేటి తరానికి ఆదర్శంగా నిలుస్తుంది అని అన్నారు.ఈ కార్యక్రమంలో వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ రాధికా అరుణ్ కుమార్ దేశ్ముఖ్, దొంగరి వెంకటేశ్వర్లు ,చక్కర వీరారెడ్డి, యరగాని నాగన్న గౌడ్, సాముల శివారెడ్డి, భూక్యా మంజీనాయక్ , మొహమ్మద్ హఫీజా నిజాముద్దీన్ , మొహమ్మద్ సత్తార్ , ఉస్తెల గురువారెడ్డి , మోతీలాల్ ,గుడిపాటి నర్సయ్య, చలమల రాఘవయ్య ,తన్నీరు మల్లికార్జున్ రావు , గ్రామ సర్పంచ్ మేడి సునీత రమణ ,చలమల సతీష్ , గొట్టెముక్కుల నిర్మల , గూడెపు శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## కోమారి ఎల్లయ్య కుటుంబానికి సర్పంచ్ విద్యాసాగర్ పరామర్శ



జాజిరెడ్డిగూడెం డిసెంబర్ 25(ప్రభాత వార్త)

అర్వపల్లి కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కోమారి ఎల్లయ్య ఇటీవల మరణించగా, వారి కుటుంబాన్ని అర్వపల్లి గ్రామ సర్పంచ్ చిల్లంచర్ల విద్యాసాగర్ పరామర్శించి, కుటుంబానికి 100 కిలోల బియ్యాన్ని అందజేశారు. ఈ సందర్భంగా మృతుడి కుటుంబానికి తన ప్రగాఢ సానుభూతిని తెలియజేస్తూ ధైర్యం చెప్పిన సర్పంచ్, ఇలాంటి కష్టసమయంలో పార్టీ నాయకులు, గ్రామ పాలకులు అండగా ఉంటారని భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ మామిడి శ్రీనివాసు, వార్డు సభ్యులు నోముల కార్తీక్, కాంగ్రెస్ పార్టీ నాయకులు కోమారి మహేష్, భైరబోయిన నగేష్, కోమారి మల్లయ్య, కొప్పోజు అశోక్, భైరబోయిన ఎల్లయ్య, కడారి నాగేంద్ర తదితరులు పాల్గొన్నారు.

# ఎమ్మార్పీఎస్ నాయకుల రాస్తారోకో

## రూ.30 లక్షల మోసం, కులదూషణ కేసులో అరెస్టు చేయాలని డిమాండ్

**ఆలేరు, డిసెంబర్ 25, ప్రభాతవార్త:**

వెంచర్ డెవలప్‌మెంట్ పనుల పేరుతో రూ.30 లక్షలు తీసుకుని పనులు చేయకపోవడమే కాకుండా, కులం పేరుతో దూషించి అక్రమంగా నిర్బంధించారని ఆరోపిస్తూ ఎమ్మార్పీఎస్ నాయకులు ఆలేరు పోలీస్ స్టేషన్ ఎదుట గురువారం రాస్తారోకో చేపట్టారు. ఈ రాస్తారోకోకు ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షులు కందుల నర్సింగరావు, రాష్ట్ర కళామండలి అధ్యక్షులు మల్లెపాక అనిల్ కుమార్, రియల్ ఎస్టేట్ వ్యాపారి సూరారం యాదగిరి అధ్యర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, జనగామ జిల్లాలో పలు రియల్ ఎస్టేట్ వ్యాపారాలు నిర్వహిస్తున్నట్లు యాదగిరి తెలిపారు. ఆరు నెలల క్రితం ఆలేరు మండలం పటేల్ గూడెం గ్రామానికి చెందిన ప్రకాశ్ రెడ్డికి వెంచర్ డెవలప్‌మెంట్ పనుల కోసం రూ.30 లక్షలు అడ్వాన్స్‌గా చెల్లించినట్లు చెప్పారు. అయితే ఇప్పటివరకు వెంచర్ పనులు ప్రారంభం కాకపోవడంతో అడ్వాన్స్ డబ్బుల విషయమై ప్రకాశ్ రెడ్డి గ్రామానికి వెళ్లినట్లు తెలిపారు. ప్రకాశ్ రెడ్డి బావి వద్ద ఉన్నాడని తెలుసుకుని అక్కడికి వెళ్లి డబ్బులు తిరిగి ఇవ్వాలని కోరగా, "డబ్బులు ఇవ్వను.. ఏం చేసుకుంటావో చేసుకో" అంటూ కులం పేరుతో దూషించాడని ఆరోపించారు. అంతేకాకుండా గేట్ వేసి, కారు తాళాలు తీసుకుని సాయంత్రం వరకు అక్రమంగా నిర్బంధించి వేధించారని పేర్కొన్నారు. భయంతో అక్కడి నుంచి తప్పించుకుని వచ్చిన అనంతరం గురువారం ఎమ్మార్పీఎస్ నాయకులతో కలిసి ఆలేరు పోలీస్ స్టేషన్‌లో ప్రకాశ్ రెడ్డిపై ఫిర్యాదు చేసినట్లు యాదగిరి తెలిపారు. తనపై కులం పేరుతో దూషణ, అక్రమ నిర్బంధం, దాడికి పాల్పడిన ప్రకాశ్ రెడ్డిపై ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు చేయాలని, అలాగే అడ్వాన్స్‌గా ఇచ్చిన రూ.30 లక్షలు తిరిగి ఇప్పించేలా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ప్రకాశ్ రెడ్డికి ఎమ్మెల్యే అండదండలు ఉన్నాయని ప్రచారం జరుగుతోందని, అయితే ఎమ్మెల్యే గెలుపులో




దళితుల ఓట్లు కూడా కీలకమని వారు గుర్తు చేశారు. దళితుల పట్ల నిలబడాల్సిన కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే ఇలాంటి మోసాలకు పాల్పడిన వారిని వెనకేసుకుని రాకూడదని హెచ్చరించారు. ఫిర్యాదు చేసి 48 గంటలు గడిచినా పోలీసులు అరెస్ట్ చేయకపోవడం అన్యాయమని విమర్శించారు. న్యాయం కోసం ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య క్యాంప్ కార్యాలయానికి వెళ్లి తమ సమస్యను వివరిస్తామని, అక్కడ కూడా న్యాయం జరగకపోతే ఏసీపీ, ఆర్డీఓ కార్యాలయాల ఎదుట ధర్నా చేపడతామని యాదగిరి స్పష్టం చేశారు. ఈ కార్యక్రమం లో మాదిగ సంఘాల జేఏసీ చైర్మన్ ఈదుల పరుశురాములు, ఎమ్మార్పీఎస్ జాతీయ నాయకులు సంగు శివ,ఓ యు లీడర్ వలిగొండ తిరుమలేష్,మల్లూరి రవి, కందుల స్వామి,గ్యార సూర్యనారాయణ,గుర్రం శైలజ, గ్యార నరేష్, సురేష్, బోడ శ్రీకాంత్, తదితరులు పాల్గొన్నారు.

## క్రిస్మస్ వేడుకల్లో పాల్గొన్న సర్పంచ్

**తుర్కపల్లి, డిసెంబర్ 25 ప్రభాతవార్త**

తుర్కపల్లి మండల కేంద్రంలోని క్రిస్మస్ పండుగను పురస్కరించుకొని సీయోను ప్రార్థనా మందిరంలో నిర్వహించిన వేడుకల్లో గ్రామ సర్పంచ్ సోమల వెంకటేశం పాల్గొన్నారు. ఈ సందర్భంగా కేక్ కట్ చేసి ప్రత్యేక ప్రార్థనలు చేశారు. అనంతరం క్రైస్తవ సోదరులకు క్రిస్మస్ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కోట మేరీ బర్నబాస్, కోట జాన్సన్ బోరెడ్డి శ్రీనివాస్ రెడ్డి, బొల్లారం జగదీష్, బండారి శీను, వార్డు సభ్యులు కోట భాగ్యలక్ష్మి విజయ్, సోముల్ల కర్ణాకర్, క్రైస్తవ సోదరులు, పాల్గొన్నారు

## నూతన సంవత్సర వేడుకలు ప్రశాంత వాతావరణంలో జరుపుకోవాలి.

**కోదాడ డిసెంబర్ 25 ప్రభాతవార్త :**



నూతన సంవత్సర వేడుకలు ప్రశాంత వాతావరణంలో జరుపుకోవాలని, నిబంధనలను ఉల్లంఘిస్తే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని కోదాడ డి.ఎస్.పి శ్రీనివాసరెడ్డి హెచ్చరించారు. గురువారం డి.ఎస్.పి కార్యాలయంలో విలేకరులతో మాట్లాడుతూ డిసెంబర్ 31 రాత్రి జాతీయ రహదారి ప్రధాన రహదారులపై వేడుకలు నిషేధించబడ్డాయని, ట్రాఫిక్ నిబంధనలను పాటించాలని, మద్యం తాగి వాహనాలను నడపవద్దని ఆయన సూచించారు. మితిమీరి వేగంతో ద్విచక్ర వాహనాలు నడిపి ప్రమాదాలకు గురై తల్లిదండ్రులను క్షోభకు గురి చేయ వద్దన్నారు. మద్యం దుకాణదారులు నిర్ణీత సమయం వరకే విక్రయాలు చేయాలన్నారు. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా డివిజన్లోని ప్రతి పోలీస్ స్టేషన్ పరిధిలో పెట్రోలింగ్ ఏర్పాటు చేస్తున్నామన్నారు. ఆరోజు అర్ధరాత్రి గుంపులు గుంపులుగా తిరుగుతూ ప్రజలను భయభ్రాంతులను చేయవద్దన్నారు. స్నేహపూర్వక వాతావరణం లో శుభాకాంక్షలు తెలుపుకొని ఉన్నత లక్ష్యాలను నిర్దేశించుకుని, ప్రణాళికలు రూపొందించుకోవాలని ఆయన విద్యార్థులకు యువతకు సూచించారు.

## నూతన ఎస్సై నీ అభినందించిన సిఐ శంకర్ గౌడ్

**మోటకొండూర్, డిసెంబర్ 25, ప్రభాతవార్త:**



మండలంలో రెండు సంవత్సరాలుగా ఏ ఎస్సై గా వీధుల నిర్వహిస్తున్న అస్పల మల్లేష్ కి ఎస్ఐగా పదోన్నతి రావడంతో యదగిరిగుట్ట రూరల్ సీఐ ఏం శంకర్ నూతన ఎస్సై మల్లేష్ ని అభినందించారు. మోటకొండూరు మండల కేంద్రంలోని పోలీస్ స్టేషన్ సిఐ శంకర్ సందర్శించి అనంతరం నూతన ఎస్సై కి శుభాకాంక్షలు తెలిపి బాధ్యతలు అప్పజెప్పారు ,విధి నిర్వహణలో బాధ్యతగా ఉండాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మోటకొండూర్ ఎస్సై అశోక్, సిబ్బంది తదితరులు పాల్గొని శుభాకాంక్షలు తెలిపారు .

## పరిసరాల పరిశుభ్రతతోనే ప్రజల ఆరోగ్యం సర్పంచ్ వేమూరి

**మునగాల ,డిసెంబరు 25, ప్రభాతవార్త**



:పరిసరాల పరిశుభ్రతతో నే ప్రజల ఆరోగ్యమని నరసింహపురం సర్పంచ్ వేమూరి సత్యనారాయణ అన్నారు. ఆర్. ఆర్. ప్రభుత్వ జూనియర్ కళాశాల కోదాడలోని ఎన్.ఎస్.ఎస్ విభాగం ఆధ్వర్యంలో మునగాల మండలం నరసింహాపురం గ్రామంలో శీతాకాలపు ప్రత్యేక శిబిరం ఎన్.ఎస్.ఎస్. యూనిట్ ప్రోగ్రాం అధికారి వేముల వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వాలంటీర్స్ ను ఉత్సాహపరుస్తూ వారితో కలిసి దేవాలయం లో ఉన్న వివిధ అపరిస్కృత సమస్యలతో పాటు దేవాలయం లోపల బయట అలాగే వీధులను స్వచ్ఛందంగా శ్రమదానం చేస్తూ పరిశుభ్రపరిచారు. ప్రతి ఒక్కరూ సామాజిక స్పృహతో పాటుగా ఆధ్యాత్మిక చింతనను కలిగి ఉండాలని ధనుర్మాసం సందర్భంగా దేవాలయానికి వచ్చే భక్తులకు సరైన వసతులు కల్పించడం కోసం దేవాలయ ప్రాంగణాలను శుభ్రం చేసినట్లు తెలిపారు, విద్యార్థులు ఉపాధ్యాయులు సహకరించడం అభినందనీయం అన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ ఉపసర్పంచ్ రెడ్డెబోయిన ప్రశాంత్,గ్రామ పెద్దలు రేవూరి బాబు, కిన్నెర శ్రీను, వీరబోయిన వినోద్ , చెరువుపల్లి శ్రీను, రేవూరి అశోక్, విద్యార్థులు, యువకులు తదితరులు పాల్గొన్నారు.

## పేద క్రీడాకారుడికి శ్రీకాంత్ రెడ్డి ఆర్థిక సహాయం

**అనంతగిరి డిసెంబర్ 25 ప్రభాత వార్త:**



మండల పరిధిలోని వెంకట్రామాపురం గ్రామానికి చెందిన వద్దెబోయిన సతీష్ జాతీయ స్థాయి అథ్లెట్ లో గోల్డ్ మెడల్ సాధించి అంతర్జాతీయ క్రీడలకు ఎంపిక కాగా గురువారం కత్రం శ్రీకాంత్ రెడ్డి తన చారిటబుల్ ఫౌండేషన్ ద్వారా కోదాడ ఏంఈవో సలీం షరీఫ్,కోదాడ క్రికెట్ అసోసియేషన్ అధ్యక్షుడు సలీం షరీఫ్, ప్రభుత్వ ఉపాధ్యాయుడు, క్రికెట్ కోచ్ సిద్దిక్,విశ్రాంత ప్రధానోపాధ్యాయులు, సామాజికసేవకుడు ముత్తవరపు రామారావుల చేతుల మీదుగా రూ.20వేల ఆర్థిక సహాయాన్ని అందజేశారు.ఈ నెల 30న నేపాల్లో జరిగే పోటీల్లో పాల్గొనున్న నేపథ్యంలో సతీష్ ఆర్థిక పరిస్థితిని గమనించిన కత్రం చారిటబుల్ ఫౌండేషన్ సభ్యులు సాయంచేశారు.ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ గ్రామ స్థాయిలో నుండి అంతర్జాతీయ పోటీలకు ఎంపిక కావడం పట్ల హర్షం వ్యక్తం చేశారు.ఇదే స్ఫూర్తితోని క్రీడల్లో రాణించి గ్రామానికి,రాష్ట్రానికి,దేశానికి పేరు తెచ్చేలా ఆడి గెలవాలని ఆకాంక్షించారు.పలువురు గ్రామస్తులు సతీష్ కు అభినందనలు తెలిపారు.పేద క్రీడాకారుడికి ఆర్థిక సహాయాన్ని కత్రం శ్రీకాంత్ రెడ్డిని అభినందించారు.దీనిలో భాగంగా అథ్లెట్ సతీష్ కు ప్రధానోపాధ్యాయులు, సామాజికసేవకుడు రామారావు రూ.2వేలు, వెంకట్రామపురం సర్పంచ్ జయరాజు0 రూ.2వేలు సాయంగా అందించారు. కార్యక్రమంలోఈ కార్యక్రమంలో సర్పంచ్ బొల్లికొండ జయరాజు, ఉప సర్పంచ్ చల్లా కోటయ్య,కత్రం చారిటబుల్ ఫౌండేషన్ ప్రతినిధి బూడిగ రామాంజనేయులు,సత్యనారాయణ రెడ్డి,రామారావు, సైదిరెడ్డి, వెంకటప్పయ్య, వెంకటేశ్వర్లు,కిషన్ తదితరులు పాల్గొన్నారు.

## వట్టిమర్తి కాంగ్రెస్ పార్టీ నూతన కార్యవర్గం ఎన్నిక

**చిట్యాల రూరల్, డిసెంబర్ 25, ప్రభాతవార్త :**



చిట్యాల మండలంలోని వట్టిమర్తి గ్రామ కాంగ్రెస్ పార్టీ సమావేశాన్ని గురువారం నిర్వహించారు. ఈసందర్భంగా పార్టీ నాయకులు, కార్యకర్తల సమక్షంలో నూతన కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు. నూతన అధ్యక్షుడిగా జాల యాదగిరి, ఉపాధ్యక్షులుగా ఎండీ సలీం, అమరవాది నర్సింహ, బూర్గు రవి, గౌరవ సలహాదారుడిగా చొల్లేటి రవి, వర్కింగ్ ప్రెసిడెంట్ గా దామనూరి కృష్ణయ్య, ప్రధాన కార్యదర్శిగా ఐతరాజు సత్యంబాబు, కార్యదర్శులుగా కప్పల మల్లేష్, జాల సత్యనారాయణ, కోశాధికారిగా రెముడాల వెంకన్న, కార్యవర్గ సభ్యులుగా దూదిగామ సత్తయ్య, సిరిపంగి గోపాల్, బుర్రి నర్సిరెడ్డి, మిర్యాల శ్రీనివాస్, పల్లపు ఇద్దయ్య, బొంత పాపయ్యలను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. నూతనంగా ఎన్నికైన వారు మాట్లాడుతూ గ్రామస్థాయిలో పార్టీని మరింత బలోపేతం చేసి, రానున్న ఎన్నికల్లో పార్టీ అభ్యర్థుల గెలుపే లక్ష్యంగా పనిచేయాలని సూచించారు. అనంతరం వారిని పలువురు శాలువాలతో ఘనంగా సత్కరించి, శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు గుడిపాటి లక్ష్మీనరసింహ, వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్పర్సన్ నర్ర వినోద మోహన్ రెడ్డి, సర్పంచ్ మేడి శ్రీలత శ్రీనివాస్, మాజీ సర్పంచ్ బుర్రి రవీందర్ రెడ్డి, మాజీ ఉపసర్పంచ్ సాగర్ల నరేష్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా మాజీ ప్రధాని వాజ్‌పేయి జయంతి

**చిట్యాల రూరల్, డిసెంబర్ 25, ప్రభాతవార్త :** చిట్యాల మండలంలోని నేరడ, గుండ్రాంపల్లి, సుంకెనపల్లి, పెద్దకాపర్తి గ్రామాల్లో భారతరత్న, మాజీ ప్రధానమంత్రి అటల్ బిహారీ వాజ్‌పేయి జయంతిని బీజేపీ ఆధ్వర్యంలో గురువారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వాజ్‌పేయి చిత్ర పటానికి పార్టీ నాయకులు పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం పలువురు నాయకులు మాట్లాడుతూ నేటి తరానికి ఆయన ఆదర్శం అని కొనియాడారు. ఎన్నో సంస్కరణలు తీసుకువచ్చి దేశ అభివృద్ధికి పాటుపడ్డారని గుర్తు చేశారు. సుంకెనపల్లిలో నాయకులు చెన్నోజు సాయికిరణ్ చారి, దేవనబోయిన మహేష్, వెంకటేష్, ఉపసర్పంచ్ కొసనం శేఖర్ రెడ్డి, బుంగ రాజేందర్, ఆవుల రమేష్ పాల్గొన్నారు.



## పార్వతి మాత వేషధారణలో ఆర్‌పిఎఫ్ జవాన్ శబరిమల లో తెలంగాణ వాసి

గరిడేపల్లి, డిసెంబర్ 25, ప్రభాతవార్త :



మండలంలోని సర్వారం గ్రామానికి చెందిన బత్తిని సుధాకర్ కేరళ రాష్ట్రంలోని ప్రసిద్ధ శబరిమలై క్షేత్రంలో విధులు నిర్వహిస్తూ పార్వతి మాత వేష ధారణలో ప్రత్యేక ఆకర్షణగా నిలిచారు. రాపిడ్ యాక్షన్ ఫోర్స్ లో జవాన్ గా విధులు నిర్వర్తిస్తున్న సుధాకర్, అయ్యప్ప స్వాములకు రక్షణగా భద్రతా సేవలు అందిస్తూనే పార్వతి మాత వేషధారణలో దర్శనమిచ్చి భక్తుల మనసులను ఆకట్టుకున్నారు. అయ్యప్ప స్వామి మాలధారణతో వచ్చే భక్తుల మధ్య అయ్యప్ప స్వామి తల్లి పార్వతి దేవి వేషంలో సుధాకర్ దర్శనమివ్వడం శబరిమలలో ప్రత్యేక ఆకర్షణగా మారింది. ఈ సందర్భంగా ఆయన వేషధారణను చూసిన అయ్యప్ప భక్తులు భక్తి పారవశ్యంలో మునిగి, జయజయ ధ్వానాలతో హర్షం వ్యక్తం చేశారు. తెలంగాణకు చెందిన జవాన్ శబరిమలలో ఇలా సంప్రదాయ, ఆధ్యాత్మిక విలువలను చాటుతూ సేవలు అందించడం గర్వకారణమని భక్తులు, స్థానికులు ప్రశంసలు కురిపిస్తున్నారు. భద్రతా విధులతో పాటు భక్తి భావాన్ని ప్రతిబింబించిన ఈ ఘటన శబరిమల యాత్రలో ప్రత్యేక ముద్ర వేసింది.

## అక్కులు మరణం పార్టీకి తీరని లోటు

పాలక వీడు,డిసెంబర్,25, ప్రభాతవార్త



పాలక వీడు మండలంలోని గుడుగుంట్లపాలెం గ్రామానికి చెందిన మాజీ సర్పంచ్, సిపిఎం పార్టీ నాయకుడు గుడ్డేటి ఆక్కులు మరణం పార్టీకి తీరని లోటని ఆ పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు పారేపల్లి శేఖర్ రావు అన్నారు. జూలకంటి రంగారెడ్డి ఎమ్మెల్యేగా ఉన్న సమయంలో గ్రామ సర్పంచిగా హక్కులు గ్రామాన్ని అభివృద్ధి చేశాడని తెలిపారు. ఆ పార్టీ సూర్య పేట జిల్లా కార్యదర్శి మల్లు నాగార్జున రెడ్డి, రాష్ట్ర కమిటీ సభ్యురాలు మల్లు లక్ష్మి ఆయన మృతి పట్ల ప్రగాఢ సానుభూతిని తెలిపారు. కుటుంబానికి పార్టీ ఎల్లవేళలా అండగా ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో ఆ పార్టీ జిల్లా కమిటీ సభ్యులు నగేష్, దిద్దకుం ట్లపురుషోత్తం రెడ్డి, మాజీ ఎంపీటీసీ దొంగల వెంకటయ్య, తురికొండ వెంకటేశ్వర్లు, పాతూరి శ్రీనివాస్, కుంకు తిరుపతయ్య, నీలా రామ్మూర్తి, దోరేపల్లి వెంకటేశ్వర్లు, కాసాని ఎంకన్న, దిద్దగుంట్ల రామ్ రెడ్డి, గుడ్డేటి నందయ్య తదితరులు పాల్గొన్నారు.

## పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం

చౌటుప్పల్, డిసెంబర్ 25 ప్రభాతవార్త

చౌటుప్పల్ మండలం కొయ్యలగూడెం జెడ్పీ ఉన్నత పాఠశాలకు చెందిన 1988-89 ఎస్సెస్సీ పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం బుధవారం పాఠశాల ఆవరణలో నిర్వహించారు. ఈ సందర్భంగా నాటి పూర్వ ఉపాధ్యాయులను ఘనంగా సన్మానించారు. నాటి తీపి జ్ఞాపకాలను నెమరువేసుకున్నారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు దామోదర్‌రెడ్డి, సంపత్‌కుమార్, వెంకటయ్య, రవీందర్, దుర్గాపతి, నర్సిరెడ్డి, చంద్రశేఖర్, వెంకట్‌రెడ్డి, పూర్వ విద్యార్థులు అశోక్, విబి.చారి, వెంకట్‌రెడ్డి, సత్యమూర్తి, నాగరాజు తదితరులున్నారు.

## సర్పంచ్ పాలక మండలి సభ్యులను అభినందించిన ఊశయ్య

**నార్కట్పల్లి ప్రభాతవార్త డిసెంబర్ 25** ఇటీవల నిర్వహించిన స్థానిక సంస్థల ఎన్నికలలో నార్కట్పల్లి మండలంలోని అమ్మనబోలు గ్రామ పంచాయతీ సర్పంచి కొంపెల్లి సైదులు, ఉప సర్పంచ్ మరియు వార్డు సభ్యులను నార్కట్పల్లి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు బత్తుల ఉషయ్య, ఎల్లారెడ్డిగూడెం మాజీ ఉపసర్పంచ్ జిల్లా కాంగ్రెస్ పార్టీ నాయకులు వడ్డే భూపాల్ రెడ్డి తో కలిసి అభినందించారు. గురువారం సర్పంచ్ ఉప సర్పంచ్ మరియు పాలక మండలి సభ్యులు ఊషయ్యను మర్యాదపూర్వకంగా కలుసుకున్నారు. సాయి కషాయం సభ్యులు వేముల వీరేశం మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి సహాయ సహకారాలతో గెలుపొంది, ప్రజల ఆకాంక్షల మేరకు పాలను సాగిస్తామని ఈ సందర్భంగా వారు అన్నారు. కార్యక్రమంలో గ్రామ అధ్యక్షుడు,నార్కట్పల్లి ఉపాధ్యక్షుడు,సీనియర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## సేవ ఆధ్యాత్మికతతో సాగిన పశ్య వెంకట రెడ్డి జీవితం

హుజూర్ నగర్ టౌన్, డిసెంబర్ 25, ప్రభాతవార్త:



సామాజిక ఆధ్యాత్మిక సేవ, కమ్యూనిజ ఆదర్శాల వారస త్వం లక్ష్యంగా దివంగత పశ్య వెంకట్ రెడ్డి జీవించారని సిపిఐ జిల్లా కార్యదర్శి బెజవాడ వెంక టేశ్వర్లు, రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు యల్లావుల రాములు, పట్టణ కార్యదర్శి గుండు వెంకటేశ్వర్లు లు అన్నారు గురువారం హుజూ ర్ నగర్ సిపిఐ కార్యాలయంలో సిపిఐ సీనియర్ నాయకుడు దివంగత పశ్య వెంకట్ రెడ్డి ద్వితీయ వర్ధంతిని గురువారం ఘనంగా నిర్వహించారు ఆయన చిత్రప టానికి పూలమాలలు వేసి నివాళుల ర్పించారు. ఈ సంద ర్భంగా వారు మాట్లాడుతూ నిజాయితీ సామాజిక సేవ నాయకుడి గా, తాను నమ్మిన సిద్ధాంతాలను ఆచరించి అమలు చేశారన్నారు. వెంకట్ రెడ్డి ఆశ యాలు జీవన విధానం ఆదర్శ నీయమని దానిని కొనసాగించేం దుకు కృషి చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమం లో సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు కంబాల శ్రీనివాస్,దేవరం మల్లే శ్వరి, జడ శ్రీనివాస్,మామిడి వెంకయ్య, జడ వెంకన్న, కందుల వెంకటే శ్వర్లు,కుడి తొట్టి స్వామి కందుల రమణ, రణపంగు మాధ వి మంగయ్య, రాములు, ముస్త ఫా, సైదిరెడ్డి తదితరులు పాల్గొ న్నారు

## కాంగ్రెస్ పార్టీ నాయకుల జోలికి వస్తే ఊరుకోం

### తస్మాత్ జాగ్ర ఇచ్చిన మాట నిలబెట్టుకోలేని వారికి విమర్శించే హక్కు లేదు

**నార్కెట్పల్లి ప్రభాతవార్త డిసెంబర్ 25** ప్రజలు ఇచ్చిన తీర్పుని స్వీకరించలేక మతి పోయిన మాటలు మాట్లాడినా, చేష్టలు చేసినా ఇకపై ఊరుకునేది లేదని మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు బత్తుల ఉషయ్య అన్నారు. బుధవారం పట్టణ కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ చిరుమర్తి లింగయ్య వ్యాఖ్యలపై మాట్లాడుతూ పాత వాటికి కొత్త రంగుల పులిమేమని, వాటికే ప్రారంభోత్సవాలు చేస్తున్నామని ఆరోపించారు, ఇది ఎంత మాత్రం సరైనది కాదని ప్రజలు ప్రతిదీ గమనిస్తూనే ఇటీవల స్థానిక సంస్థల ఎన్నికల్లో తగిన తీర్పు ఇచ్చారని గమనించుకోవాలని గుర్తు చేశారు. అధికార పార్టీ నాయకులను, కార్యకర్తలను, ప్రజలను పార్టీకి సంబంధించిన వారిని ఇబ్బందులకు గురి చేస్తే ఊరుకోబోమని హెచ్చరించారు. బ్రాహ్మణ వెల్లంల ప్రాజెక్టు పూర్తి చేయడానికి కాంగ్రెస్ పార్టీలో గెలిచినప్పటికీ బిఆర్ఎస్ లోకి వెళ్లానని 10 సంవత్సరాల కాలం గడిచిన ప్రాజెక్టును పూర్తి చేయలేదని అన్నారు. ఇచ్చిన మాట నిలబెట్టుకోలేని వారికి ఎదుటివారిని విమర్శించే హక్కు లేదని ఆయన స్పష్టం చేశారు. మళ్లీ కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన తర్వాతనే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేతుల మీదుగా ప్రాజెక్టును ప్రారంభించుకున్నామని తద్వారా నార్కెట్పల్లి, చిట్యాల, నల్లగొండ వరకు నీటి సరఫరా జరుగుతూ రైతులు సంతోషంగా వరి సాగు చేపడుతున్నారని ఆయన అన్నారు. మండలంలోని చిన్న నారాయణపురం గ్రామంలో గెలిచిన అభ్యర్థికి నియామక పత్రం అందజేసి ప్రకటించిన తర్వాత తామే గెలిచామంటూ రాద్ధాంతం చేస్తూ గ్రామ ప్రజలను గాయపరిచిన సంఘటన గుర్తు చేస్తూ మరోసారి ఇలాంటి సంఘటన చోటు చేసుకుంటే ఊరుకోబమని గట్టిగా హెచ్చరించారు. ఏ పార్టీ అధికారంలో ఉంటే అభివృద్ధి జరుగుతుందో గమనించలేని స్థితిలో ప్రజలు ఉన్నారని,వారు ప్రతిదీ గమనిస్తూనే ఎన్నికల సమయంలో ఓటు అనే ఆయుధంతో బుద్ధి చెబుతున్నారని, నియోజకవర్గంలో దాదాపు 70 నుండి 80 శాతం గ్రామపంచాయతీలు కాంగ్రెస్ పార్టీకి దక్కిన విషయాన్ని జీర్ణించుకోలేక ఇటువంటి ఆగడాలకు పాల్పడుతున్నారని ఆయన అన్నారు. ఇదే పనితీరు సాగిస్తే ఇప్పుడు వచ్చినంత మాత్రం కూడా వచ్చే ఎన్నికల్లో స్థానాలు గెలవలేరని, మీ పాలన పై ఉన్న విశ్వాసాన్ని 70 వేల ఓట్ల మెజారిటీతో వేముల వీరేశం ని గెలిపించి ప్రజలు చూపించారని నొక్కి వక్కాణించారు. కార్యక్రమంలో నార్కెట్పల్లి సర్పంచ్ జరిపోతుల భరత్, ఎల్లారెడ్డిగూడెం ఎల్లందుల లింగస్వామి, వడ్డే భూపాల్ రెడ్డి.వడ్డే గోని నరసింహ. మెరుగు సత్తయ్య. ధార యాదయ్య. రేగట్టే నరసింహారెడ్డి. యానాల రాంరెడ్డి. అలుగుబెల్లి వెంకటరెడ్డి. చందు.బోడా శంకర్. పలువురు ప్రజా ప్రతినిధులు నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా మాజీ ప్రధాని వాజ్‌పాయి జయంతి వేడుకలు

చౌటుప్పల్, డిసెంబర్ 25 ప్రభాతవార్త

భారత మాజీ ప్రధాని, స్వర్గీయ అటల్ బిహారి వాజ్‌పాయి 101వ



జయంతి వేడుకలను కొయ్యలగూడెంలో గురువారం బిజెపి మండల శాఖ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఆయన చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళ్లు అర్పించారు. ఆయన దేశానికి చేసిన సేవలను కొనియాడారు. ఆయన ఆశయ సాధనే లక్ష్యంగా పాటుపడాలని కోరారు. జాతీయ స్టాండింగ్ కౌన్సిల్‌గా నియమితులైన చౌటుప్పల్ బార్ అసోసియేషన్ అధ్యక్షులు బాల్యం వెంకటాచలపతిని ఈ సందర్భంగా ఘనంగా సత్కరించారు. ఈ కార్య క్రమంలో బిజెపి మండల అధ్య క్షులు కైరంకొండ అశోక్, జిల్లా ఉపాధ్యక్షులు శాగ చంద్రశేఖర్‌రెడ్డి, సీనియర్ నాయకులు గుజ్జుల సురేందర్‌రెడ్డి, ఊడుగు వెంకటేశం, యాస అశోక్ రెడ్డి, వనం ధనుంజయ్య, కాసుల వెంకటేశం, కట్ట కృష్ణ, గుర్రం రవీందర్, గోశిక పురుషోత్తం, కొయ్యడ స్వామి, అల్మసిపేట గౌతమ్, సంజీవ, ధనుంజయ్య, నల్ల అంజయ్య, కొండూరు దుర్గయ్య, నామని నరేష్, కర్నాటి విఠల్, గడ్డం విశ్వనాథం, పొట్టబత్తిని బాలరత్నం, మిర్యాల చంద్రమౌళి, గుర్రం శ్రీనివాస్, వర్కాల రఘురాం, గంజి శేఖర్, అవిరేని పుండరీకం, గౌతం, చిలువేరు అనిల్, బొమ్మ శివ, వర్కాల సాయి, కుమార్, గణేష్, తుకారాం, నవీన్ తదితరులున్నారు. అదే విధంగా బిజెపి మున్సిపల్ కమిటీ ఆధ్వర్యంలో మాజీ ప్రధాని వాజ్‌పాయి జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ అధ్యక్షులు కడారి కల్పన ఐలయ్య యాదవ్, రామనగోని శంకర్, పర్నె శ్రీనవాస్‌రెడ్డి, కడారి ఐలయ్య, నర్సింహా, దామోదర్‌రెడ్డి, బత్తుల మహేష్, సత్యనారాయణ, వెంకట్‌రెడ్డి, బొడ్డు మల్లేశం, యాదయ్య, ముత్తయ్య, స్వామి, కార్తీక్‌రెడ్డి, కల్యాణ్‌రెడ్డి, శివారెడ్డి, భగత్‌రెడ్డి, బాతరాజు లింగస్వామి, గణేష్, శివశంకర్ తదితరులున్నారు.

## క్షమించే గుణం కలిగియుండాలి : ఎస్‌హెచ్ఓ వెంకటేశ్వర్లు

చౌటుప్పల్, డిసెంబర్ 25 ప్రభాతవార్త

దేవుడు ఎక్కడో లేడు మన ఆత్మలోనే ఉన్నాడని చౌటుప్పల్ పోలీస్ ఇన్స్‌పెక్టర్ వెంకటేశ్వర్లు పేర్కొన్నారు. లక్కారంలోని మహానయిము ప్రార్థనా మందిరంలో బుధవారం క్రిస్మస్ స ందర్భంగా కేక్ కట్ చేసి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రపంచంలోని మానవాళి పాపాల పల్లకిలో కొట్టుమిట్టాడుతుంటే మానవ జాతిని రక్షించేందుకు యేసుప్రభువు జీసస్ రూపంలో ఏస్తుక్రీస్తు జన్మించాడన్నారు. ప్రతి మానవుడు ఎదుటి వారిపై దయా, ప్రేమ, ఆదరాబిమానులు చూపాలన్నారు. వృద్దులకు, వితంతువులకు క్రిస్టమస్ బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎస్ఐ నవీన్‌బాబు, ఫాదర్ కె.డేవిడ్, ఝూన్సీ, జయసుధ, బక్క చంద్రశేఖర్, శారద, దశరథ, ఉపేందర్, రాజ్‌కుమార్, నాని, స్టీపెన్ మెసెస్, సురేందర్, రాజు, హారినా, ఎస్తేర్, ఎలిజబెత్ తదితరులున్నారు. క్రిస్టమ్ సందర్భంగా చిన్నారులు పలు సాంస్కృతిక కార్యమ్రకాలను నిర్వహించారు.

## ఘనంగా భారతరత్న వాజ్పేయి జయంతి



**నార్కెట్పల్లి ప్రభాతవార్త డిసెంబర్ 25** భారతరత్న, భారత మాజీ ప్రధాని, భరతమాత ముద్దుబిడ్డ అటల్ బిహారీ వాజ్ పేయ్ జయంతోత్సవం కార్యక్రమాన్ని పట్టణ కేంద్రంలో భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో నలగొండ రోడ్డు జంక్షన్ వద్ద పార్టీ మండల అధ్యక్షుడు మెడబోయిన శ్రీనివాస్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లా డుతూ అటల్ బిహారీ వాజ్పేయి ఆరోజు చేసిన సుపరిపాలననే మనకు ఈరోజు సుపరిపాలన దినోత్సవం గా ఏర్పడింది అని అన్నారు. ఆయన ఆశయాలను మనం ముందుకు తీసుకెళ్లాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మండల ప్రధాన కార్యదర్శి బిల్లకంటి శ్రీకాంత్, ఒకటవ వార్డ్ సభ్యులు వడ్డే గోని రామలింగం, సీనియర్ నాయకులు పాల్వాయి భాస్కరరావు, ముంత నరసింహ, పాలకూర రమేష్, పసునూరి సంపత్, ఉండ్రాతి అంజి, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.